ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam


9-9-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 222 పేజీలు: 12 వెల: 6.50

తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతున్న ఏడుకొండలు 3లో

బ్రిక్స్ సదస్సుకోసం రష్యాకు అజిత్ దోవల్ 5లో

# వరద నష్టం రూ.6882 కోట్లు

- ప్రాథమిక నివేదిక సిద్ధం
- విజయవాడలోకి ఇక వరద నీరు రాకుండా చర్యలు
- బుడమేరు మూడుగండ్లు పూడ్చివేత
- నేటి నుంచి ఇంటింటికి వెళ్లి పూర్తినష్టం అంచనా



**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలు,వరదల కారణంగా రూ.6,882 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం ప్రాథమిక నివేదికను సిద్ధం చేసింది. ఈ మేరకు ప్రాథమిక నివేదికను రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి పంపిస్తున్నట్లు సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు.వినాయక చవితిరోజు రాష్ట్రంలో చారిత్రాత్మక దినమన్నారు.బుడమేరు మూడు గండ్లు పూడ్చివేసామన్నారు.మన ఇంజినీరింగ్ విభాగం పనితీరును ఆర్మీ ప్రశంసిందన్నారు. బుడమేరు గండ్లు పూడ్చేందుకు జరిగిన చర్యలను వానను లెక్క చేయకుండా మంత్రులు నిమ్మల రామానాయుడు, నారా లోకేష్ పర్యవేక్షించారు,వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ లోకి నీళ్ల రావని, భవిష్యత్తులో కూడ వరదలు వచ్చినా నీళ్ల రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఆర్ అండ్ బీకి రూ.2,164.5 కోట్లు,నీటి వనరుల శాఖకు రూ.1568.5 కోట్లు,పురపాలక శాఖకు రూ.1,160 కోట్లు,రెవిన్యూ శాఖకు రూ.750 కోట్లు,విద్యుత్ శాఖకు రూ.481 కోట్లు, వ్యవసాయ శాఖకు రూ.201 కోట్లు,పంచాయితీ రోడ్లకు రూ.167.5 కోట్లు,మత్స్య శాఖకు రూ.157.86 కోట్లు,గ్రామీణ నీటి సరఫరాకు రూ.75.5 కోట్లు,ఉద్యానశాఖకు 39.9 కోట్లు,పశుసంవర్ధక శాఖకు రూ.11.5 కోట్లు,అగ్నిమాపక శాఖకు రూ.2 కోట్లు నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు.

ఇప్పటికే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్రంలో పర్యటించి వరదను అంచనా వేశారు.ఆదివారం సైతం వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలపై మంత్రులు, కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సిఎం చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. వరద భాధితుల కష్టాలను దృష్టిలో ఉంచుకునే పండుగ పూట కూడా అవిశ్రాంతంగా పనిచేస్తున్నామన్నారు. నిత్యావసరాల పంపిణీ,పారిశుధ్య పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. బాధిత ప్రజలకు త్వరితగతిన రిలీఫ్ ఇచ్చేందుకు పండుగ నాడు కూడ పని చేయాలని కోరారు. రేపు సాయంత్రానికి పూర్తిగా వీధుల్లో వరద నీరు తగ్గిపోతుందన్నారు. బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ కూడ శరవేగంగా జరుగుతోందన్నారు. పంపిణీ త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. వరద ప్రభావం వల్ల 6వ డివిజన్‌లో నిత్యావసర సరుకులు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కోరుతున్నారని,వారికి కూడ సరుకుల కిట్‌లను అందించాలని అధికారులను ఆదేశించారు. ఇళ్లల్లోజరిగిన నష్టంపై >>2



ఆదివారం గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

# గవర్నర్ నజీర్‌తో సిఎం చంద్రబాబు భేటీ

## వరద పరిస్థితి, సహాయ చర్యలపై గవర్నర్‌కు వివరించిన ముఖ్యమంత్రి

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు ఆదివారం రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో భేటీ అయ్యారు. బుడమేరు వరద ముంపుతో విజయవాడ పట్టణానికి, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఉభయగోదావరి జిల్లాలకు జరిగిన భారీ నష్టాన్ని గురించి సిఎం చంద్రబాబు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు వివరించారు. ప్రధానంగా బుడమేరు ముంపుతో విజయవాడ విలయవాడగా మారిందని, వరదలు తెరపిచ్చి,వారం దాటుతున్నా అనేక ప్రాంతాలు ఇంకా ముంపులో ఉన్నాయని వివరించారు. తాజాగా మళ్లీ బంగాళాఖాతంలో >>2



ఆదివారం బోర్నగూడెం వద్ద లోయలో పడిన బస్సు

# లోయలోపడిన ఆర్టీసీ బస్సు

## బోర్నగూడెం వద్ద దుర్ఘటన, 16 మందికి గాయాలు

**రాజవొమ్మంగి , సెప్టెంబరు 8, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం గ్రామ సమీపంలో ఆదివారం మద్యాహ్నం ఓ బస్సు ఆర్అండ్‌బి రహదారిపై ఉన్న ఇనుప వంతెనను ఢీకొట్టి ప్రక్కనే ఉన్న లోయలోకి దూసుకుని వెళ్లింది. ఈప్రమాద సమయంలో 25 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నారు.ఆసమయంలో రాజవొమ్మంగి నుండి అడ్డతీగల మండలం తిమ్మాపురంలో జరిగే ఓ కార్యక్రమానికి వెళ్తున్న అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు దంతులూరి శివరామచంద్రరాజు, మండల టిడిపి అద్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి దన్నుదొర,శివ,మరిచర్ల శ్రీనివాస్, లోవరాజు, నూకరాజులు బస్సులో నుండి ప్రయాణికులను బయటకు తీసారు. కొంతమంది అద్దాలను బద్దలు కొట్టుకుని బయటకు వచ్చారు. గాయాలు అయిన అందరినీ ఆటోలో తరలించడానికి టిడిపి నాయకులు సహకరించినట్లు బాధితులు తెలిపారు. జెడ్డంగి పిహెచ్‌సికి చేరిన 16 మందికి వైద్యాధికారి డా.నాగార్జున వైద్య పరీక్షలను చేసి వారిలో ఆరుగురిని మెరుగైన వైద్యానికి రాజమండ్రి, ఏలేశ్వరం, నర్సీపట్నం రిఫర్ చేసారు. ప్రయాణికులు ఇచ్చిన పిర్యాదుపై రాజవొమ్మంగి సిఐ సన్యాసి నాయుడు >>2

# మున్నేరుకు మరింత వరద



## మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

## డేంజర్ జోన్‌లో మున్నేరు పరీవాహక ప్రాంతం

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** మున్నేరు వరద ప్రమాదం పొంచి ఉండటంతో ఉభయ తెలుగురాష్ట్రాల అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షంతో ఖమ్మంలోని మున్నేరుకు వరద ప్రవాహం పెరుగుతోంది. ప్రస్తుతం ప్రవాహం 16 అడుగులకు చేరడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. 24 అడుగులకు చేరితో రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నారు. అధికారులు వరద ప్రభావిత కాలనీల్లోని బాధితులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. మున్నేరు పరివాహక ప్రాంతం డేంజర్ జోన్‌లో ఉంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఆదివారం అర్ధరాత్రికి మళ్లీ వరద వచ్చే అవకాశం ఉంది. ఈ వరద ప్రభావం ఆంధ్ర ప్రాంతంపై స్పష్టంగా కనపడే అవకాశం ఉంది.దిగువ నీరు తన్నుకుని రావడంతో ఇటీవల ఎన్టీఆర్ జిల్లా పరిధిలో క్యాజ్‌వే కొట్టుపోయిన లింగాల వత్సవాయి,ఖమ్మం ప్రాంతాల్లో మున్నేరు ఉద్ధృతంగా ఉంది.పెనుగంచి ప్రోలు దగ్గర వరద పొంగి ప్రవహిస్తుంది.నందిగామ,కీసర వంతెనల దిగువన మున్నేరు వరద ఉధృతి అధికంగా ఉంది.దీంతో ఎపి అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.వారిని సిఎం చంద్రబాబు ఎలెర్ట్ చేసారు.

ఇదే సందర్భంలో ఖమ్మం ప్రాంతంలో వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేయనున్నారు. అక్కడి ప్రభుత్వం చేపట్టిన పునరావాస కార్యక్రమాలను పర్యవేక్షించనున్నారు. శనివారం రాత్రి మున్నేరు ముందు ప్రాంతాల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటించారు. ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు.

ఆదివారం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం రానున్నారు. ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని వారు అధికారులను ఆదేశించారు. వరద తీవ్రత పెరిగినా ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఆదివారం రాత్రి కలెక్టర్,సిపీ ముందు కాలనీల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు.

మరోవైపు ఎగువన ఉన్న మహబూబాబాద్, గార్ల,బయ్యారం మండలాల్లో భారీ వర్షం కురుస్తోంది.

### బుడమేరు వరద నీటిలో చిక్కుకున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** మచిలీపట్నానికి చెందినసాఫ్ట్‌వేర్ ఉద్యోగి కలిదిండి ఫణికుమార్ బుడమేరు వరద నీటిలో చిక్కుకున్నారు. హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్న ఆయన వినాయకచవితి సందర్భంగా స్వగ్రామానికి వెళ్లారు. శనివారం గన్నవరంలోని బంధువుల ఇంటికి వెళ్లి సాయంత్రం తిరిగి మచిలీపట్నం బయల్దేరాడు. విజయవాడ మీదుగా వెళ్లాలని స్థానికులు చెప్పినా వినిపించుకోలేదు. కేసరపల్లి-ఉప్పులూరు-కంకిపాడు మీదుగా వెళ్తానంటూ దూసుకొచ్చి బుడమేరు వాగు వరద నీటిలో చిక్కుకున్నాడు. అతడిని బయటకు తీసేందుకు స్థానికుల సహాయంతో పోలీసులు యత్నిస్తున్నారు.



# వర్షాలపై అధికారులు అప్రమత్తం కావాలి

## హెచ్చరించిన డి.సిఎం పవన్

## నేడు కాకినాడ జిల్లా పర్యటన

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** వరదలు,భారీ వర్షాల హెచ్చరికలను అధికారులు సీరియస్‌గా తీసుకోవాలని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు.ఇక్కడి తన వ్యక్తిగత మజిలీ కార్యాలయం నుంచి ఆయన అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా వరదలు,సహాయక చర్యలపై ఏలేరు రిజర్వాయర్‌పై చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలేరు రిజర్వాయర్‌కి జల ప్రవాహం పెరుగుతుండటం,వర్షాల కారణంగా వరద ముప్పు పొంచి ఉండటంతో ముందస్తు జాగ్రత్తలు.ముంపు ప్రభావిత గ్రామాల పరిస్దితిపై పవన్ కల్యాణ్ కాకినాడ జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం చేపట్టాలన్నారు.

24 టీఎంసీల సామర్ధ్యం కలిగిన ఏలేరు రిజర్వాయర్‌కి ఇప్పటికి 21 టీఎంసీలకు చేరడం వలన అందరం జాగ్రత్త పడాలన్నారు. >>6



పిల్లవాడిని ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

# బోటులోనే డెలివరీ!

## అంబులెన్స్‌లో ప్రభుత్వాసుపత్రికి తరలింపు

## వరద ప్రాంతం నుంచి గర్భిణిని కాపాడిన అధికారులు

**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 8,ప్రభాత వార్త:** వాంబే కాలనీలో నొప్పులతో భాధపడుతున్న గర్భిణీ స్త్రీని సింగ్‌నగర్ ఫ్లై ఓవర్ వరకు తరలించే దారిలో,నగరపాలక సంస్థ బోటులోనే సదరు మహిళ ప్రసవించింది. నగరపాలక సంస్థ బయాలజిస్ట్ సూర్యకుమార్‌వారి బృందం అజిత్‌సింగ్‌నగర్ ఫ్లైఓవర్ వద్దకు బోటును తీసుకొచ్చాక అంబులెన్స్‌లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తల్లి,బిడ్డ క్షేమమని డాక్టర్ తెలిపారు. సిఎం ఆదేశాలతో వరద ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుండి వచ్చిన అత్యవసర ఫిర్యాదును,విజయవాడ నగరపాలక సంస్థ బృందం,తక్షణమే చర్యలు తీసుకున్నారు.

# వరద ముంపు ప్రాంతాల్లో నేటినుంచి ఆరోగ్య సర్వేలు

## విజయవాడలోని వివిధ వార్డుల్లో కొనసాగుతున్న మెడికల్ క్యాంపులు

## లక్ష పైగా మెడికల్ కిట్ల పంపిణీ, వ్యాధులు సంక్రమించకుండా గట్టి చర్యలు : మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** వరద ముంపు ప్రాంతాలో ఈ నెల 9వ తేది నుండి 3 రోజులపాటు ఆరోగ్యన సర్వేలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. విజయవాడ చరిత్రలో కనీవిని ఎరగని రీతిలో విపత్తు సంభవించింది. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కలెక్టరేట్‌లో సిఎం చంద్రబాబు వైద్య ఆరోగ్య శాఖపై సమీక్షను నిర్వహించారు.ఈ వివరాలను సత్యకుమార్ యాదవ్ మీడియాకు వివరించారు, ఇప్పటికే విజయవాడ నగర 32 వార్డుల్లో 184 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసాం.లక్షకు పైగా మెడికల్ కిట్లు పంపిణీ చేశాం. రానున్న రోజుల్లో ఇతర ప్రాంతాల్లో కూడ పంపిణీ.సర్వే ద్వారా ఇతర ఆరోగ్య సమస్యలున్న వారికి కూడ చికిత్సను అందిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

దార్శనికత,ప్రజల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి కల్గిన నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుందో ఇప్పుడు విజయవాడలో చూస్తున్నామన్నారు. కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా బుడమేరుకు గండ్లు ఏర్పడ్డాయని, భారీ వర్షాలు వరద ధాటికి 32 వార్డు సచివాలయాలు నీట మునిగాయన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో సిఎం చంద్రబాబు కలెక్టరేట్‌నే క్యాంపు ఆఫీస్‌గా మార్చుకొని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం పట్ల ఆరోగ్యశాఖ కూడ మరింత అప్రమత్తమైందని, 32 వార్డు సచివాలయాల్లో 184 మెడికల్ >>2

### డక్కిలి వెలుగు కార్యాలయంలో ఏడుగురు సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

**డక్కిలి, ఆగస్టు 8 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా డక్కిలి మండల వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న ఏడుగురు సిబ్బందిపై సస్పెన్స్ వేటు పడింది. ఈ కార్యాలయంలో పనిచేస్తూ పేదలు, నిరక్ష్యరాసులు అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను మళ్లించి వారు స్వాహా చేసిన వ్యవహారంలోఉమ్మడి నెల్లూరు జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు ఆ జిల్లా డిఆర్‌డిఏ పీడీ సాంబ శివారెడ్డి ఈనెల 6వతేదిన ఆదేశాలు ఇచ్చారు. ఈవ్యవహారానికి సంబంధించి పూర్వపరాలు >>6



ఆదివారం ప్రకాశం బ్యారేజీ వద్ద గేట్ల పనులు పరిశీలిస్తున్న సిఎం చంద్రబాబు

# 'ప్రకాశం' గేట్లు పనులు పరిశీలించిన సిఎం


## బ్యారేజి పటిష్టతకు నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశం

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం బ్యారేజి గేట్లను సిఎం చంద్రబాబు నాయుడు పరిశీలించారు. గేట్ల నిపుణుడు కన్నయ్య నాయుడుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కౌంటర్ వెయిట్ల వద్ద జరుగుతున్న పనులపై ఆరా తీశారు. గేట్ల వద్ద అడ్డుపడిన బోట్లను ఆయన పరిశీలించారు. కృష్ణానదీ ప్రవాహం గురించి ఇంజనీర్లను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఎగువ నుండి భారీగా ప్రవాహం వస్తోందని ఇంజనీర్లు సిఎంకు వివరించారు. కౌంటర్ వెయిట్ల నిర్మాణంలో కృషి చేసిన వారిని ఈ సందర్భంగా ఆయన అభిందించారు. ప్రకాశం బ్యారేజీ పటిష్టతకు నివేదిక ఇవ్వాలని సిఎం కోరారని కన్నయ్య నాయుడు తెలిపారు. డ్యామ్‌కు, గేట్లకు ప్రమాదం జరుగకుండా.. ప్రవాహానికి అడ్డుగా ఉన్న నాలుగు బోట్లు తీయాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణానదికి వరద ఉధృతి మళ్లీ పెరుగుతుంది.

దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు.ఈ సాయంత్రానికి మొదటి ప్రమాద హెచ్చరిక చేసే అవకాశం ఉంది.ఎగువ నుంచి వస్తున్న నీటి వలన ప్రకాశం బ్యారేజీకి వరద నీరు చేరింది.శ్రీశైలం డ్యాం వద్ద ఇన్‌ఫ్లో 2.86,ఔట్ ఫ్లో 3.09 లక్షల క్యూసెక్కులు వస్తుంది.నాగార్జున సాగర్ వద్ద ఇన్‌ఫ్లో,ఔట్ ఫ్లో 2.99 లక్షల క్యూసె >>2

9-9pg2exHMNWJQE.qxd:9-9pg2exHMNWJQE.qxd 1/1/02 6:55 AM Page 1





ఆదివారం సిఎం చంద్రబాబుకు రూ.కోటి విరాళం చెక్కును అందజేస్తున్న డిపూటీ సిఎం పవన్ కల్యాణ్

# రూ. 6882 కోట్లు

>> ఎన్యూమరేషన్ కూడ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. వరద ప్రాంతాల్లో పారిశుద్ధ్యపనులను అధికారులు సిఎం చంద్రబాబుకు వివరించారు. ఫైరింజన్లతో రోడ్లు, కాలనీలు, ఇళ్ల శుభ్రతను మరింత వేగవంతం చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. బుడమేరకు పడిన గండ్ల పూడ్చివేత పనులను సిఎం చంద్రబాబుకు కాన్ఫరెన్స్ లో అధికారులు వివరించారు. బుడమేరు గండ్లు పూడ్చివేతలో భారత ఆర్మీకి చెందిన టాస్క్‌ఫోర్సు విభాగం పనిచేస్తోంది.యుద్ధ ప్రతిపాదికన పనులు చేపట్టి,ఇప్పటికే మూడు గండ్లను పూడ్చివేసారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు నిత్యావసర కిట్లను నేటి నుంచి పంపిణీ చేయనున్నారు.పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ వీటిని పంపిణీ చేస్తారు.మొదటి రోజు 50వేల కుటుంబాలకు కిట్లు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసారు.ఒక్కో కిట్‌లో 25 కేజీల బియ్యం,కిలో కందిపప్పు, కిలో పంచదార,రెండు కిలోల చొప్పున ఉల్లిపాయలు, బంగాళ దుంపలు లీటరు నూనె ఉంటాయి,మొత్తం రెండు లక్షల కుటుంబాలకు వీటిని పంపిణీ చేసేందుకు వీటిని ఏర్పాట్లు చేసారు.ఈపోస్ మీషన్ ద్వారా వీటిని పంపిణీ చేయనున్నారు.రేషన్‌కార్డు లేని వారికి ఆధార్,బయోమెట్రిక్ ద్వారా కిట్‌లను అందించనున్నారు., ప్రతి కుటుంబానికి సాయం అందించాలన్నారు. వరదల్లో చనిపోయిన వారిని గుర్తించి వారి కుటుంబాలకు అప్పగించాలని చెప్పారు. ఎవరూ రాకపోతే ప్రభుత్వం తరపునే గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి సచివాలయంలో ఒక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి నిత్యావసరాలు అందజేయాలి. 25 కిలోల బియ్యం, లిటర్ పామాయిల్, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళదుంపలు, కిలో చక్కెర ఇవ్వాలి. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని ప్రభుత్వం తరపున అందించాలి. జ్వరాల నుంచి జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ఎవరికి ఏ మెడిసిన్ కావాలన్నా అందుబాటులో ఉంచాలి.ఇంటింటికి వెళ్ళి మందుల కిట్లు ఇవ్వాలన్నారు. పంటనష్టంపై అంచనాలు నమోదు చేయాలి అని చంద్రబాబు తెలిపారు. వరదలకు ముంపుకు గురయ్యే ప్రాంతాలకు భారీగా నిధులు కేటాయించి,భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇళ్లల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ ఒక స్టవ్వ్, ఏసీనో, ఫ్రిజ్ ఇలా వివిధ వస్తువులు పోయాయి. బట్టలు, ఫర్నిచర్ వంటివీ పాడయ్యాయి. ఇలాంటి దానికి ఏం చేయాలో ఆలోచిస్తున్నాం. మొదటగా బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించాం. రుణాల రీషెడ్యూల్ లేదా రుణ భారం తగ్గించడం ఇలా ఏం చేయగలుగుతామో సీరియస్‌గా ఎకసర్‌సైజ్ చేస్తున్నాం,వరద బాధితులకు రేషన్ చేరుస్తున్నాం. నిన్నటికి 4,17,080 మందికి బ్రేక్‌ఫాస్ట్‌ను పంపామన్నారు. 66,454మందికి రేషన్ చేర్చామన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం నుండి నష్ట గణన ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఇందుకోసం బయటి నుండి ఎన్యూమరేటర్స్‌ను పిలిపించాం. వారందరికీ ఆదివారం శిక్షణ ఇస్తాం. ఇళ్లు,దుకాణాలు,ఇలా అన్నింటినీ ఎన్యూమరేట్ చేసి చేస్తాం.ఏ మాత్రం అశ్రద్ధ చేయకుండా ఈ ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడానికి కార్యక్రమాలు చేపడుతోంది.

చాలా మంది బురదలో ఉండిఉండి మానసికంగా ఆందోళన చెందే పరిస్థితి వచ్చింది. వీరు బయటకు వెళ్లడం వల్ల ఆందోళన కొంత తగ్గుతుందని భావించి ఉచితంగా బస్సు సర్వీసులు కూడ నడుపుతున్నామన్నారు.

## సిఎం సహాయనిధికి రూ.కోటి విరాళం

### అందజేసిన డి.సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ కలెక్టరేట్ ప్రాంగణంలో ముఖ్య మంత్రి చంద్రబాబుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. వరద బాధితులకు సహాయార్థం ప్రకటించిన రూ.కోటి చెక్కును చంద్రబాబు నాయుడుకు పవన్‌కల్యాణ్ అంద చేశారు. పవన్‌కల్యాణ్ ఆరోగ్యంపై ముఖ్యమంత్రి ఆరా తీసారు. తొలుత కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వినాయకునికి ఉపముఖ్య మంత్రి పూజాదికాలు నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యక్తిగతంగా రూ.ఆరుకోట్లు విరాళం ప్రకటించారు.ఆయన ఇందులో ఎపి సిఎం వరదసహాయనిధికి రూ.కోటిని ప్రకటించి, ఆ చెక్కును వ్యక్తిగతంగా అందించారు.పవన్ తెలంగాణ వరద బాధితులకు అక్కడి ముఖ్య మంత్రి సహాయనిధికి రూ.1కోటిని ప్రకటించారు.400 గ్రామ పంచాయితీలు ఒక్కింటికి రూ.లక్ష ప్రకటించారు.

## పరిశీలించిన సిఎం

>> క్కులు, పులిచింతల వద్ద ఇన్‌ఫ్లో 2.75 ఔట్ ఫ్లో 2.97 లక్షల క్యూసెక్కులు ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్‌ఫ్లో,ఔట్‌ఫ్లో 3.88 లక్షల క్యూసెక్కులు, వాగులు,వంకలు పొంగిపొర్లుతాయి. జాగ్రత్తగా ఉండాలి.తీర ప్రాంతాలను అప్రమత్తం చేస్తున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.దీంతో పాటు రాష్ట్రంలో మళ్లీ వర్షాలు బంగాళా ఖాతంలో అల్ప పీడనం కారణంగా కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండి.ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ఏలేరు రిజర్వాయర్‌కు ఎక్కువ వరద వచ్చే అవకాశం ఉన్నందున ప్రాజెక్ట్ స్టోరేజీ కెపాసిటిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని అక్కడి అధికారులను సిఎం చంద్రబాబు ఆదేశించారు.

## ఆర్టీసీ బస్సు

>> తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజమండ్రి నుండి నర్సీపట్నం వైపు వస్తున్న ఎపి.37 యుఎన్. 1288 నెంబరు గల అల్ట్రా పల్లెవెలుగు రాజమండ్రి డిపో బస్సులో 25 మంది ప్రయాణికులున్నారన్నారు. ఏలేశ్వరం కాంప్లెక్సు నుండి 11.45 ని.బయలుదేరి బోర్నగూడెం గ్రామ సమీపంలో వాగుపై ఉన్న ఇనుప వంతెనను బస్సు డీకొట్టి లోయలోకి పడిపోయిందన్నారు, ప్రమాద ప్రాంతాన్ని సిఐ సన్యాసినాయుడు, జెడ్డంగి ఎస్‌ఐ విజయ్ కుమార్, సిబ్బంది పరిశీలించి జెడ్డంగి పిహెచ్‌సిలో వైద్యసేవలను పొందుతున్న వారిని ప్రమాద పరిస్థితిని అడిగి తెలుసుకుని వారి ఇచ్చిన పిర్యాదుపై ఎస్‌ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



ఆదివారం సిఎం చంద్రబాబుకు విరాళం చెక్కును అందజేస్తున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు

## వరద బాధితులకు శిద్దా రూ. 50 లక్షల విరాళం

**ఒంగోలు, ప్రభాతవార్త:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం సిఎం నారా చంద్ర బాబు నాయుడు పిలుపు మేరకు రూ.50 లక్షలు విరాళాన్ని మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా హనుమంతరావు, శిద్దా సూర్య ప్రకాశరావులు సిఎంకు అందజేశారు.

ఆదివారం సాయంత్రం విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో ముఖ్య మంత్రి చంద్రబాబును ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌తో కలిసి రూ. 50 లక్షల రూపాయల చెక్కును సిఎంకు అందజేశారు. ఈ సందర్భంగా విజయవాడ వరద బాధితులకు అండగా సిఎం సహాయనిధికి రూ.50లక్షల విరాళం అందజేసిన శిద్దా రాఘవరావు, శిద్దా హనుమంతరావు, శిద్దా సూర్యప్రకాశరావులను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు.

## సిఎం చంద్రబాబు భేటీ

>> ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో మళ్లీ నదులు పొంగుతున్నాయన్నారు.ఇటీవల వరద ముంపు తగ్గిందనుకున్న ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ఎగువ ప్రాంతాల్లో వానలకు మున్నేరు పొంగుతుందని వివరించారు. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర పంటనష్టం, ఆస్తినష్టం భారీగా ఉందని తెలిపారు.33మంది మరణించారని, పశు,పంటనష్టం భారీగా జరిగిందని తెలిపారు.ఈ క్రమంలో రాష్ట్రంలో రూ.6,882కోట్లు వరద నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేసారని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు సీఎం చంద్రబాబు వివరించారు.ఈ విషయంలో రాష్ట్ర పరిస్థితిని కేంద్రానికి వివరించాలని రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను చంద్రబాబు కోరారు.వరద బాధిత ప్రాంత ప్రజలను గమనించినప్పుడు ఎంతో హృదయ విదారకంగా కన్పించిందన్నారు. రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ రాష్ట్రంలో వరద సహాయక చర్యలు విషయంలో సిఎం చంద్రబాబు తీసుకుంటున్న శ్రద్ధను కొనియాడారు.స్వయంగా బాధితుల దగ్గరకు వెళ్లి సేవలను గమనించడం. వారికి భరోసా కల్పించడం ప్రశంసాపూర్వకం అంశంగా రాష్ట్రగవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అభిప్రాయపడ్డారు.

## ఆరోగ్య సర్వేలు

>> క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. ఆరు రకాల మందులతో కూడిన లక్షకు పైగా మెడికల్ కిట్లను ఇప్పటికే పంపిణీ చేశామని, రానున్న రోజులోల ఈ మెడికల్ కిట్లను రాష్ట్ర వ్యాప్తంగా కూడ పంపిణీ చేస్తామన్నారు.తొమ్మిదో తేదీ నుండి మూడు రోజుల పాటు డోర్ టు డోర్ మెడికల్ సర్వే నిర్వహిస్తామన్నారు. మెడికల్ క్యాంపుల్లో 71 రకాల మందులు అందుబాటులో ఉన్నాయని, ఇప్పటి వరకు 6 వేల ఓపి సర్వీసులు వచ్చాయని, 2900 విష జ్వరాలకు సంబంధించి 900 డయేరియా కేసులు,6వేల శ్వాస సంబంధిత వ్యాధులు వచ్చాయన్నారు. అత్యవసరమైన వైద్య సాయం అందించేందుకు వెయ్యి మంది ఆరోగ్య సిబ్బంది పనిచేస్తున్నారన్నారు.డోర్ టు డోర్ డిసీస్ సర్వే నిర్వహిస్తారని, వ్యాధులపై అవగాహన కల్పిస్తారని, దోమలు ప్రబలే అవకాశం ఉండటంతో దోమకాటును నివారించేందుకు కేంద్రంతో మాట్లాడి ఇనె స్క్ట్ నెట్స్ అందిస్తామన్నారు. కొందరు బాధ్యతారహితంగా విమర్శలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో నిర్లక్ష్యం చేసిన కారణంగా నేడు ప్రజలు కష్టాలనెదుర్కొంటున్నారని, ప్రజా సంక్షేమాన్ని వాళుల పూర్తిగా విస్మరించారన్నారు. ప్రజల ఆరోగ్యంపై చిత్తశుద్ధి ఉన్న నాయకుడు చంద్రబాబునాయుడని,మునిగిపోయిన ఇళ్లనే కాదు,మునిగిపోయిన జీవితాలను కూడ బాగు చేయాలని ఆలోచిస్తున్నారన్నారు. దెబ్బతిన్న వ్యాపారాలను నిలబెట్టాలన్న ఉద్దేశ్యంతో వారికి బ్యాంకుల ద్వారా లోన్లు మంజూరు చేసే అంశంపై ఆలోచిస్తున్నామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 09-09-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, శుక్లపక్షం,
షష్ఠి రా.9.53,
విశాఖ సా.6.03
వర్జ్యం రా.10.23-12.07
దు.మ.12.38-1.27, (2) మ.3.06-3.55
శుభసమయం : ఉ.9.15-10.00,
సా.4.00-5.00
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఇంటాబయటా ప్రోత్సాహం లభిస్తుంది. సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**వృషభం :** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. భూ వివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ప్రయాణాలు.

**కర్కాటకం :** అనుకోని అతిథుల ద్వారా ముఖ్య విషయాలు తెలుసుకుంటారు. వస్తు సేకరణ.

**సింహం:** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించుకుంటారు. మానసిక ప్రశాంతత పొందుతారు.

**కన్య :** ప్రముఖులతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. వృత్తి-వ్యాపారాలు విస్తరిస్తారు.

**తుల :** సంతానంనకు నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు. సోదరుల కలయిక.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు. ప్రముఖులనుండి ఆహ్వానాలు అందుతాయి.

**ధనుస్సు:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. శ్రమకోర్చి పనులు పూర్తిచేస్తారు.

**మకరం:** కుటుంబ సభ్యులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. నూతన వస్తుకొనుగోలు.

**కుంభం:** చేపట్టిన పనులు మందకొడిగా సాగుతాయి. శ్రమపడ్డా ఫలితం కనిపించదు.

**మీనం :** మిత్రులతో అకారణంగా విరోధాలు ఏర్పడతాయి. దీర్ఘకాలిక సమస్యలు వచ్చి మీదపడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 777263
2nd Prize Rs.7000/- 36410

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 910094
2nd Prize Rs.7000/- 03142

ABBLE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 792134
2nd Prize Rs.7000/- 51603

NALLANERAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 954420
2nd Prize Rs.7000/- 46323

KUIL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 601683
2nd Prize Rs.7000/- 07230

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 446988
2nd Prize Rs.7000/- 64265

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 838369
2nd Prize Rs.7000/- 93549

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 463661
2nd Prize Rs.7000/- 86756

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 442674
2nd Prize Rs.7000/- 78542

THANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 872516
2nd Prize Rs.7000/- 04429

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 546849
2nd Prize Rs.7000/- 92278

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 434114
2nd Prize Rs.7000/- 67120

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 699418
2nd Prize Rs.7000/- 96870

SINGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 286356
2nd Prize Rs.7000/- 55043

ABBLE SERIES Dr No:10
1st Prize Rs.100000/- 649805
2nd Prize Rs.7000/- 45009

NALLANERAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 546526
2nd Prize Rs.7000/- 66484

KUIL SERIES Dr No:10
1st Prize Rs.100000/- 947131
2nd Prize Rs.7000/- 17518

ROSA SERIES Dr No:10
1st Prize Rs.100000/- 431300
2nd Prize Rs.7000/- 66692

KUMARAN SERIES Dr No:10
1st Prize Rs.100000/- 263597
2nd Prize Rs.7000/- 42534

VISHNU SERIES Dr No:10
1st Prize Rs.100000/- 752839
2nd Prize Rs.7000/- 40533

DEAR SERIES Dr No:10
1st Prize Rs.100000/- 519617
2nd Prize Rs.7000/- 37786

THANGAM SERIES Dr No:10
1st Prize Rs.100000/- 786172
2nd Prize Rs.7000/- 59842

SWARNALAXMI SERIES Dr No:10
1st Prize Rs.100000/- 514629
2nd Prize Rs.7000/- 14885

LION SERIES Dr No:10
1st Prize Rs.100000/- 357432
2nd Prize Rs.7000/- 68832

9-9Pg3exHMNWJQE.qxd:9-9Pg3exHMNWJQE.qxd 1/1/02 6:54 AM Page 1



# బ్రహ్మోత్సవాలకు సిద్ధమవుతున్న ఏడుకొండలు

## అక్టోబర్ 1న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

## 3న అంకురార్పణ

## 4న ధ్వజారోహణం

**పి.పద్మనాభమ్/తిరుమల**

శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు శేషాచలంలోని సప్తగిరులు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఏడుకొండలపై ఆలయం పరిసరాలు, మాఢవీధులు రంగురంగుల రంగవల్లులు, అదనపు తాగునీటికొళాయిలు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించే పనులు మొదలయ్యాయి. మాఢవీధులు పూర్తిగా గ్యాలరీలతో ఇనుపకంచెల బందీగా మారిపోయింది. ఈ ఏడాది దేవదేవునికి అక్టోబర్ 4వతేదీ నుండి 12వరకు తొమ్మిది రోజులపాటు సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మాత్రమే జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో తొమ్మిదిరోజులు పాటు ప్రతిరోజూ ఉదయం వాహనసేవ 8గంటలకు ప్రారంభమవుతుంది. రాత్రి వాహనసేవ 7గంటలకు జరగనున్నాయి. అక్టోబర్ 8వతేదీ మంగళవారం రాత్రికి గరుడ వాహనసేవమాత్రం సాయంత్రం 6.30గంటలకే మొదలవుతుంది. కలియుగవైకుంఠవాసుని బ్రహ్మోత్సవాలకు అక్టోబర్ 3వతేదీ గురువారం సాయంత్రం అంకురార్పణం, 4న శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలకు శ్రీకారమవుతాయి. తొలిరోజు అక్టోబర్ 4వతేదీన ధ్వజారోహణంరోజునే రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు తిరుమలకు చేరుకుని శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఇందుకోసం టిటిడి అధికారులు కూడా తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, టిటిడి సిఇ సత్యనారాయణ, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అందరూ కొత్తవారే. దేవుని తొమ్మిదిరోజుల ఉత్సవాలు, వాహనసేవలపై మరింత అవగాహన కలిగించుకుని విజయవంతంగా నిర్వహించడంపై దృష్టి సారించాల్సి ఉంది. అక్టోబర్ 4న మొదలయ్యే శ్రీవారి బ్రహ్మోత్సవాలకు 1వతేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. ఆ రోజు విఐపి బ్రేక్ దర్శనాలు, అష్టదళపాద పద్మారాధన సేవ రద్దుచేశారు.

**బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకే ప్రాధాన్యత:** నిత్య కల్యాణపచ్చతోరణంగా విరాజిల్లే తిరుమల కొండపై ప్రతిరోజూ ఉత్సవాలు, సేవలే. ఏడాది కోసారి తొమ్మిదిరోజులు జరిగే బ్రహ్మోత్సవాలకు దేశవిదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివస్తారు. అక్టోబర్ 4నుండి 12వతేదీ వరకు తొమ్మిదిరోజులు జరిగే తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు సప్తగిరులు సర్వాంగసుందరంగా ముస్తాబవుతోంది. అక్టోబర్ 4వతేదీ శుక్రవారం సాయంత్రం జరిగే ధ్వజారోహణంతో ఉత్సవాల వేడుకలు మొదలుకానున్నాయి. శ్రీదేవిభూదేవి ఉభయదేవేరులతో కలసి శ్రీమలయప్పస్వామి మాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించనున్నారు. 4వతేదీ రాత్రి తొలివాహనంగా శుక్రవారం రాత్రి 9గంటలకు వైకుంఠ శ్రీమహావిష్ణువు కలియుగప్రత్యక్షదైవంగా శ్రీనివాసుడు అవతారంలో ఏడుతలల పెద్దశేషవాహనంపై అధిరోహించి ఆలయమాఢవీధుల్లో ఊరేగుతారు. అక్టోబర్ 12వతేదీ రాత్రి అశ్వవాహనసేవవరకు వివిధ వాహనసేవలు ఉదయం,రాత్రి వేళల్లో ఆగమోక్తంగా జరుగుతాయి. బ్రహ్మోత్సవాలలో ఐదవరోజురాత్రి జరిగే గరుడసేవకు సిఎం పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఈ ఆనవాయితీని 2004 నుంచి బ్రహ్మోత్సవాల ప్రారంభంరోజే సమర్పించడం జరుగుతుంది. అనంతరం రంగనాయకుల మండపంలో 2025కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలు ఆవిష్కరిస్తారు. బ్రహ్మోత్సవాల్లో ఆలయంలో రోజు జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, డోలోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలు రద్దుచేశారు. బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజుల సమయంలో సర్వదర్శనం మాత్రమే అనుమతించనున్నారు. మిగిలిన ప్రత్యేక దర్శనాలు టిటిడి రద్దుచేసింది.

8వతేదీ రాత్రి గరుడసేవకు అత్యంత విశిష్టత ఉంది. భగవంతుని వాహనసేవలను ఆలయ మాఢవీధుల్లో నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయడంపై, భక్తులకు ఇబ్బంది లేకుండా వాహనసేవలవీక్షణకు సౌకర్యాల కల్పనకు ప్రణాళికలు రూపొందించారు.

బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని విజయవంతంగా భక్తుల నడుమ బ్రహ్మోత్సవాలను వైభవంగా జరిపించేలా టిటిడి అధికారులు సమాయత్తమవుతున్నారు. అక్టోబర్‌లో దసరా సెలవులు కూడా కావడంతో పెద్దసంఖ్యలో భక్తులు తిరుమలకు విచ్చేస్తారు.

### వాహనసేవల వివరాలు

| తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|
| అక్టోబర్ 4 శుక్రవారం | ధ్వజారోహణం | పెద్దశేషవాహనం |
| అక్టోబర్ 5 శనివారం | చిన్నశేషవాహనం | హంస వాహనం |
| 6 ఆదివారం | సింహవాహనం | ముత్యపుపందిరివాహనం |
| 7 సోమవారం | కల్పవృక్షవాహనం సర్వభూ | పాలవాహనం |
| 8 మంగళవారం | మోహినీ అవతారం | గరుడ వాహనం |
| 9 బుధవారం | హనుమంతవాహనం ,స్వర్ణరథం | (సాయంత్రం)గజవాహనం |
| 10 గురువారం | సూర్యప్రభవాహనం చంద్రప్రభ | వాహనం |
| 11 శుక్రవారం | రథోత్సవం | అశ్వవా హనం |
| 12 శనివారం | పల్లకీ ఉత్సవం, చక్రస్నానం | ధ్వజావరోహణం |



# వరద సహాయక చర్యలపై జగన్ తప్పుడు ప్రచారం: మంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ,సెప్టెంబర్8,ప్రభాతవార్తప్రతినిధి:** విపక్షనేత జగన్ వరద సహాయక చర్యలపై చేతగాని తనంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఏపీ హోంశాఖ,విపత్తుల నియంత్రణశాఖల మంత్రి వంగలపూడి అనిత ఆరోపించారు. వరదముంపు బాధితులకు ఆహారం,మంచినీరు సరఫరా చేస్తున్నామని అన్నారు. విజయవాడలో ఇంకా పలు ప్రాంతాల్లో వరద నీరు



ఉందన్నారు,ఉదయం అల్పాహారం,మంచినీరు, పాలపాకెట్లు సరఫరా చేస్తున్నామన్నారు. విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడుతూ వైకాంగ్రెస్‌పార్టీ నేతలపై తీవ్ర విమర్శలు చేసారు.ముంపు కాలనీల్లో తమ ప్రభుత్వం చేస్తున్న సాయంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. విజయవాడ ముంపు కాలనీల్లో 170 వాటర్ ట్యాంకులతో మంచినీటిని సరఫరా చేస్తున్నామన్నారు.ఆ వాహనాలు వందల ట్రిప్పులు తిరుగుతున్నాయి. ఇప్పటి వరకు 27వేలకు పైగా ఇళ్ళలో బురదను అధికారులు తొలిగించారు. డ్రోన్లతో ఆహారం సరఫరాపాటు క్లోరినేషన్ చేపట్టామన్నారు.సీఎం చంద్రబాబు పండుగ కుడా జరుపుకోకుండా శ్రమిస్తున్నారు. కలెక్టరేట్‌లోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారన్నారు. మంత్రి నిమ్మలరామానాయుడు మూడు రోజుల పాటు బుడమేరు వద్దే కూర్చునున్నారు,నిద్రాహారాలు లేకుండా గండ్లను పూడ్చివేయించారు.వైకాంగ్రెస్‌పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి మాత్రం పేటీఎం బ్యాచ్‌ను దింపు విషప్రచారం చేయిస్తున్నారు. జగన్ సొంత డబ్బుతో కనీసం పులిహోరా ప్యాకెట్ కుడా ఇవ్వలేదన్నారు. బెంగుళూరులో కూర్చుని పులిహోర కబుర్లు వ్రాత్రం చెబుతున్నారు. ప్రకాశం బ్యారేజ్‌లోకి కొట్టు కొచ్చిన బోట్లపై అనుమానాలు ఉన్నాయి, సోషల్ మీడియాలో జరుగుతున్నట్లు మంద పాలకు డబ్బులువసూలు చేయోద్దన్నారు. ఇప్పటికైనా విపక్ష విషప్రచారం మానుకోవాలన్నారు.

# భారీగా వరద విరాళాలు అందిస్తున్న దాతలు

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణానది చరిత్రలో కనీవినీ ఎరుగని వరద కారణంగా నిరాశ్రయులైన వారికి ఆపన్న హస్తం అందించేందుకు దాతల నుండి పెద్ద ఎత్తున స్పందన లభిస్తోంది.సిఎం చంద్రబాబునాయుడు ఇచ్చినపిలుపు మేరకు విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. విరాళాలు అందచేస్తున్న దాతలకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. విరాళాలందించినవారు వల్లూరుపల్లి లక్ష్మీ కిషోర్(వరుణ్ గ్రూప్ డైరెక్టర్),వల్లూరుపల్లి వరుణ్‌దేవి(ఎండీ) రూ.2 కోట్లుఆర్వీఆర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున డైరెక్టర్ శర్మాల గణేష్ రూ.1కోటి,డాక్టర్ ఎల్.కృష్ణప్రసాద్,సిబార్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ రూ.10 లక్షలు, ఎస్ఎన్ పూర్ణిమ -రూ.5లక్షలు(ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఇండియా, విజయవాడ ఛాప్టర్).బి.శాంతి వరలక్ష్మి రూ.లక్ష25 వేలు, టిడీపీ నేత గోనుగుండ్ల కోటేశ్వరరావు రూ.లక్ష 16 వేలు,సూరెడ్డి శ్రీధర్-1 లక్ష,పెమ్మ నబోయిన సమాధానం రూ.50వేలు, అబాజ్ ఆలీ భాషా రూ.50వేలు, గోల్డెన్ ట్రీ ఎంటర్ ప్రైజెస్-రూ.10వేలు,ఏపీ సబ్‌రిజిస్ట్రార్స్ అసోసియేషన్-25లక్షలు,పోరెడ్డి రాజశేఖర్‌రెడ్డి రూ.10 వేలు చెక్కులను ముఖ్యమంత్రికి అందచేశారు.

# వరద సహాయక చర్యల్లో పాల్గొంటున్న వారికి రెయిన్‌కోట్లు



రెయిన్‌కోట్లు అందిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,సెప్టెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో వరద సహాయక చర్యల్లో మంత్రి అచ్చెన్నాయుడు ముమ్మరంగా పాల్గొంటున్నారు. నగరంలోని ప్రతి శివారు ప్రాంతానికి ఆయన పర్యటిస్తు న్నారు.వారికి అవసరమైన ఆహారపదార్థాలను అందించడమే కాకుండా ప్రతి ఒక్క బాధితకుటుంబాన్ని ఆయన పరామర్శిస్తున్నారు. వరదబాదితులకు,. సహాయక చర్యల్లో పాల్గొంటున్నవారికి ఆయన రెయిన్‌కోట్లు అందజేస్తున్నారు.వారికి తాము అండగా ఉంటామని భరోసా ఇస్తున్నారు.సీఎం చంద్రబాబు నాయుడు తమందరిని బాదితుల సహాయక చర్యలకు పురమాచించినట్లు ఆయన వారికి వివరి స్తున్నారు.బుడమేరు గట్టులు గండిపడిన చోట వాటిని ప్రభుత్వం రికార్డు స్థాయిలో పూర్తి చేసిందన్నారు.ఇక ఈ ప్రాంతంలో కరకట్టను నిర్మిస్తామని తెలిపారు.కొన్ని చోట్ల ఆయన వీధి,వీధికి మోటారు సైకిల్‌పై తిరిగి బాధితులకు అందుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. చిట్టినగర్‌లో గత వారం రోజులుగా స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు, సహాయక చర్యల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకులకు, వివిధ సంస్థల వాలంటీర్లకు మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి, 46వ డివిజన్ ప్రత్యేక అధికారి రాజబాబు 46వ డివిజన్లో రెయిన్ కోటులు , శానిటైజర్లు పంపిణీ చేశారు. వర్షం వరద నీరు, మురుగు వంటి ప్రతికూల వాతావరణంలో సైతం వరద బాధితులకు సహాయ సహకారాలు అందిస్తున్న యువత వర్షంలో తడుస్తూ కూడా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారి సేవలను అభినందించి వారికి రెయిన్ కోటులు, శానిటైజర్లు పంపిణీ చేశారు. ప్రజల కోసం కష్టపడుతున్న యువతను మంత్రి అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

# పోలీసులపై తిరగబడ్డ జనం

## వినాయక చవితిలో చెలరేగిన వివాదాలు

## రాగిగుంట, పెరిందేశం గ్రామాల మధ్యలో ఘర్షణలు: ఉద్రిక్తత

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** సత్యవేడు నియోజకవర్గంలోని కెవిబిపురం మండలం రాగిగుంట, పెరిందేశం దళిత వాడల మధ్య వినాయక చవితి సంబరాల్లో మొదలైన ఘర్షణలు చిలికి చిలికి గాలివానగా మారి ఉద్రిక్తలకు దారి తీసింది. శనివారంరాత్రి ఉట్టి కొట్టే సమయంలో ప్రారంభమైన గొడవలు గ్రామం,దళిత వాడల మధ్య భగ్గుమన్నాయి.ఈ ఘర్షణల్లో మొత్తం 20 మంది ఆసుపత్రి పాలయ్యారు.ఈ ఘర్షణలో పిచ్చాటూరుఎస్ఐ వెంకటేష్ గాయపడ్డారు.ఎ‌స్పి రంగంలో దిగారు. అయినా పరిస్థితి కుదుట పడలేదు. గ్రామంలో పోలీసు పికెట్‌లు ఏర్పాటు చేసారు. ఇరు వర్గాల మీద క్రిమినల్ కేసులు నమోదు చేసారు. గతంలో కూడా రాగిగుంట, పెరిందేశంల మధ్య ఘర్షణలు చోటు చేసుకొని శాంతి భద్రతల విఘాతంగా మారింది. కెవిబిపురం మండలంలో అసలేం జరిగిందనే అంశంపై చర్చ మొదలైంది. వినాయక చవితి సందర్భంగా శనివారం రాగిగుంట గ్రామంలో ఉట్టికొట్టే ఉత్సవం జరుగుతుంది.ఓ వర్గం చెబుతున్న కథనం మేరకు ఉటిన్ట ఉత్సవం సందర్భంగా ఆ దారిన వెళుతున్న పెరిందేశం గ్రామానికి చెందిన యువకుడు వెళుతుండగా ఆతనిపై రంగు పడినట్లు చెబుతు న్నారు. అప్పుడే ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అయితే సర్దుకున్నారు. దాంతో పెరిందేశానికి చెందిన యువకుడు వాడలో వెళ్ళి చెప్పటంతో ఓ 20మంది గుంపుగా వచ్చి రాగి గుంట గ్రామస్థులను చితక బాదారు.ఈ సంఘ టనల్లో ఇరువర్గాల నుంచి నలుగురు గాయపడి ఆసుపత్రి పాలయ్యారు.ఆదివారం ఉదయం మళ్ళీ పెరిందేశానికి చెందిన వంద మంది రాగిగుంట గ్రామం మీదకు వచ్చి దాడులకు పాల్పడ్డారు. గ్రామంలోని దుకాణాలను ధ్వంసం చేసారు.ఇళ్ళపై దాడి చేయటం తో పాటు శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపో బస్సు మీద రాళ్ళు రువ్వటంతో తారాస్థాయికి చేరుకుంది. దాంతో రాగిగుంట గ్రామస్థులు ఆందోళనకు దిగారు. రాస్తారోకోకు పూనుకున్నారు. అయితే ఎన్నికల తరువాత మండలానికి ఎస్ఐ లేదు. ఉన్న ఒక్క ఎఎస్ఐ,ఒక కానిస్టేబుల్‌లు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.కానీ వందలాది మందిని కంట్రోల్ చేయలేక చేతులేత్తేసారు. దాంతో జనం పోలీసుల మీద తిరుగబడ్డారు.ఈ సమాచారం తెలుసుకున్న ఎఎస్‌పి రవిమనోహరాచారి, డివైయస్‌పి రవికుమార్, సిఐలు గోపి,ఈశ్వర్, మురళీ,భాస్కర్ నాయక్,ఎస్ఐలు వవెంకటేశ్ ధర్మారెడ్డి,రాజశేఖర్, సునీల్,మల్లి కార్జున్ రెడ్డి పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా ఉండటంతో గ్రామంలో పికెటింగ్ ఏర్పాటు చేసారు.

# 78వ సౌత్‌జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

## ప్రారంభించిన కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రులు కందుల దుర్గేష్, రాంప్రసాద్‌రెడ్డి




క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కేంద్ర, రాష్ట్రమంత్రులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** దేశస్థాయి క్రీడా పోటీల్లో భాగంగా రాజమహేంద్రవరంలో 78వ సౌత్‌జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులు అందరికీ అభినందనలు తెలియజేస్తున్నానని కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నారాయణపురంలోని సిటీ బ్యాడ్మింటన్ కోర్ట్ (ఆర్‌ఎంసీ ఇండోర్ షటిల్ కోర్టు)లో జిల్లా బ్యాడ్మింటన్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 8వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహించనున్న 78వ సౌత్‌జోన్ ఇంటర్ స్టేట్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్రమంత్రులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి, సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ బ్యాట్మెంటన్ క్రీడాకారుల ప్రతిభ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు గానూ ఐదు రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులకు రాజమహేంద్రవరం వేదిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రీడలను ప్రోత్సహించేందుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఆ దిశగా బ్యాట్మెంటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ క్రీడాకారులకు శిక్షణ కోసం టిడిపి హాయాంలో స్థలాన్ని కూడా అందించడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడలను ప్రోత్సహించేందుకు అత్యంత ప్రాధాన్యత నిస్తున్నారని ఈక్రమంలో ఖేల్ ఇండియా పథకం ద్వారా రూ.900 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఆ మేరకు ఆయా నిధులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను క్రీడలపట్ల ఆశక్తిని పెంపొందించే దిశగా ప్రోత్సహిం చాలన్నారు.ఈ సందర్భంగా క్రీడల్లో పాల్గొన్నక్రీడాకారులందరికీ అభినందనలు తెలిపారు.

# తిరుమల సమాచారం



## 16నుండి పద్మావతిఅమ్మవారి పవిత్రోత్సవాలు

### రేపు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల,సెప్టెంబర్ 8 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానంకు అనుబంధంగా ఉన్న తిరుచానూరు శ్రీపద్మావతిఅమ్మవారి ఆల యంలో ఈనెల 16వతేదీ నుండి 18వరకు మూడు రోజులు పవిత్రోత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు 10వతేదీ మంగళవారం ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వ హించనున్నారు.రేపు ఉదయం 7నుండి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమం జనం చేపడతారు. ఈ కారణంగా ఆలయంలో అమ్మవారికి జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవలు రద్దుయ్యాయి. పవిత్రోత్సవాలకు 15వతేదీ సాయంత్రం అంకురార్పణ జరగనుంది. 16వతేదీ పవిత్రప్రతిష్ట, 17న పవిత్ర సమర్పణ, 18న మహాపూర్ణాహుతి నిర్వహిస్తారు.



## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**తిరుమల,సెప్టెంబర్ 8 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి కరుణాకటాక్షాలతో తెలుగుప్రజలు సంతోషంగా వుండాలని లోకాయుక్త న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఆయన కుటుంబంతో కలసి వెంకన్నను దర్శించుకుని కానుకలు సమర్పించారు.రంగనాయకులు మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

## శేషాచలం అడవిలో బంగారుబల్లి

### చక్రతీర్థంలో ఆనవాళ్లు గుర్తించిన ప్రకృతిప్రేమికులు



**తిరుమల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామి కొలువైన శేషాచలం అడవుల్లో బంగారుబల్లి కనిపించింది. తిరుమలకొండపై వెంకన్న ఆలయానికి ఆరుకిలోమీటర్ల దూరంలో ఉన్న శిలాతోరణం సమీపంలోని చక్రతీర్థంలో ఈ బంగారు బల్లి ఉన్నట్లు కనుగొన్నారు. ఈ బంగారుబల్లి ఉందని తిరుపతి ఎస్వీయూనివర్సిటీ జంతుశాస్త్రవిభాగం ఆచార్య డాక్టర్ ఎం.రాజశేఖర్ పరిశోధన చేశారు. ఈ బల్లిశాస్త్రీయ నామం కోలోడాక్టీ లోడ్స్ అరేస్‌గా పిలుస్తారు. ఈ బల్లి రాత్రివేళల్లో ఎక్కువగా సంచరిస్తుంటుంది. బంగారు వర్ణంలో ముదురు పసుపు,లేత పసుపురంగులో ఉన్నట్లు కనుగొన్నారు. 150 మిల్లీమీటర్లనుండి 180మిల్లీమీటర్ల వరకు పొడవు ఉంటుంది. సూర్యరశ్మిపడని, వేడి తగలని ప్రదేశంలో ఈ బంగారు బల్లులు జీవిస్తూ ఉంటాయన్నారు. చిన్నపాటి సందులుగా ఉండే రాతి గృహాలు వీటికి నివాసస్థలాలు. సాధారణంగా చీకటిపడిన తరువాత బయటకు వస్తుంటాయి.



## భక్తుల భద్రతపై నింతరం అధ్యయనం

### వైకుంఠం క్యూలైన్లు, సుపథం మార్గాలు తనిఖీలు

**తిరుమల,సెప్టెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై తొమ్మిదిరోజులు పాటు అక్టోబర్‌లో జరగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భక్తుల భద్రతపై నిరంతరం పోలీసు అధికారులు అధ్యయనం చేస్తున్నారు. గత రెండురోజులుగా తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్, 1టౌన్ సిఐ విజయకుమార్, విజిలెన్స్‌సెక్యూరిటీ విభాగం అధికారులతో కలసి ఆలయం ముందు భాగం, మాఢవీధులు, సుపథం ప్రవేశమార్గం, వైకుంఠమ్ క్యూలైన్లు,గ్యాలరీల్లోకి భక్తులు చేరుకునే విధానంపై పరిశీలించారు. భక్తులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యం లేకుండా భద్రతను ఏర్పాటుచేయాలని ఆదేశించారు. బ్రహ్మోత్సవాల్లో అత్యంత ముఖ్యమైన అక్టోబర్ 4వతేదీ రాత్రి పెద్దశేషవాహనసేవ, అదేరోజు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాక, 8వతేదీ గరుడ వాహనసేవ, 12వతేదీ చక్రస్నానం ఏర్పాట్లపై చర్చించారు. తొమ్మిది రోజులు పోలీసు అధికారులు, టిటిడి విజిలెన్స్ అధికారులు,సిబ్బంది పక్కాప్రణాళికతో భక్తులను గ్యాలరీల్లోకి అనుమతించడం, తిరిగి వెలుపలకు వేళ్ళేలా నిష్క్రమణ మార్గాలను సాఫీగా చూడటం చేయాలని సూచించారు. లక్షల సంఖ్యలో విచ్చేసే భక్తులు ప్రశాంతంగా,ఇబ్బందులు లేకుండా వాహనసేవలు వీక్షించేలా చూడాల న్నారు. ముఖ్యంగా గరుడసేవరోజు మరింత సమన్వయంగా పని చేయాలని సూచించారు.

## రెండురోజులు సెలవులొచ్చినా కనిపించని భక్తులు

### ఏడుగంటల్లోనే సర్వదర్శనం

**తిరుమల,సెప్టెంబర్ 8ప్రభాతవార్తప్రతినిధి:** వరుసగా రెండురోజులు సెలవులు, వారాంతం శని,ఆదివారాలు వచ్చినా తిరుమలలో భక్తుల రద్దీ కనిపించలేదు. ఆదివారం ఉదయానికి 17కం పార్టుమెంట్లలో భక్తులు వేచివుండి సర్వదర్శనానికి ఏడు గంటలు సమయం కేటాయిస్తున్నారు. సాయంత్రంభక్తులరద్దీ నామమాత్రంగానే ఉంది. సాయంత్రం వరకు 41వేలమంది భక్తులు మహాలఘులో శ్రీవారిని దర్శించుకోగా శనివారం అర్ధరాత్రివరకు 83,960మంది భక్తులకు దర్శ నం కల్పించారు. 2.96కోట్లురూపాయలు హుండీ ఆదాయం లభించింది. తెలుగురాష్ట్రాల్లో తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు, వినాయకచవితి పర్వదినం కావడంతో శనివారం పెద్దగా తిరుమలకు భక్తులు రాలేదని టిటిడి అంచనా.

# సీమాంధ్ర మీదుగా తిరిగే హౌరా-పుట్టపర్తి మధ్య తిరిగే ఎక్స్‌ప్రెస్ యశ్వంత్‌పూర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** సీమాంధ్ర మీదుగా ప్రస్తుతం హౌరా-సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)-హౌరా మధ్య తిరుగుతున్న సూపర్ ఫాస్ట్ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను యశ్వంత్‌పూర్ (బెంగుళూరు) వరకు పొడిగించినట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. హౌరా నుంచి యశ్వంత్‌పూర్ వెళ్లే నెంబర్ 22831 సూపర్ ఫాస్ట్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 25 నుంచి ప్రతి బుధవారం హౌరా బలయ్దేరి ధర్మవరంకు గురువారం రాత్రి 8:40/45, సత్యసాయి ప్రశాంతి నిల యం (పుట్టపర్తి)కి, 9:30/32, హిందూపురం 9:58/10:00, యలహంక 11:08/10, యశ్వంత్‌పూర్‌కు అర్ధరాత్రి 12:15 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి హౌరాకు బయల్దేరే నెంబర్ 22832 సూపర్ ఫాస్ట్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 27 నుంచి ప్రతి శుక్రవారం తెల్లవారు జామున 5:00 గంటలకు యశ్వంత్‌పూర్ నుంచి బయల్దేరి, యలహంక 5:15/20, హిందూపురం 6:18/20, సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) 7:53/55, ధర్మవరం 8:20/25 గంటలకు బయల్దేరి హౌరా వెళ్తుంది. హౌరా- ధర్మవరం-హౌరాల మధ్య మార్గంలో రైలు వేళల్లో ఎలాంటి ఆమర్పులు లేవని రైల్వే వర్గాలు వివరించాయి.

# ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కేశినేని శివనాథ్, కార్యదర్శిగా సానా సతీష్‌బాబు

## వరద బాధితులకు రూ.కోటి విరాళం ప్రకటించిన ఏసిఏ

## మంగళగిరితో పాటు మరి కొన్ని జిల్లాల్లో జాతీయ క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణ కోసం కృషి




కేశినేని శివనాథ్(చిన్ని), సానా సతీష్‌బాబు

**విజయవాడ,సెప్టెంబరు 8,ప్రభాతవార్త:** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా కేశినేని శివనాథ్(చిన్ని),ఉపాధ్యక్షునిగా పి.వెం కట రమణ ప్రశాంత్,కార్యదర్శిగా సానా సతీష్‌బాబులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం విజయవాడలోని ఒక హోటల్‌లో నిర్వహించిన ఎన్నికలలో ఒక్కో పదవికి ఒక్కొక్కరు మాత్రమే నామినేషన్‌ను దాఖలు చేయడంతో వారందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ వెల్లడించారు.విజయవాడలోని ఓ హోటల్‌లోజరిగిన ఈ ఎన్నికలలో జాయింట్ సెక్రటరీగా పి.విష్ణుకుమార్ రాజు,కోశాధికారిగా దండమూరి శ్రీనివాస్,కౌన్సిలర్‌గా డి.గౌరీవిష్ణు తేజ్‌లు ఎన్నికయ్యారు. ప్రత్యేక సాధారణ సమావేశంలో ఎన్నికల అధికారి వీరందరూ ఎన్నికైనట్లు ప్రకటించారు.

**వరద భాధితుల సహాయార్థం కోటి విరాళం:** వరద భాధితుల సహాయార్థం సిఎం సహాయ నిధికి ఏసీఏ తొలి నిర్ణయంగా రూ.కోటి విరాళాన్ని ఏసిఏ తరపున అధ్యక్షులు కేశినేని శివనాథ్ ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో క్రికెట్ క్రీడకు వసతులు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు విశాఖపట్నం ఒక్కటే అంతర్జాతీయ మ్యాచ్‌లకు వేదికగా ఉందని, భవిష్యత్తులో మంగళగిరితో పాటు మరిన్ని జిల్లాల్లోనూ జాతీయ మ్యాచ్‌లను నిర్వహించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

# లక్ష్యాలపై దృష్టి పెట్టండి: మంత్రి పార్థసారథి



**విజయవాడ సెప్టెంబరు 8 ప్రభాతవార్త ప్రతినిధి:** పేదల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి నిర్దేశించిన వందరోజుల ప్రణాళిక లక్ష్యాలను సాధించేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణం. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్థశారథి ఆదేశించారు. గృహ నిర్మాణం పనుల పురోగతిపై ఆదివారం మంత్రి కొలుసు పార్థశారథి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు అన్ని జిల్లాల ప్రాజెక్ట డైరెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన ప్రగతిపై సమీక్షించారు. వందరోజుల ప్రణాళిక కింద నిర్దేశించిన లక్ష్యాలు,వాటి సాధనలో పురోగతిని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ వివరించారు. అదేవిధంగా మొత్తం మంజూరైన ఇళ్లు, పూర్తయిన ఇళ్లు, వివిధ దశల్లో ఉన్న ఇళ్ల వివరాలను ఏపీ ఎస్ హెచ్ సి ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ రాజాబాబు వివరించగా కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన వివరాలను గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి మహమ్మద్ దదివాన్ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి పేదలకు ఇళ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారని వచ్చే మార్చి నాటికి నిర్మాణాలు పూర్తయ్యేలా అధికారులు చొరవ చూపాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 20,48,270 ఇళ్లు మంజూరు కాగా వీటిలో 6,82,056 ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలిన 13,66,214 ఇళ్లలో 5,71,153 ఇళ్లు ప్రారంభించని దశలో ఉన్నాయన్నారు. ఈ నిర్మానాలకు త్వరగా ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు అధికారులకు క్షేత్రస్థాయిలో సందర్శించి పనులను వేగవంతం చేసేందుకు కృషి చేయాలి అన్నారు. ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఉంటే యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి పనుల్లో జాప్యం లేకుండా చేయాలన్నారు. లబ్ధిదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయడంలో చేయిపట్టి నడిపించాలన్నారు. అదేవిధంగా కాలనీల్లో మౌలిక వసతులు కల్పనపై కూడా దృష్టిసారించి మంజూరు చేసిన పనులు పూర్తికి ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికి వాటి ప్రభావం లేని పనుల పూర్తికి కృషిచేయాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యల్లో భాగస్వామ్యం అవుతున్న గృహ నిర్మాణ శాఖ అధికారులు, సిబ్బందిని మంత్రి పార్థసారథి ప్రశంసించారు.

# మరో రెండు రోజులపాటు గుంతకల్లు-రాయచూర్ పాసింజర్ రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాలైన అనంతపురం, కర్నూలు జిల్లాల మీదుగా ప్రతిరోజు గుంతకల్లు-రాయచూర్-గుంతకల్లు మధ్య తిరిగే డెమో ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను నిర్వహణ పరమైన కారణాల వలన ఇప్పటికే రద్దు చేసిన రైల్వే శాఖ తాజాగా ఈ రైలు సర్వీసులను మరో రెండు రోజులపాటు రద్దు చేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి రాయచూరు వెళ్లే నెంబర్ 07799 డెమో ప్రత్యేక పాజింజర్ రైలు ఈ నెల 9, 10 తేదీల్లో రద్దు చేశారు. అలాగే రాయచూరు నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07800 డెమో ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఈ నెల 10, 11 తేదీల్లో రెండు రోజుల పాటు రద్దు చేశారు.

# అప్రమత్తం కావాలి

>> ఇప్పటికే 21 టీఎంసీలకు చేరిన క్రమంలో ఇరిగేషన్,రెవెన్యూ,పోలీసు, వ్యవసాయ. పంచాయతీరాజ్, వైద్య,ఆరోగ్య,విద్యుత్తు శాఖలు రెడ్ అలెర్ట్‌గా ఉండాలన్నారు.భారీ వర్షాలు ఉన్న క్రమంలో ఉప్పాడ ప్రాంతంలోని ప్రజలకు అవసరమయిన సహాయక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు.ఏలేరు రిజర్వాయర్‌కి ఇన్‌ఫ్లో ఉదయం 4వేలు క్యూసెక్కులు ఉంటే,సాయంత్రానికి 8వేలు కూసెక్కులు ఉందన్నారు.రాత్రికి 10వేల క్యూసెక్కులకు చేరుతుందని అంచనా వేసామని డిప్యూటీ సీఎం పవన్‌కు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలో జగనన్న కాలనీ, సూరంపేట కాలనీ, కోలంక,మాదాపురం, నవఖండ్రావాడ ప్రాంతాలపై వరద ముంపు ప్రభావం ఉంటుందని యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.పరిస్థితిని సమీక్షించేందుకు అక్కడి పరిస్థితులు తెలుసుకునేందుకు నేడు కాకినాడ వస్తామని డి.సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.

# కాణిపాకంలో వైభవంగా ధ్వజారోహణం

## శాస్త్రసోక్తంగా అంకురార్పణ



ధ్వజరోహణం సందర్భంగా బంగారు ధ్వజస్థంభంపై మూషిక పటాన్ని ఎగురవేస్తున్న అర్చకులు.

**కాణిపాకం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ధ్వజారోహణం కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఆలయంలో ఈనెల 7 నుండి 27 వరకు 21 రోజులుపాటు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా తొమ్మిది రోజులు పాటు జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆదివారం అంకురార్పణ జరిగింది. ఈమేరకు ఉదయం స్వాతినక్షత్రం, తులాలగ్నం నందు ఉదయం 9 గంటల నుండి 10 గంటల మధ్య ధ్వజా రోహణం కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు బ్రహ్మాదిదేవతలను ఆహ్వానించేందుకు ధ్వజారోహణం చేయడం ఆనవాయితీ. ఉత్సవాలకు బ్రహ్మాది దేవతలను ఆహ్వానిస్తూ బంగారు ధ్వజస్థంభంపై మూషికపటాన్ని ఎగురవేశారు. అనంతరం బంగారు ధ్వజస్థంభానికి పాలు, పెరుగు వంటి పలు రకాల సుగంధ ద్రవ్యాలతో పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం వేదపండితులు చతుర్వేద పారాయణం చేసి మరోమారు ధూపదీపనైవేద్యాలను సమర్పించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఈఓ పెట్టెం గురుప్రసాద్, ఆలయ మాజీ ఛైర్మన్‌లు మణినాయుడు, మోహన్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, ఉభయదారుల కమిటీ ఛైర్మన్ ఈశ్వర్‌బాబు, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, వాసు, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్, ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు భక్తులు పాల్గొన్నారు.

**ఆలయంలో శాస్త్రసోక్తంగా అంకురార్పణ :** బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో అంకురార్పణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈమేరకు ఆర్చకులు గ్రామ సమీపంలో పుట్ట మన్ను సేకరించి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రధాన ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాగశాలలో అంకురార్పణ గావించారు.



కాణిపాకం దేవస్థానంకు ఐఎస్ఓ గుర్తింపు పత్రాలను అందజేస్తున్న సంస్థ ఎండీ శివయ్య

# కాణిపాకం దేవస్థానంకు ఐఎస్ఓ గుర్తింపు పత్రాలు

**కాణిపాకం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో పరిపాలనా పరంగా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల నాణ్యతా ప్రమాణాలకు భారతీయ ప్రమాణాల సంస్థ(ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) గుర్తింపు పత్రాలను ఆలయ అధికారులకు శనివారం అందజేసింది. రాష్ట్రంలోని ఆలయాలు, సంస్కృతీ, సంప్రదాయాలు గురించి ప్రపంచ వ్యాప్తంగా తెలియజేయడానికి ఆలయాలకు ఐఎస్ఓ గుర్తింపు పత్రాలను అందిస్తోంది. ఈమేరకు కాణిపాకం దేవస్థానంలో అమలువుతున్న వివిధ కార్యక్రమాల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించిన ఐఎస్ఓ ప్రతినిధులు ఈ గుర్తింపు పత్రాలను అందజేశారు. ఈమేరకు ఆలయంలో ఆహార భద్రతా నాణ్యతా ప్రమాణాలు, ఆలయ విభాగం, పరిపాలనా విభాగంలో అమలు చేయుచున్న ప్రణాళికా చర్యలను పరిశీలించి 9001:2015 (గుడ్ అడ్మినిస్ట్రేషన్ సర్టిఫికేట్)ను ఐఎస్ఓ ఎండీ శివయ్య అందజేశారు. ఈసర్టిఫికేట్‌ను ఆయన స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్, ఆలయ ఈఓ పెట్టెం గురుప్రసాద్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, ఐరాల మండల టీడీపీ అధ్యక్షుడు గిరిధర్‌బాబులతోపాటు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో రోగుల అటెండర్లకు 'శివయ్య ప్రసాదం'

## శ్రీకారం చుట్టిన రిషితారెడ్డి

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలోని ఏరియా ఆసుపత్రిలో రోగుల తరుపున హాజరయ్యే అటెండర్లకు ఆదివారం బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి నిత్యాన్నదాన పథకాన్ని పునఃప్రారంభించారు. చేస్తున్నారు. అయితే ఇన్‌పేషెం ట్లకు సంబంధించిన అటెండర్లకు మధ్యాహ్నం వేళల్లో భోజన వసతి కల్పించాలని ఎన్నికల సమయంలో ప్రచారం సందర్భంగా రోగుల అటెండర్లకు భోజన వసతి కల్పించాలని కోరారు. రోగుల అటెండర్లకు భోజన వసతి కల్పించాలని ప్రతి రోజూ శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సామాజిక సేవ



ఆసుపత్రిలో నిత్యాన్న ప్రసాదంను ప్రారంభిస్తున్న రిషితా రెడ్డి

ఇచ్చిన మాటను నిలబెట్టుకోవటం 'బొజ్జల' కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య అనే పేరు నియోజకవర్గంలో ఉంది.ఈ నేపథ్యంలో గతంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఆసుపత్రిలోని రోగుల అటెండర్లకు దేవస్థానం నిత్యాన్న ప్రసాదం నుంచి ఉచితంగా భోజనాలు అందించే వారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం కోల్పోయిన తరువాత ఈ పథకాన్ని రద్దు చేసారు.శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులు అవుట్ పేషెంట్లు కనీసం 700 నుంచి వెయ్యి మంది ఉన్నారు.ఇక ఇన్‌పేషెంట్లు సంబంధించి ప్రభుత్వం తరఫున కాంట్రాక్టర్లు భోజనం సరఫరా కింద ప్రతినిత్యం 200 మందికి 'శివయ్య ప్రసాదం'వితరణ చేయటానికి నిర్ణయించారు. ఈ సందర్భంగా రిషితారెడ్డి మాట్లాడుతూ అధికారులు ఎన్నికల కోడ్ మిషగా ఆపేసారన్నారు. అయితే వినాయక చవితి సందర్భంగా ఈ మంచి పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి,డాక్టర్ సి.జయగోపాల్, ఎస్. ముబీన్‌తాజ్, నర్సింగ్ సూపరింటెండెంట్ విజయలక్ష్మిఅమ్మాళ్, హెడ్ నర్సు లక్ష్మీదేవి,తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్ పాల్గొన్నారు.

# ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా నాణ్యమైన సేవలు

## రాష్ట్రంలో 1400 నూతన బస్సులు ప్రారంభం: మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



ఆదివారం నూతన బస్సులు ప్రారంభం సందర్భంగా మాట్లాడుతున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకురాష్ట్రంలో 1400 బస్సులను నూతనంగా కొనుగోలు చేసి సర్వీసులను ప్రారంభించుకోవడం జరుగుతుందని రాష్ట్ర క్రీడలు రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఆవరణలో ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు సంబంధించి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బత్తుల బలరామకృష్ణలతో కలిసి నూతన సర్వీసుల బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థను బలోపేతం చేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలను అందించడం జరుగు తుందన్నారు. ప్రయాణికులు ఒక కన్ను అయితే కార్మికులు మరొక కన్ను అని, కార్మికుల సమస్యలు పరిష్కరించడంతో పాటు వారి ఆరోగ్య విషయంలో జాగ్రత్తలను తీసుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో ఆర్టీసీ స్థలాలపై ఉన్న శ్రద్ధ ఆర్టీసీ కార్మికులపై చూపించలేదన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏపీఎస్ ఆర్టీసికి పూర్వ వైభవాన్ని తీసుకురావడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1400 బస్సులకు గానూ 600 బస్సులను నూతనంగా ప్రారంభించుకుంటున్నామని, మరో మూడు మాసాల్లో మిగిలిన బస్సు సర్వీసులను ప్రారంభించుకోవడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు నాణ్యతతో కూడిన సేవలను అందించే దిశగా ఎలక్ట్రికల్ బస్సు సర్వీసులను ప్రారంభించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా రోడ్డు రవాణా ( ఆర్టీసీ ) అధికారులు రాజమహేంద్రవరం కె.షర్మిల అశోక్, కాకినాడ కె.శ్రీనివాసరావు, ఏలూరు ఎన్‌విఆర్ వరప్రసాద్, రాజమండ్రి డిపో మేనేజర్ ఎస్కే షబ్నం, తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడిన ప్రభుత్వం

## మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి



ప్లైఓవర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కందుల దుర్గేష్, ఎంపి పురందేశ్వరి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:** రహదారిపై ఉన్న రద్దీని తగ్గించే విధంగా జాతీయ రహదారిపై ఉన్న మోరంపూడి ప్లైఓవర్‌పై ట్రాఫిక్‌ను అనుమతిస్తూ నేడు ప్రారంభించుకుంటున్నామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. ఆదివారం రాజమండ్రి మోరంపూడి వద్ద జాతీయ రహదారిపై నూతనంగా నిర్మించిన ప్లైఓవర్‌ను మంత్రి కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి గట్కారి, స్థానిక ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి, శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు కృషి వల్ల నేడు ప్లైఓవర్‌పై సాధారణ ట్రాఫిక్‌ను ప్రారంభించుకుంటున్నామన్నారు. ఎక్కడైతే నిత్య రద్దీ వల్ల ప్రజల ప్రాణాలకు విఘాతం ఏర్పడుతుంతో ఆయా ప్రదేశాల్లో ప్లైఓవర్ నిర్మించుకోవడం రద్దీని నివారించి వారి ప్రాణాలను కాపాడే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ గతంలో రాజమండ్రి ఎంపిగా మురళీ మోహన్ ఉన్న సమయంలో వేమగిరి నుంచి దివాన్ చెరువు వరకు ఐదు ప్లైఓవర్లు మంజూరు అయ్యాయన్నారు. గత ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టులు నిర్మాణ ప్రక్రియ లేకుండా నిర్వీర్యం చేశారన్నారు. సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా రహదారులు, బ్రిడ్జిలు వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తూ అభివృద్ధి చేస్తుందన్నారు. రాజమండ్రి పార్లమెంటు సభ్యులు వాటిని నిర్మించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. రాజమండ్రి ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ, స్థానిక ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# సంప్రదాయబద్దంగా సారె అందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



పట్టణంలోని నవసంధి వినాయకులకు సారె అందించటానికి వెలుతున్న ఎంఎల్ఏ

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 8 ప్రభాతవార్త:** పండగలు మన సంప్రదాయాలు, సంస్కృతికి నిదర్శనమని శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. వినాయక చవితి సందర్భంగా దేవస్థానం సారె అందించే కార్యక్రమాల్ని అధికారులు ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాలకు శాసనసభ్యుడు ముఖ్య అతిథిగా విచ్చేసారు.వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని నాలుగుమాడావీధుల్లో వెలసిన నవసంధి వినాయకులకు 'సారె అందించే' కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయం గత కొన్ని సంవత్సరాలుగా నవసంధి వినాయకులకు సంప్రదాయ బద్ధంగా సారె అందించే కార్యక్ర మాలను చేపట్టారు.ఈ సందర్భంగా ఆలయంలోని అలంకార మండపం వద్ద ఆలయ ఇఓ ఎన్‌వి యస్‌ఎన్ మూర్తి,డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, పర్యవేక్షణలో వేదపండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగా ఆలయ ఉప ప్రధానా ర్చకులు కరుణాకర్ గురుకుల్, సంబంధం గురుకుల్‌లు వెంటరాగా సారె ప్రారంభించారు.

# దసరా క్యూలైన్ల పనులకు శ్రీకారం: నేడు వినాయకచవితి ఉత్సవాలకు పూర్ణాహుతి



నటరాజస్వామివారి ఆలయం వద్ద శ్రీగణపతి హోమం నిర్వహిస్తున్న పండితులు, పులిహోర ప్యాకెట్ల తయారీని పరిశీలిస్తున్న ఇఒ కెఎస్ రామారావు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త :** దసరా ఉత్సవాల్లో దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చే అశేష భక్తజనం ఆలయానికి రావడం కోసం ఏర్పాటు చేసే క్యూలైన్ల పనులను ఆదివారం ప్రారంభించారు. ఈఓ కెఎస్ రామారావు టెంకాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ముందుగా కెనాల్ రోడ్డులోని విఘ్నేశ్వరుని ఆలయంలో శ్రీ స్వామివారికి పూజలు నిర్వహించారు. అలాగే ఘాట్‌రోడ్డు వద్ద ఓంకారం వద్ద టెంకాయలు కొట్టి దుర్గమ్మకు పూజలు చేసిన అనంతరం క్యూలైన్ల పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో వైదిక కమిటీ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

**లోకక్షేమం కోసం సూర్యోపాసన:** సకల లోక సంక్షేమం కోసం దుర్గమ్మ ఆలయంలో సూర్యోపాసన సేవను అర్చకులు నిర్వహించారు.

**నేడు వినాయక చవితి ఉత్సవాలకు పూర్ణాహుతి:** దుర్గమ్మ ఆలయంలో శనివారం నుండి నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలను ఆదివారం అర్చకులు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు. ఈ వేడుకలను దుర్గమ్మ ఆలయం ఉపాలయం శ్రీ శివకామ సుందరీ సమేత నటరాజస్వామి వారి ఆలయంలోని శ్రీ వినాయక స్వామివార్లకు, పాత రాజగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ మహాగణపతి వార్ల వద్ద మృత్తికా మూర్తులను ఏర్పాట్లు చేసి అక్కడ ఉత్సవాలు నిర్వహించారు. త్రయాహ్నిక దీక్షాపూర్వకంగా పూజాదికాలు జరిపారు.

**వరదబాధితులకు పంచే పులిహోర ప్యాకింగ్ పరిశీలన:** వరదబాధిత ప్రాంతాల్లో దుర్గమ్మ ఆలయం తరపున వితరణ చేసే పులిహోర ప్యాకెట్ల తయారీని ఇఓ కెఎస్ రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

# ఏడుగురు సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

>> ఇలా ఉన్నాయి.డక్కిలి వెలుగు కార్యాలయంలో అవినీతి జరిగిట్లు, రుణాలు వివరాలు ఇవ్వాలని ఎపి ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనరు గద్దల మునెయ్య సమాచార హక్కు మేరకు అర్జీ ఇచ్చారు.అయితే స్థానికంగా పనిచేసే సిబ్బంది సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించారు. దీంతో ఆయన డక్కిలి వెలుగు కార్యాలయంలో నిధులు మహిళలకు ఏమేరకు ఇచ్చారు అనే విషయంపై సమాచారం ఇవ్వాలని కోరారు.అంతేగాక వెలుగు కార్యాలయంలో నిధులు దర్వినియోగం అయ్యాయని ఫిర్యాదు చేశారు. దీంతో ఈ వ్యవహారంపై తిరుపతి డీఆర్‌డీఏపీడీ డక్కిలి మండలంలోని వెలుగు కార్యాలయంపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించారు.ఈమేరకు మండలంలోని 27 గ్రామ పంచాయితీల్లో పలు బృందాలు చేపట్టి విచారణ సాగించారు. ఈ విచారణ నివేదికను తిరుపతి జిల్లా కలెక్టరుకు నివేదించారు.ఈ నివేదికలో డక్కిలి వెలుగు కార్యాలయంలో పని చేస్తున్న 11 మంది సిబ్బంది రూ.1,32,03629 స్వాహా చేసినట్లు వివరించారు. ఇందులో విచారణ సాగుతున్న సమయంలో అక్రమాలకు పాల్పడ్డ సిబ్బంది రూ.26,35,224 రికవరీ అయింది. అయితే ఇంకా సిబ్బంది రూ1,05,68,407 రికవరీ వారి నుంచి కావాల్సి ఉంది.గతంలో డక్కిలి వెలుగు కార్యాలయంలో పనిచేసిన నలుగురు సిబ్బంది కే.వజ్రమ్మ, ఆర్.విజయమ్మ, టి.నాగూరమ్మ. ఏ.సురేఖలు ఇప్పటికే సస్పెన్షన్‌కు గురై ఉన్నారు.వీరితో పాటు ప్రస్తుతం మరో 7మంది అయిన ఏపీఎం ఎం.పోలమ్మ,సీసీలుగా పనిచేస్తున్న ఎం.వెంకటేశ్వర్లు,కే.రత్నయ్య, పి.వెంకట రమణమ్మ,కే,మంజుల,వై.ఆదిలక్ష్మి,జి.సునీలలను తాజాగా సస్పెండ్ చేస్తూ ఉమ్మడి నెల్లూరు జిల్లా పీడీ ఉత్తర్వులు జారీ చేశారు.

# సిద్దేశ్వరంతోనే రాయలసీమకు సాగునీరు

## సిద్దేశ్వరం సీమ పాటను ఆవిష్కరించిన అతిథులు

**అనంతపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో** సిద్దేశ్వర ప్రాజెక్టు నిర్మాణంతోనే రాయలసీమ ప్రాంతానికి సాగు, తాగునీరు లభిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం అనంతపురంలోని జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాలులో జలసాధన సమితి, రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు డాక్టర్ సిగిలిరేవు రామాంజినేయులు రచించిన గానం చేసిన సిద్దేశ్వరం అనే రాయలసీమ పాట ఆవిష్కరణ సభ నిర్వహించారు. రాయలసీమ యునైటెడ్ ఫోర్స్ అధ్యక్షులు, సీమ ఉద్యమకారులు తిప్పిరెడ్డి, నాగార్జున రెడ్డి, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జలవనరుల శాఖ విశ్రాంత ఇంజినీర్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి హాజరై సిద్దేశ్వరం పాట సీడిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు తిప్పిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంతానికి అన్ని రాజకీయ పార్టీలు, పాలకులు ద్రోహం చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతోనే రాయలసీమ సస్యశ్యామలమవుతుందన్నారు. అందుకే సిద్దేశ్వరం ప్రాజెక్టు అవసరాన్ని తెలియజేస్తూ ఎంతో శ్రమకోర్చి ఈ పాటను సీమ ప్రజలకు కానుకగా ఇస్తున్నామన్నారు. సుబ్రహ్మణ్య స్వామి మాట్లాడుతూ.. సీమప్రజలకు సాగునీటి అవసరాలు, ప్రభుత్వ విధానాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి సదస్సులు మరెన్నో జరగాలన్నారు. సీమ ప్రజా సంకల్పం నీ ఏకతాటి పైకి వచ్చి సిద్దేశ్వరం ప్రాజెక్టును నిర్మించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలన్నారు.

9-9Pg5.qxd:9-9Pg5.qxd 1/1/02 5:54 AM Page 1



# కర్ణాటక కాంగ్రెస్‌లో ముదురుతున్న అంతర్గత పోరు

## సీఎం కుర్చీకోసం రేసులోకి పలువురు



**బెంగళూరు, సెప్టెంబరు 8:** స్థలం కేటాయింపు కేసులో గవర్నర్ అనుమతిని సవాల్‌చేస్తూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరుగుతోంది. కాగా ఇదే అదునుగా భావించి కొందరు కాంగ్రెస్ నేతలు సీఎం కుర్చీపై ఆశపడుతున్నారు. సిద్ధరామయ్య తర్వాత సీఎం అయ్యే సీనియారిటీ అవకాశంఎ వరికి ఎక్కువగా ఉందనే విషయంలో ఇద్దరు సీనియర్ మంత్రులు ఎంబి పాటిల్, శివానంద్‌పాటిల్‌మధ్య మాటల యుద్ధం జరిగినట్లుగా సమాచారం. ఇటీవలే మీడియాతో మాట్లాడుతూ ఎంబిపాటిల్ ముఖ్యమంత్రి కావడంలో సీనియారిటీ ప్రధానం కాదు. పార్టీలో నాకంటే సీనియర్లు ఉన్నారు. అయినా ఇపుడు ముఖ్యమంత్రిని మార్చే ప్రశ్నేలేదు. సిద్ధరామయ్యే సీఎంగా కొనసాగుతారు. ఇపుడు ఆవిషయాల గురించి మాట్లాడటం అప్రస్తుతం. తనకు సీఎం కావాలనే కోరికలేదని శివానంద్‌పాటిల్ గతంలో అన్నారు. సీఎం అభ్యర్థిగా ఎంబి పాటిల్ ఉంటే మద్దతు ఇస్తారా అని మీడియా శివానంద్‌ను ప్రశ్నించడంతో పార్టీలో ఆయనకంటే సీనియర్లు చాలామంది ఉన్నారని, ఎంబి మరికొంతకాలం వేచి ఉండాల్సి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యే పరిపాలనా సంస్కరణల కమిషన్ ఛైర్‌ఫర్సన్ ఆరవిదేశ్‌పాండే సీఎం కావాలనే తన కోరికను ఇటీవలే ప్రకటించారు. ఆయన వ్యాఖ్యలపై సీఎం స్పందిస్తూ ఎవరు సీఎం అవుతారో ఎమ్మెల్యేలు, హైకమాండ్ నిర్ణయిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న అంతర్గత కలహాలను బిజెపి ఎత్తిచూపుతోంది. సీఎం స్థానం దక్కించుకోవడానికి కాంగ్రెస్‌లో అంతర్గతపోరు మొదలైందని, రాబోయే రోజుల్లో అది మరింత ముదురుతుందని వెల్లడించింది. కానీ పైకి మాత్రం సిద్ధరామయ్య వెంటే తాము ఉన్నామంటూ పార్టీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని బిజెపి ఎంపి జగదీశ్‌శెట్టర్‌మండిపడ్డారు. ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్ కూడా సీఎం పదవికోసం అంతర్గత ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. మైసూరు నగరాభివృద్ధి సంస్థ ముడా స్థలాలపంపిణీలో అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలపై విచారణకు హాజరుకావాలంటూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు రాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్ తాఖీదులు జారీచేసిన సంగతి తెలిసిందే. సీఎం సిద్ధరామయ్య భార్య పార్వ తమ్మకు వారసత్వంగా వచ్చిన భూములను ముడా స్వాధీనం చేసుకుని మరొకచోట స్థలాలు మంజూరు చేసింది. స్వాధీనం చేసుకున్న భూములకంటే మంజూరు చేసిన స్థలాల విలువ ఎక్కువగా ఉందనేది విమర్శలు. ఈ వ్యవహారంలో సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ ఒక ఆర్టీఐ కార్యకర్త జూన్ 26న గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోత్‌కు ఫిర్యాదుచేసారు. ఆ తర్వాత ఆరాష్ట్ర సీఎంస్ ఈఫిర్యాదుకు వివరణ ఇస్తూ గవర్నర్‌కు నివేదికిచ్చారు. వాటి ఆధారంగా ఆయన సీఎంకు తాఖీదులు ఇచ్చారు. వీటిని సవాల్ చేస్తూ సిద్ధరామ్య హైకోర్టును ఆశ్రయించారు.

# బ్రిక్స్ సదస్సు కోసం రష్యాకు అజిత్ దోవల్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పే ప్రయత్నాల్లో భారత్ ఓ అడుగు ముందుకువేసింది. ఇందులోభాగంగానే మనర జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ రష్యాకు వెళ్లేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ పర్యటనలో ఆయన బ్రిక్స్ జాతీయభద్రతా దారుల సదస్సులో పాల్గొంటారు. అదే సమయంలో రష్యా చైనా కీలక అధికారులతో ఆయన భేటీ అవుతారు. గతనెల రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోప్రధానిమోడీ టెలిఫోన్ సంభాషణ సమయంలో దోవల్ పర్యటన అంశం ప్రస్తావనకు వచ్చింది. బ్రిక్స్ ఎన్ఎస్ఎల సదస్సు సమయంలో ఉక్రెయిన్ శాంతికోసం ఆలోచనలను ఆయన పంచుకుంటారని వెల్లడించినట్లు సమాచారం. ఈ ఏడాది ఆగస్టులో మోడీ ఉక్రెయిన్‌ను సందర్శించారు. ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో చర్చల్లో మాట్లాడుతూ చర్చలు, దౌత్యమే యుద్ధానికి పరిష్కార మార్గాలని సూచించారు. తన వ్యక్తిగత హోదాలో ఒక మిత్రుడిలా ఉక్రెయిన్ శాంతికోసం రష్యాతో మధ్యవర్తిత్వం చేస్తానని ఆఫర్ ఇచ్చారు. ఈ యుద్ధంలో భారత్ ఎంతమాత్రం తటస్థంగా లేదని, కేవలం శాంతిపక్షమే వహిస్తుందని అన్నారు. మరోవైపు ఈ యుద్ధం లోచైనా భారత్ బ్రెజిల్ మాత్రమే శాంతిచర్చలకు సాయం చేయగలవని రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడించిన మాట ఈ సందర్భంగా గమనార్హం. తాజాగా ఇటలీ ప్రధాని జార్జియా మెలోని కూడా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో చర్చలు జరిపారు. అనంతరం మాట్లాడుతూ శాంతిలో చైనా భారత్ కీలకపాత్ర పోషించగలవని అన్నారు.

# టిఎంసిలో అవినీతి, అస్మదీయులకు అడ్డూ అదుపూ లేదు

## ఎంపి పదవికి రాజీనామా చేసిన జవహర్ సిర్కార్



**కోల్‌కత్తా, సెప్టెంబరు 8:** కోల్‌కత్తాలోని ఆర్జీకర్ ఆసుపత్రిలో రెసిడెంట్ డాక్టర్‌పై హత్యాచారం ఘటనతో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్న తృణ మూల్‌కాంగ్రెస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపి జవహర్ సిర్కార్ పదవికి రాజీనామా చేసారు. ఈ సందర్భంగా రాసి న లేఖలో అధినేత్రి మమతా బెనర్జీ తీరును తీవ్రంగా విమర్శించారు. ఆర్జీకర్ ఘటనకు నిరసనగా తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీ నామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మమతాకు రాసిన లేఖలో పార్టీలో అస్మదీయులు, అవినీతిపరులకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. అవినీతిపై ప్రభుత్వానికి ఆందోళన లేకపోవడం ఒక వర్గం నాయకులు మిగిలినవారిని అణగదొక్కడం వంటి చర్యలతో నాకున్న భ్రమలు తొలగిపోయాయి. అవినీతి అధికారులు అందలం ఎక్కడం వంటి విషయాలను నేను ఎంతమాత్రం అంగీకరించలేనని అన్నారు. నేను పార్టీలో ఉన్న ఇన్నేళ్లలో ఈ స్థాయి లో ఆందోళన, ప్రభుత్వ విశ్వాసరాహిత్యాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. ఆర్జీకర్ ఆసుపత్రిలోని భయకంర ఘటన తర్వాత ఓపిగ్గా నెలరోజులపాటు ఎదురు చూసానని, మీరు పాతశైలిలో నేరుగా రంగంలోకి దిగి జూనియర్ డాక్టర్ల సమస్యపై స్పందిస్తారని ఆశించానన్నారు. కానీ అది జరగలేదు. ప్రభుత్వం ఇపుడు చాలా ఆలశ్యంగా అరకొర చర్యలు తీసుకుంది. పార్లమెంట్‌లో బెంగాల్ సమస్యలు ప్రస్తావించేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఇక ఎంపికగా కొనసాగలేనని అవినీతి, మతతత్వం, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల్లో నియంతృత్వంపై పోరాడటంలో ఏమాత్రం రాజీలేదని అన్నారు. ఆర్జీకర్ వైద్యకళాశాల ఆసుపత్రి మాజీ ప్రిన్సిపల్ సందీప్‌ఘోష్ అవినీతి విషయంలో ప్రభుత్వంపై విపరీతమైన విమర్శలు వచ్చాయని, ఇప్పటికే ఆతడిని ఈడీ, సిబిఐ విచారిస్తున్నాయని, ఆతడి ఆస్తులపై దాడులునిర్వహించాయి. ఇందుకు సంబంధించి ఆతడికి సుప్రీంకోర్టులోకూడా ఊరట లభించలేదని, రెసిడెంట్ డాక్టర్ హత్యా చారం ఘటన జరిగినప్రదేశంలో మరమ్మతులకు ఆదేశాలు జారీచేసింది కూడా ఆతడేనని తేలింది. ఆతడికి మరో కళాశాలలో పోస్టింగ్ ఇవ్వడంతో మమత సర్కారుపై తీవ్ర విమర్శలు వచ్చాయి.

# ఓ ఆర్మీ జనరల్ చేసిన 'టీ' తప్పునకు దేశమంతా మూల్యం

### పాక్ విదేశాంగ మంత్రి ఇసాక్ దార్ వెల్లడి



**ఇస్లామాబాద్, సెప్టెంబరు 8:** అఫ్గానిస్థాన్‌లో తాలిబన్ల రాజ్యం ఏర్పడగానే అక్కడికి వెళ్లి టీ తాగిన పాక్ ఆర్మీకి చెందిన ఓ జనరల్ చేసిన తప్పునకు ఇప్పుడు దేశం మొత్తం మూల్యం చెల్లింస్తోందట. ఈ విషయాన్ని పాకిస్థాన్ విదేశాంగమంత్రి ఇసాక్ దార్ శనివారం లండన్ హైకమిషన్ కార్యాలయంలో వెల్లడించారు. అమెరికా మద్దతుతో ఉన్న ఘని ప్రభుత్వాన్ని కూల్చేందుకు తాలిబన్లకు మద్దతుగా కొందరు మిలిటెంట్లను విడుదల చేశారన్నారు. వారే ఇప్పుడు బలోచిస్థాన్‌లో ఉగ్రవాదానికి మాస్టర్ మైండ్లుగా మారారని ఆందోళన వ్యక్తం చేశారు. 'ఆ కప్పు టీకి దేశం మొత్తం మూల్యం చెల్లిస్తోంది' అని డాన్ పత్రిక రాసిన వ్యాసాన్ని ఉటంకించారు. గత కొన్ని రోజుల్లో జరిగిన దాడుల్లో పాక్‌లోని వివిధ ప్రావిన్స్‌ల్లో మొత్తం 14 మంది సైనికులు సహా 50 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో దార్ ఈ వ్యాఖ్యలు చేశారు. హమీద్ కాబూల్ పర్యటనకు నాటి ప్రధాని అనుమతి ఇచ్చారా అన్న ప్రశ్నపై స్పందిస్తూ 'ఇమ్రాన్ ఖాన్ అనుమతి లేకుండా ఆయన అక్కడకు వెళ్లారని నమ్మడం చాలా కష్టం. ప్రధాని అనుమతి లేకుండా ఇలాంటివి జరగవు. సెక్యూరిటీ విభాగాలతో కలిసి మే ఈ అంశంపై పనిచేయాలి' అని పేర్కొన్నారు.

2021లో పాక్ ఐఎస్ఐ చీఫ్ ఫయాజ్ హమీద్ కాబూల్ సందర్శించారు. ఆ సందర్భంగా తాలిబన్ల ఆతిథ్యం స్వీకరిస్తూ ఓ టీ కప్పుతో దిగిన ఫొటో సంచలనంగా మారింది. తాజాగా అతడిని విమర్శిస్తూ దార్ వ్యాఖ్యలు చేశారు. ఓ కేసులో ఇటీవలే పాక్ సైన్యం ఫయాజ్ హమీద్‌ను అరెస్టు చేసింది. ప్రస్తుతం ఆయనపై కోర్టు మార్షల్ జరుగుతోంది. బలోచిస్థాన్ వేర్పాటువాదం పాకిస్థాన్‌లో తారస్థాయికి చేరింది. గత మూడేళ్లలో తెహ్రీక్ ఈ తాలిబన్, బలోచ్ మిలిటెంట్ సంస్థలు తీవ్రస్థాయిలో దాడులు నిర్వహిస్తున్నాయి. వీటి దెబ్బకు దాదాపు 60 బిలియన్ డాలర్ల వ్యయంతో నిర్మించిన చైనా–పాక్ ఎకనామిక్ కారిడార్ ప్రాజెక్టు భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడింది.

# భారత్ అమెరికా సంబంధాల బలోపేతానికి కృషిచేస్తా

## డల్లాస్‌లో రాహుల్‌కు సాదర స్వాగతం



**న్యూయార్క్, సెప్టెంబరు 8:** భారత్‌అమెరికా సంబంధాలు మరింత బలపడేందుకు కృషిచేస్తానని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. అమెరికా పర్యటన ఆదివారంఉంచి ప్రారంబించారు. తన సామాజిక వెబ్‌సైట్ ఎక్స్‌లో స్పందిస్తూ ప్రవాస భారతీయులు ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ సభ్యులనుంచి డల్లాస్‌లో లభించిన ఆత్మీయ స్వాగతానికి సంతోషిస్తున్నాను. అర్థవంతమైన చర్చల్లో పాల్గొనడానికి ఎంతో ఆతృతగా ఉన్నానని ఇరుదేశాల సంబంధాలను బలోపేతం చేసేందుకు ఈపర్యటనలో కృషిచేస్తానని అన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆయన అమెరికా పర్యటన చేయడం ఇదే తొలిసారి. సెప్టెంబరు 8న డల్లాస్‌లోను, 9–10 తేదీల్లో వాషింగ్టన్ డీసిలోను ఈ పర్యటన ఉంది. ఈ సారి పర్యటనలో విద్యావేత్తలు, జర్నలిస్టులు, థింక్‌ట్యాంక్ ప్రతినిధులు, సాంకేతిక నిపుణులు వ్యాపారవేత్తలతో భేటీ కానున్నారు. ఇక యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో ఆయన విద్యార్థులు, విద్యావేత్తలనుద్దేశించి ప్రసంగించే అవకాశం ఉంది. ఈ పర్యటనపై గతంలో ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ నేత శ్యామ్‌పిట్రోడా మాట్లాడుతూ రాహుల్ పర్యటన అధికారికంగా కాదని, వ్యక్తిగత హోదాలో చేపట్టిందన్నారు. ఆయన క్యాపిటల్ హిల్స్‌లో పలువురు వ్యక్తులను కలుసుకునే అవకాశం ఉందన్నారు. రాహుల్ ప్రతిపక్ష నేతగా ఎన్నికైన నాటినుంచి ఆయన్ను ఆహ్వానిస్తూ పలు దేశాల దౌత్యవేత్తలు ప్రవాస భారతీయుల నుంచి విజ్ఞప్తులు వెల్లువెత్తా యని పెట్రోడా అన్నారు. తాజా పర్యటనలో రాహుల్‌గాంధీ నేషనల్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించే విలేకరుల సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.



# దళపతి విజయ్‌పార్టీకి ఇసి గుర్తింపు

**చెన్నై, సెప్టెంబరు 8:** ప్రముఖ తమిళ చలనచిత్ర కథానాయకుడు దళపతి విజయ్ స్థాపించిన పార్టీ తమిళగ వెంట్రి కళగంకు ఎన్నికల కమిషన్‌నుంచి అధికారిక గుర్తింపు లభించింది. పోల్ ప్యానెల్‌కు చేసిన అభ్యర్థనకు ఏడునెలల తర్వాత ఆమోదం లభించింది. గతనెల చెన్నై శివారు పనైయూర్‌లోని ఆపార్టీప్రధాన కార్యాలయంలో విజయ్ జెండాను ఆవిష్కరించారు. జెండాలో పైన, కిందభాగంలో ఎరుపు, మధ్యలో పసుపురంగులున్నాయి. మధ్యలో ఎరుపు రంగు వృత్తాకారం లోపల శిరీష పుష్పం, చుట్టూ 28 నక్షత్రాలు ఉన్నాయి. వాటిలో ఐదు నీలం, మిగిలినవి పచ్చరంగులో ఉన్నాయి. శిరీష పుష్పానికి రెండువైపులా ఘీంకరించే ఏనుగు రూపాలున్నాయి. విజయ్ మాట్లాడుతూ ఇప్పటివకూ మనకోసం మనం శ్రమించాం. ఇకపై తమిళనాడు, తమిళుల ఉన్నతికోసం సమిష్టిగా కృషిచేద్దాంఅని అన్నారు. 2026లో జరిగే రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో బరిలోకి దిగుతామని విజయ్ వెల్లడించారు.

# భారత్‌లో బయటపడిన మంకీపాక్స్ తొలికేసు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** ప్రాణాంతక మంకీ పాక్స్ వ్యాప్తి పలుదేశాలను కలవరపెడుతున్నవేళ భారత్‌లోనూ ఈకేసు నమోదయింది. వ్యాధి తీవ్ర అధికంగా ఉన్న దేశంనుంచి వచ్చిన ఓ యువకుడిలో ఎంపాక్స్ లక్షణాలు గుర్తించినట్లుకేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. వెంటనే ఆతడిని ఐసొలేషన్‌లో ఉంచామని ప్రస్తుతం ఆతడి ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు తెలిపింది. రోగినుంచి నమూనా సేకరించి ఎంపాక్స్ నిర్ధారణకోసం పంపించామని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామని అదేసమయంలో వ్యాధి సంక్రమణ మూలాలను గుర్తించేందుకు కాంటాక్ట్‌ట్రేసింగ్ కొనసాగు తున్నదని ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇటువంటికేసులు వెలుగు చూసిన సందర్భంలో వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు పూర్తి సంసిద్ధతతో ఉన్నట్లు తెలిపింది. మరో ప్రాణాంతక కెంపాక్స్ వ్యాప్తి ఆఫ్రికాదేశాల్లో ఆందోళన కరరీతిలో ఉన్నట్లు నివేదికలు చెపుతున్నాయి. ఇప్పటికే 18 వేల అనుమానిత కేసులు 926 మరణాలు సంభవించాయి. కొత్తరకం కేసులు ఇప్పటివరకూ 258 నమోద య్యాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకటించింది. ఆఫ్రికాలోని బురుండి, రువాండా, కెన్యా, ఉగాండాతోపాటు స్వీడన్ థాయిలాండ్ దేశాల్లోను ఈకేసులు వెలుగు చూసాయి. భారత్‌లోనూ ఈ ఏడాది మార్చి తర్వాత ఈకేసులు నమోదు కాలేదు.

# భారత్‌లో చేరేందుకు ముందడుగేయాలి

### పాక్ ఆక్రమిత కాశ్మీర్ వాసులకు కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పిలుపు



**శ్రీనగర్, సెప్టెంబరు 8:** జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. రామ్‌బన్ నియోజకవర్గంలో ఆదివారం నిర్వహించిన బిజెపి ప్రచారంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పిఒకె) విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. పిఒకె వాసులు భారత్‌లో కలిసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పాకిస్థాన్ మాదిరి తాము వారికి విదేశీయుల్లా కాకుండా సొంతమనుషుల్లా పరిగణిస్తున్నామని తెలిపారు. 'జమ్మూకాశ్మీర్‌లో బిజెపికి మద్దతు ఇస్తే.. స్థానికంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం. మాకు పాకిస్థాన్‌తో కలిసి ఉండటం ఇష్టం లేదు. భారత్‌కు వెళ్తామని పిఒకెలోని ప్రజలు చెప్పేంత అభివృద్ధి చేస్తాం. పిఒకెను పాక్ ఓ విదేశీ భూభాగంగా పరిగణిస్తోంది. దాయాది దేశంలోని అదనపు సొలిసిటర్ జనరల్ కూడా ఇదే విషయాన్ని ఇటీవల ఓ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అక్కడి ప్రజలను పాకిస్థాన్ విదే శీయులుగా చూస్తోంది. కానీ, భారత్ అలా కాదు. సొంత మనుషుల్లా భావిస్తోంది. మాతో వచ్చి చేరండి' అని రాజ్‌నాథ్‌సింగ్ ప్రసంగిం చారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్– నేషనల్ కాన్ఫ రెన్స్ పొత్తుపై కేంద్ర మంత్రి విరుచుకుపడ్డారు. బిజెపి ఉన్నంత జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 పునరుద్ధరణ అసాధ్యమని స్పష్టం చేశారు. ఆర్టికల్ 370ను రద్దు చేసిన తర్వాత జమ్మూకాశ్మీర్‌లో భద్రత పరిస్థితిలో మంచి మార్పు వచ్చిందని తెలిపారు. ఇదిలా ఉండగా.. జమ్మూకాశ్మీర్‌లోని 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో (సెప్టెంబరు 18, 25, అక్టోబరు 1) పోలింగ్ నిర్వహించనున్నారు. 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# హుడా కుటుంబాన్ని ఎప్పటికీ ప్రజలు క్షమించరు

## హార్యానా ప్రచారంలో బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ ధ్వజం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 8:** బిజెపి నాయకుడు, మాజీ ఎంపి బ్రిజ్‌భూషణ్ హరియాణా మాజీ సీఎంపై విమర్శలతో ధ్వజమెత్తారు. మాజీ సీఎం భూపీందర్‌సింగ్ హుడా, ఆయన కుటుంబసభ్యులను పాండవులతో పోల్చారు. మహాభారత సమయంలో ద్రౌపదిని పెట్టిన జూదమాడి పాండవులు ఓడిపోయారు. దానివల్ల ఆమె పరాభవం పొందింది. అందుకు పాండవులను దేశం ఇప్పటికీ క్షమించలేదు. అలాగే మన అక్కచెల్లెళ్ల ఆడపడుచుల పరువుకు భంగం కలిగించిన హుడా కుటుంబాన్ని కూడా ప్రజలు క్షమించరు. ఈ విషయంలో వారిని ఎప్పుడూ దోషులుగానే చూస్తారని అన్నారు. రెజ్లర్లు వినేశ్‌ఫొగట్, భజరంగ్ పూనియా కాంగ్రెస్‌లో చేరిన విష యంపై ఆయన మాట్లాడుతూ రెజ్లర్లు తనపై చేసిన ఆరోపణలు, నిరసనలు అన్నీ కాంగ్రెస్ కుట్రలో భాగమేనని ఇపుడు రుజువవుతోందని అన్నారు. ఈ విషయంలో భూపీందర్‌సింగ్ కూడా కీలకపాత్ర పోషించారని విమర్శించారు. బ్రిజ్ భూషణ్‌పై రెజ్లర్లు ఆరోపణ చేయడం ఫలితంగా ఆయనపై కేసులు నమోదుకావడం, కోర్టులో కూడా బ్రిజ్ భూషణ్‌కు చుక్కెదురు కావడం వంటివి జరిగాయి. ఇదిలా ఉంటే ఆదివారంనుంచి కాంగ్రెస్ తరపున వినేశ్ ఎన్నికల్లో ప్రచారం ప్రారంభించారు. జులానా స్థానం నుంచి ఆమె పోటీలో ఉన్నారు. తాను రెజ్లింగ్‌లో ఏది గెలిచినా అది ప్రజల వల్లనేనని అలాగే ఎన్నికల్లోనూ విజయం సాధిస్తానని ఆశిస్తున్నట్లు తెలిపారు. మమ్మల్ని అక్కడ కూర్చునేలా బిజెపిచేసింది. నా ప్రతి అడుగులో నా సొంతప్రజలే నాతో ఉన్నారని, ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నానని, ఇకపై నేను చేసే ప్రతియుద్ధంలో విజయం సాధిస్తానని వినేశ్ వెల్లడించింది.

# నేను అధికారంలోకి వస్తే..వారంతా జైలుకే

### అమెరికా మాజీ ప్రెసిడెంట్ ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్, సెప్టెంబరు 8:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న వేళ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. ఎన్నికల సమయంలో అవినీతికి పాల్పడే వారిని ఉద్దేశిస్తూ ఈ పోస్టు చేశారు. తాను అధికార పీఠమెక్కాక అవినీతిపరులందరిని జైలుకు పంపిస్తానని హెచ్చరించారు. తమ ప్రభుత్వం వారికి కఠిన శిక్ష అమలు చేస్తుందని పేర్కొన్నారు. 'దయచేసి జాగ్రత్త వహించండి. అధ్యక్ష ఎన్నికల్లో నేను గెలిస్తే.. చట్ట వ్యతిరేక కార్యకాలాపాలు, ఓటింగ్‌లో అనైతిక చర్యలకు పాల్పడిన వారిని వదిలే ప్రసక్తే లేదు. న్యాయవాదులు, రాజకీయ నా యకులు, దాతలు, అక్రమ ఓటర్లు, అధికారులు అందరికీ అదే వర్తిస్తుంది. పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుంది. ఓటింగ్‌లో అవినీతికి పాల్పడినట్లు తేలితే.. మునుపెన్నడూ చూడని విధంగా చర్యలు ఉంటాయి. దీర్ఘకాల జైలు శిక్షలు ఉంటాయి. తద్వారా న్యాయ దుర్వినియోగం మళ్లీ జరగదు' అని ట్రంప్ హెచ్చరించారు. గత అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓటమిని చవి చూశారు. నాడు ఎన్నికల వేళ అవినీతి జరిగిందంటూ ఆయన ఆరోపించారు. కానీ, దాన్ని రుజువు చేసేందుకు సరైన ఆధారాలు లేకపోవడంతో అవి ఆరోపణలుగా మిగిలిపోయాయి. దీంతో ఓటింగ్ వేళ మరో సారి అవినీతి జరగకుండా ఉండాలనే ఆయన ఈ పోస్టు పెట్టినట్లు తెలుస్తోంది. అవినీతి జరిగితే అధికారం చేపట్టగానే వారిపై చర్యలు తీసుకుంటానని పరోక్షంగా హెచ్చరిస్తున్నారు. కాగా త్వరలో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రేసు నుంచి అధ్యక్షుడు జో బైడెన్ తప్పుకోగా ఉపా ధ్యక్షురాలు కమలా హారిస్ ప్రచారంలో దూసు కెళుతున్నారు. మరోవైపు ట్రంప్ అధికారం చేజిక్కించుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. అధ్యక్ష అభ్యర్థులుగా ఖరారైన వీరిద్దరూ తొలి డిబేట్‌లో పాల్గొననున్నారు. ఈ డిబేట్‌పై యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.



# రైలు కప్లింగ్ బ్రేక్‌తో రెండుగా విడిపోయిన మగధ్ ఎక్స్‌ప్రెస్

**పాట్నా, సెప్టెంబరు 8:** రైలు బోగీల మధ్య ఉంటే కప్లింగ్ బ్రేక్ అయ్యింది. దీంతో ఆ రైలు రెండుగా విడిపోయింది. ఈ నేపథ్యంలో ప్రయాణికులు భయాందోళన చెందారు. బీహార్‌లోని బక్సర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. న్యూఢిల్లీ నుంచి ఇస్లాంపూర్‌కు వెళుతున్న మగద్ ఎక్స్‌ప్రెస్ కప్లింగ్ తెగిపోయింది. దీంతో ట్వినిగంజ్, రఘునాథ్‌పూర్ రైల్వే స్టేషన్ల మధ్య ఆ రైలు రెండుగా విడిపోయింది. ఆదివారం ఉదయం 11.08 గంటల సమయంలో ఈ సంఘటన జరిగినట్లు రైల్వే అధికారులు తెలిపారు. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పారు. 'రైలు ట్వినిగంజ్ స్టేషన్ దాటినప్పుడు ఈ సంఘటన జరిగింది. రైలు ఇంజన్ నుంచి 13, 14వ కంపార్ట్‌మెంట్లు అయిన ఎస్–7, ఎస్–6 కోచ్‌ల మధ్య కప్లింగ్ బ్రేక్ అయింది. ఆ రైలు రెండుగా విడిపోయింది' అని ఈస్ట్ సెంట్రల్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (సిపిఆర్ఒ) సరస్వతి చంద్ర వెల్లడించారు. కాగా, రెస్క్యూ టీమ్, సాంకేతిక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయని రైల్వే అధికారులు తెలిపారు. సమస్యను సరిచేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. రైలు కప్లింగ్ బ్రేక్‌పై దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లడించారు. ఈ సంఘటన వల్ల డౌన్‌లైన్‌లో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడినట్లు వివరించారు.

# హసీనాను రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం

## బంగ్లాదేశ్ చీఫ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తాజుల్ ఇస్లాం



**ఢాకా, సెప్టెంబరు 8:** బంగ్లాదేశ్‌లో ఇటీవల రిజర్వేషన్ల వ్యతిరేక నిరసనల్లో పెద్ద ఎత్తున హింస చెలరేగిన విషయం తెలిసిందే. వందలమంది మృతిచెందారు. ఈ క్రమంలోనే మాజీ ప్రధాని షేక్ హసీనా తదితరులపై హత్యకేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. సామూహిక హత్యల ఆరోపణలపై విచారించేందుకుగాను ఆమెను స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని బంగ్లాదేశ్ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ కొత్త చీఫ్‌ప్రాసిక్యూటర్ ఎండి తాజుల్ ఇస్లాం తెలిపారు. సామూహిక హత్యలు ఇతర నేరాలకు సంబంధించి షేక్ హసీనా సహ పరారీలో ఉన్న నిందితులం దరిపైనా అరెస్టు వారంట్లు జారీచేసేందుకు ఐసిటికి దరఖాస్తుచేస్తామని ఢాకాలో తాజుల్ ఇస్లాం తెలిపారు. నిందితుల అప్పగింత ఒప్పందం కింద హసీనాను భారత్‌నుంచి బంగ్లాదేశ్‌కు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నిందితులకువ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆధారాలు సేకరించాల్సి ఉందని ఇది సవాలుతో కూడుకున్న పని అని చెప్పారు. తాత్కాలిక ప్రభుత్వ ఆరోగ్యసలహాదారు నూర్జహాన్ బేగం తెలిపిన వివరాలప్రకారం హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్‌ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో వెయ్యిమందికి పైగా మరణించారని అన్నారు. జులై 15 నుంచి ఆగస్టు ఐదువరకూ జరిగిన మారణ హోమం ఇతరనేరాల ఆరోపణలపై హసీనా మరో తొమ్మిది మందిపైఐసిటి గతనెలలో దర్యాప్తు ప్రారంభించింది. ఐసిటిని పునర్ వ్యవస్థీకరిస్తున్నారు.

## హనుమంతవాక హైవే రోడ్డులో విరిగిపడ్డ కొండచరియలు



ఆరిలోవ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.ఆదివారం ఉదయం హనుమంతవాక జాతీయ రహదారిలో కొండచరియలు విరిగి పెద్ద బండరాయి రోడ్డుపై పడడంతో ప్రయాణీకులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు.ఆ సమయంలో హైవేపై ఎటు వంటి వాహనాలు రాకపోవడంతో పెనుప్రమాదమే తప్పింది.

## వక్ఫ్ బోర్డు యాక్ట్ పై మేధావుల రౌండ్ టేబుల్ సమావేశం



విశాఖపట్నం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం వారు వక్ఫ్ బోర్డు యాక్టు 2024ను పార్లమెంట్ లో బిల్ ప్రస్తుతము యాక్టుకు 41సవరణలు జోడించారు వక్ఫ్ యాక్టు గురించి సింహా గ్రాండ్ హోటల్లో మేధావుల రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈసమావేశంలో వక్తలు అనగా దానము అల్లా పేరున 11వ శతాబ్దాములో సుల్తాన్ చక్రవర్తులు, మొగల్ చక్రవర్తులు ప్రస్తుత ధనికుల ఇంత్ స్థలాలు అల్లా పేరున వక్ఫ్ చేసినారు. వక్ఫ్ ఆస్తుల ద్వారా వచ్చిన ఆదాయం పేద ముస్లింలకు సత్రముల అభివృద్ధి చేయుటకు ఖర్చు పెట్టాలి. ఆస్తుల ద్వారా వస్తున్న ఆదాయము కొన్ని వేల ఎకరాలు అన్యాక్రాంతమైనవి అని తెలిపారు. ప్రస్తుతము వక్ఫ్యాక్టును ఎమండ్ మెంట్ యాక్టుకు జోడించుట వలన సెంట్రల్ వక్ బోర్డు కమిటీకి అధికారములు ఉండవు. ఈ బిల్లు వలన ముస్లింలకు సామాజిక వర్గమునకు అన్యాయం జరుగుతుందన్నారు. వక్ఫ్ ఆస్తులు ప్రయివేటు వ్యక్తుల ఈ సమావేశం ద్వారా అన్ని కులాల వారి మతస్తులు సామాజిక వర్గం వారు వ్యవహర సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నారు. కావున ఈ బిల్లు కేంద్రప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. సదస్సులో సీపీఎం నేత అజయ్‌కుమార్, వామపక్ష మహిళ నేతలు లక్ష్మి కత్తి పద్మ, మునీర్, అష్రాఫ్ సింకా తదితరులు పాల్గొన్నారు.

## పోర్టర్ విశాఖలో ఇంట్రాసిటీ లాజిస్టిక్ సేవలను విస్తరించింది

### మౌలిక సదుపాయాలను మెరుగుపరచే లక్ష్యంతో విస్తరణ

విశాఖపట్నం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

ప్రముఖ టెక్ డివెన్ ఆన్ డిమాండ్ లాజిస్టిక్స్ కంపెనీలలో ఒకటైన పోర్టర్ తన లాజిస్టిక్స్ సేవల సమగ్ర సూట్‌ను విశాఖలో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ప్రకటించింది. ఏపీలో అతిపెద్ద నగరంగా దృఢమైన వాణిజ్యకేంద్రంగా విశాఖ వ్యూహాత్మక భౌగోళిక స్థానంగా ఉన్నటికి వస్తున్న పోర్టర్ కు కలిగి ఉంది. తాజామౌలిక సదుపాయ అభివృద్ధితో పాటు కొత్తగా వస్తున్న అంతర్జాతీయ విమానం నౌకా శ్రయం తదితర సదుపాయాలు నగరంలో కనెక్టివిటీని మెరుగుపరచాయి. ఏపీలో 6.68లక్షల సూక్ష్మ చిన్న, మధ్యతరహా పరిశ్రమలు నమోదు చేసుకున్నందున ప్రయుద్ధలుకలిగిన లాజిస్టిక్ అవసరంగా ఉంటే ఎన్నడూ లేనంతగా ఉంది. పోర్టర్ దాని ఇంట్రా సిటీ లాజిస్టిక్ ఎకోసిస్టమ్ సమర్థవంతంగా ఉత్తేజపరచడం ద్వారా నగరం పురోగతిలో భాగం మోహరించాని కట్టుబడి వుంది. పట్టణాలలో, నగరాలలో తన ఉనికిని మరింతగా పెంచుకునే లక్ష్యంతో రాబోయే రెండేళ్లలో 35నగరాలకు తన పరిధిని విస్తరించుకునే లక్ష్యాన్ని కలిగి ఉంది.

## ఏఐ సాంకేతికతతో మెటా ఇ-గవర్నెన్స్

విశాఖపట్నం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అవిష్కరణలను పెంపొందించడానికి కొనసాగుతున్న ప్రయత్నాలను మరింత ముందుకు తీసుకువెళ్లా తెలంగాణ ప్రభుత్వంలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ విభాగంతో సంతకాల కోసం బాగాస్వామ్యం చేసుకున్నట్లు మెటా ఈరోజు ప్రకటించింది. ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ఇ-గవర్నెన్స్ పౌర సేవలను మెరుగుపరచడానికి ఏఐ వంటి తాజాగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను ప్రభుత్వ అధికారులు పౌరులకు సాధికారత ఇస్తుందని మెటా ఇండియా పబ్లిక్ పాలసీ హెడ్ శివనాథ్‌ఠుక్రాల్ చెప్పారు. తాజాగాము 3.1మోడల్‌తో సహా మెటా ఓపెన్ సోర్స్ జనరేటివ్ ఏఐ సాంకేతికలపై ఆధారపడి ఇ-గవర్నెన్స్ సొల్యూషన్స్ విస్తరణను వేగవంతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వంతో మెటా సహకరిస్తుందన్నారు. జెన్ ఏఐ ఉపయోగించడం ద్వారా ప్రభుత్వ అధికారులు ఎక్కువ సామర్థ్యం ఉత్పదకత మెరుగు పడటంతో పాటు, పబ్లిక్ సర్వీస్ డెలివరీ ఇ-గవర్నెన్స్ వివిధ అంశాలను మార్చడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.

## నగరంలో కుండపోత

విశాఖపట్నం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఒడిశా బంగాల్ తీరాన్ని అనుకుని ఇది ఏర్పడింది. క్రమంగా వాయువ్యదిశగా కదులుతోంది. రాబోయే 24 గంటల్లో ఒడిశా, పశ్చిమ బెంగాల తీరంలో తీవ్ర వాయుగుండం బలపడనుంది. దీని ప్రభావంతో ఆది, సోమవారాల్లో కోస్తాంధ్ర జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో పలు చోట్ల చెరువుల్లోకి భారీగా వరదనీరు చేరుతోంది. ఉమ్మడి తూర్పుగోదావరి, కృష్ణాజిల్లాలో, ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీరం వెంట బలమైన ఈదురు గాలులు వీస్తున్న నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం అధికారి కేవీఎస్ శ్రీనివాస్ తెలిపారు. సోమవారం వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది.

**విద్యుత్ అధికారులను అప్రమత్తం చేసిన సీఎండీ...**

వాయుగుండం ప్రభావంతో కోస్తా జిల్లాలో ఆది సోమవారాల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ సంస్థ పరిధిలోని 11 జిల్లాల అధికారులను అప్రమత్తం చేసారు. వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయాలు లేకుండా సేవలందించేందుకు అవసరమైన యంత్రాంగాన్ని పరికరాలు, సిబ్బంది అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయాలకు సంబంధించిన సమాచారాన్ని వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్ 1912 కు తెలియజేసి పరిష్కారం పొందవచ్చని సూచించారు.

**రెండు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు ...**

గత రెండు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాల ప్రభావమున్నాయి. ఆకురుదా పడుతున్న వర్షాలతో జనం ఇబ్బందులను గురిఅవుతున్నారు. నగరంలో పలు ప్రాంతాలలో పడుతున్న వర్షాలకు పలు చోట్ల చెట్లు విరిగిపోగా కొండవాలు ప్రాంతాలలో ఇళ్లలో ఉన్న వారికి పునరావాసానికి తరలిస్తున్నారు. నగరంలో వర్షాల తో జ్ఞానాపురం, పూర్ణామార్కెట్, వన్‌టౌన్, కొబ్బరితోట, జగ్గారావు బ్రిడ్జి, రైల్వేన్యూకాలనీ తదితర ప్రాంతాలలో నీరు చేరుకుంది. జీవీఎంసీ అధికారులు, నగర మేయర్ పలు ప్రాంతాలను సందర్శించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

**భారీగా నమోదైన వర్షపాతం...**

శనివారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు విశాఖపట్నం నగరంతో పాటు శివారు ప్రాంతాలను ముంచెత్తడంతో ఆదివారం పలు ప్రాంతాల్లో నీటి ఎద్దడి జనజీవనం అస్తవ్యస్తమైంది. ఆదివారం మధ్యాహ్నం వరకు 87 మి.మీ, మహారాణిపేటలో 74 మి.మీ, సీతమ్మధారలో 72 మి.మీ, ఆనందపురంలో 68 మి.మీ వర్షపాతం నమోదైంది. పద్మనాభం, గోపాలపట్నం, గాజువాక, పెందుర్తితో పాటు మరికొన్ని ప్రాంతాల్లో 40 మిమీ నుంచి 60 మి.మీ వర్షపాతం నమోదైంది. కంచరపాలెం, సిటీఐ కాంపౌండ్ వద్ద సరిహద్దు గోడలు కూలిపోయి అక్కడ ఆగి ఉన్న పలు వాహనాలు, కొన్ని విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. హెచ్‌బీ కాలనీ, జునుకకోట, అక్కయ్యపాలెం తో పాటు మరి కొన్ని ప్రాంతాల్లో గెడ్డలు పొంగిపొర్లుతున్నాయి. పలు చోట్ల డ్రైన్లలోని వెల్లువలను తొలగించే పనిలో పారిశుధ్య సిబ్బంది నిమగ్నమయ్యారు. జ్ఞానాపురం వద్ద రోడ్డు అండర్ బ్రిడ్జి భారీగా నీరు నిలిచిపోవడంతో రోడ్డు రాకపోకలు మళ్లించారు.

## లోయలోకి ఆర్టీసీ బస్సు

రాజవొమ్మంగి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం గ్రామ సమీపంలో ఆదివారం మధ్యాహ్నం సమయంలో ఆర్‌టిసి బస్సు రహదారిపై ఉన్న ఇనుప వంతెనను ఢీకొట్టి ప్రక్కనే ఉన్న లోయలోకి దూసుకుని వెళ్లింది. ఈప్రమాద సమయంలో 25 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నారు.అనుమయంలో రాజవొమ్మంగి నుండి అడ్డతీగల మండలం తిమ్మాపురంలో జరిగే ఓ కార్యక్రమానికి వెళ్తున్న అరకు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు దంతులూరి శివరామచంద్రరాజు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దరాజు, అరకు పార్లమెంట్ ఇన్‌చార్జి దన్నుదొర,శివ,మరిపల్లి శ్రీనివాస్, లోవరాజు, నూకరాజులు బస్సులో నుండి ప్రయాణికులను బయటకు తీసారు. కొంతమంది అద్దాలను బద్దలు కొట్టుకుని బయటకు వచ్చారు. గాయాలు అయిన అందరిని ఆటోలో తరలించడంతోనే టిడిపి నాయకులు సహకరించినట్లు బాధితులు తెలిపారు. జెడ్డంగి పిహెచ్‌సికి చేరిన 16 మందికి వైద్యాధికారి డా.నాగార్జున వైద్యపరీక్షలను చేసి వారిలో ఆరుగురిని మెరుగైన వైద్యానికి రాజమండ్రి, ఏలేశ్వరం, నర్సీపట్నం రిఫర్ చేసారు. ప్రయాణికులు ఇచ్చిన సమాచారం ప్రకారం రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజమండ్రి నుండి నర్సీపట్నం వైపు వస్తున్న ఏపి.37 యుఎన్. 1288 నెంబరు గల ఆర్టిసి పల్లెవెలుగు రాజమండ్రి డిపో బస్సులో 25 మంది ప్రయాణికులు ఉన్నారన్నారు. ఏలేశ్వరం కొయ్యూరు నుంచి 11.45 ని.లకు బయలుదేరి బోర్నగూడెం గ్రామ సమీపం లో వాగుపై ఉన్న ఇనుప వంతెనను బస్సు ఢీకొట్టి లోయలోకి పడిపోయిందన్నారు, ప్రమాద ప్రాంతాన్ని సిఐ సన్యాసినాయుడు, జెడ్డంగి ఎస్ఐ విజయ్‌కుమార్, సిబ్బంది పరిశీలించి జెడ్డంగి పిహెచ్‌సీలో వైద్యసేవలను పొందుతున్న వారిని ప్రమాద పరిస్థితిని అడిగి తెలుసుకుని వారి ఇచ్చిన ఫిర్యాదుపై ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈప్రమాదంలో అడ్డతీగల మండల ఆనిగెరు చెందిన బేకం మంగాయమ్మ (40)సం.,ఐదడానపల్లికి చెందిన పాముల కూరి రవి (28)సం.లు, కె.డి.పేటకు చెందిన పెదపాటి వరలక్ష్మి (42)సం., రాజానగరం నియోజకవర్గ ఎనిటి రాజాపురం గ్రామానికి చెందిన కె.మంగ (58)సం., గోనేడకు చెందిన గుర్రాల కుమారి (45)సం. రాజవొమ్మంగి గ్రామానికి చెందిన సోమిరెడ్డి గౌరమ్మ (55)సం.వీరందరికి తీవ్రగాయాలు కాగా రాజమండ్రి, నర్సీపట్నం, ఏలేశ్వరం ఆసుపత్రులకు రిఫర్ చేసినట్లు వైద్యాధికారి తెలిపారన్నారు. డ్రైవర్ వేగంగా, నిర్లక్ష్యంగా రావడం వలనే ప్రమాదం జరిగినట్లు ప్రయాణికులు ఫిర్యాదులో పేర్కొన్నారని సిఐ సన్యాసినాయుడు అన్నారు. బస్సును క్రేన్ల సహాయంతో బయటకు తీయడానికి పోలీసులు కృషి చేస్తున్నారు. మండల తహాశీల్దారు కరక వెంకటరమణ పిహెచ్‌సికి వచ్చి ప్రమాద వివరాలు, వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద బాధితులను కొంగర మురళీకృష్ణ, గణజాల తాతారావు, వి.గంగాధర్, దాసరి నాగేశ్వరరావు, తెడ్ల రాంబాబు పలువురు వైద్యసేవలు పొందుతున్నవారిని పరామర్శించారు. కార్యక్రమంలో సిఐ సన్యాసినాయుడు, తహాశీల్ధారుకరక వెంకటరమణ, ఎస్ఐ విజయ్‌కుమార్, ఎఎస్ఐ సురేష్, కానిస్టేబుల్‌లు సురేష్, ప్రసాద్‌రెడ్డి, విఆర్వో నాగేశ్వరరావు, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## 'సాల్వ్ ఫర్ టుమారో' గ్రాండ్ ఫినాలేకి 10 జట్లు

ఆరిలోవ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

శామ్‌సంగ్ ఇండియా తన ఫ్లాగ్‌షిప్ సిఎస్ఆర్ ప్రోగ్రామ్ 2024లో 'సాల్వ్ ఫర్ టుమారో' టాప్ 10 టీమ్‌లను ప్రకటించింది. టాప్ 10 జట్లు ఇప్పుడు గ్రాండ్ ఫినాలేకి చేరుకుంటాయి. అక్కడ వారు తమ ప్రత్యేకమైన ఆలోచనలను శామ్‌సంగ్ నాయకత్వం, ఇతర కీలక పరిశ్రమ నాయకులతో కూడిన గ్రాండ్ జ్యూరీకి అందజేస్తారు. షార్ట్‌లిస్ట్ చేయబడిన జట్లు అస్సాంలోని గోలాఘాట్, కమ్రూప్ రూరల్, రాజస్థాన్‌లోని ఝులావర్, కర్ణాటకలోని ఉడిపి, ఛత్తీస్‌గడ్‌లోని బిలాస్‌పూర్‌తో సహ దేశంలోని కొన్ని మారుమూల ప్రాంతాల నుండి వచ్చాయి. ఈ ఫైనలిస్టులు కఠినమైన ఎంపిక ప్రక్రియలో ఉన్నారు. ఇందులో శామ్‌సంగ్, ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్, ఐఐటి ఢిల్లీకి చెందిన నిపుణులచే మెంటరింగ్ మీటింగ్‌లు ఉన్నాయి. 20 బృందాలకు ప్రోటోటైప్‌లను రూపొందించినందుకు మొత్తం రూ.20వేల గ్రాంట్‌లతో రివార్డ్ చేయబడింది. అదనంగా పాఠశాల ట్రాక్ టీమ్‌లు గెలాక్సీ ట్యాబ్‌లను అందుకున్నాయి, షార్ట్ లిస్ట్ చేసిన యూత్ ట్రాక్ టీమ్‌లకు సరికొత్త శామ్‌సంగ్ గాలక్సీ ల్యాప్‌టాప్‌లు అందించబడ్డాయి. టీమ్‌లు విద్యార్థులకు మార్గదర్శకత్వం, నిపుణుల సెషన్‌లు, ఎక్స్‌పోజర్‌ను అందించడానికి రూపొందించిన 'ఇన్నోవేషన్ వాక్'లో కూడా పాల్గొన్నాయి.

## క్యాన్సర్ నియంత్రణకు చైతన్య స్రవంతి సేవలు ప్రశంసనీయం : ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త



మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ నియంత్రణకు చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న కృషి ప్రశంసనీయమని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఏవీఎన్ కాలేజీ ఎదురు 37వ వార్డు సచివాలయం చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆదివారం నిర్వహించిన ది హ్యూమన్ పాపిలోమా వైరస్ నియంత్రణ క్యాన్సర్ వ్యాక్సిన్ బూస్టర్ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన క్యాన్సర్ వ్యాధి నివారణకు సంస్థ ముందుకు రావడం ముదావహమని అన్నారు.సంస్థ అధ్యక్షురాలు డా.షిరీన్‌రహమాన్ ను అబినందించి శాలువాతో సత్కరించారు. ముఖ్యంగా 9నుంచి14ఏళ్ల బాలికలకు ఈ వ్యాక్సిన్ వేయడం వల్ల వారికి పెద్ద వయస్సు వచ్చాక క్యాన్సర్ బారి నుంచి బయట పడే అవకాశాలు ఉంటాయన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల్లో హెచ్పీ వైరస్‌ను నియంత్రించేందుకు ఈఏడాది ఫిబ్రవరి 16న మొదటి డోస్ వేసామని చెప్పారు. 9నుంచి 14ఏళ్ల లోపు బాలికలకు రెండుసార్లు ఆపై వయసు గల వారికి మూడుసార్లు వ్యాక్సిన్ వేయాల్సి ఉందని ముఖ్యంగా స్వచ్ఛంధ సేవా సంస్థలు ఈ వ్యాక్సిన్ వేసేందుకు ముందుకు వస్తున్నాప్పటికి ప్రజారోగ్యం దృష్ట్యా ప్రభుత్వం కూడా వ్యాక్సిన్ వేసుందుకు ఒక కార్యాచరణను రూపొందించాలని ఇందుకు ఎమ్మెల్యే సహకరించాలని కోరారు. ఇప్పటికే తాము అనేక అవగాహన శిబిరాలు ఏర్పాటు చేశామని అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న దక్షిణ నియోజకవర్గంలోని సెల్ఫ్ గ్రూపులకు చెందిన మహిళలు గ్రూపులకు చెందిన మహిళల ప్లిలకు కోసం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. కేజీహెచ్ రేడియేషన్ ఆంకాలజీ విభాగాధిపతి డా.పాండురంగ కుమారి మాట్లాడుతూ ఈ ఏడాది ఫిబ్రవరి 4న క్యాన్సర్ డే సందర్భంగా గర్భశాయ క్యాన్సర్ నియంత్రణ హెచ్పీవీ నిరోధక వ్యాక్సిన్ వేసేందుకు డా.రహామాన్ ముందుకొచ్చారు. ఈకార్యక్రమంలో సీరం ఇనిసిట్యూట్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఏరియా బిజినెస్ మేనేజర్ బిరాం రతన్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మన్యం వైద్యుడు

### విజయవాడ వరద భాధిత కుటుంబాలకు చేయూత - రూ॥9లక్షలతో 500కుటుంబాలకు చిరుసహాయం



చింతూరు సెప్టెంబర్ 7 ప్రభాతవార్త

మన్యం ప్రజల ఆప్తమిత్రుడు,ఆపదలో పెలిస్తె పలికే మహానుభావుడు. ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల ఖాన్ విజయవాడ వరద భాధిత కుటుం బాలకు వితరణ అందజేసి మానవత్వం చాటుకున్నాడు. తన జెకె చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వరద బాధితులకు అండగా నిలబడ్డారు. బుడమేరు ధాటికి కాకావికలమైన విజయవాడ వాసుల పరిస్థితిని ప్రసారా మాధ్యమాల్లో వీక్షించిన ఆయన చెలించిపోయారు. తనవంతు సహాయంగా రూ॥9లక్షల రూపాయలు వెచ్చించి 500 కుటుంబాలకు సరిపోను నిత్యవసర సరుకుల కిట్స్ చింతూరులోని తన దవాఖానలోనే తయారుచేయించారు. వ్యానుల్లో లోడ్ చేయించుకోని శనివారం విజయవాడలోని ముంపు బాధిత కాలనీలకు వెళ్ళిన ఆయన తన వంతు సహాయంగా అక్కడి భాధిత కుటుంబాలకు కిట్లు అందజేసి మానవత్వం చాటుకున్నారు. విజయవాడలోని సింగ్‌నగర్ షాదిఖానా వీధిలో 200కుటుంబాలకు, దాబాకొట్టు సెంటర్‌లో 100 కుటుంబాలకు, బాంబే కాలనీలో మరో వంద కుటుంబాలకు. సుందరయ్య నగర్‌లో 100 కుటుంబాలకు కిట్లను పంపిణి చేశారు. ఈ కిట్‌లో 5కేజిల బియ్యం, చింతపండు, ఉప్పు, కారం, మంచినూనెప్యాకెట్, బంగాళ దుంపలు, కూరగాయాలతో కలిపి కిట్లు సిద్దం చేశారు.జమాల్‌ఖాన్‌తో పాటు సుభాని, భాషా, నాగుల్‌మీరా, తెలుగుదేశం నాయకులు ఎడవెల్లి భాస్కర్, ఉమామహేశ్వరరావు, సూఫి, భాషా, రసూల్, ముత్యాల రామారావు, వాళ్ళ రంగారెడ్డి, కనితి మధు, సర్ఫరాజ్, మూత్యాల శ్రీరామ్, ఇమ్రాన్‌ఖాన్, షాజహాన్, రియాజ్,జావెద్ ఉన్నారు.

## కూనవరం మండలంలో గ్రామగ్రామాన గణనాథుని విగ్రహ ప్రతిష్టలు



కూనవరం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త:

కూనవరం మండలంలో వినాయక చవితి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన మండపాలను ఏర్పాటు చేసి గణనాథుని విగ్రహాలను ప్రతిష్టించి పూజా కార్య క్రమాలను నిర్వహిస్తున్నారు. స్థానికంగా గిన్నెల బజారు, రామాలయం సెంటర్, చిన్న స్కూల్ సెంటర్, హైస్కూల్ సెం టర్, టేకులబోరు తదితర చోట్ల వినాయక విగ్రహాలను ప్రతిష్టి ంచడం జరిగింది. భాతువర, పల్లూరు, కొండాయిగూడెం, కోండ్రాజుపేట, తదితర గ్రామాలలో విగ్రహ ప్రతిష్టలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక చిన్న స్కూల్ సెంటర్ నందు ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణనాథుని నిమజ్జనం జరిగే వరకు మండపాల వద్ద నిత్య పూజలు, భక్తి గీతాలు, భజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## భారీ వర్షాలకు అల్లూరి జిల్లా అతలాకుతలం

### ఏజెన్సీలో తెగిపడిన వంతెన, ధ్వంసం అయిన రోడ్లు - నీటమునిగిన వరిపంట పొలాలు - జిల్లా ఏజెన్సీ ఘాట్ రోడ్లలో వాహనాలురాకపోకలు నిషేదం



పాడేరు, సెప్టెంబర్8, ప్రభాతవార్త:

అల్లూరిసీతారామరాజు జిల్లా ఏజెన్సీలో శనివారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకటు, ఏజెన్సీలో ఉన్న ప్రధాన గెడ్డలు ప్రమాదకరంగా పొంగి ప్రవహించడంతో ఏజెన్సీలో పలు చోట్ల రోడ్డు,వంతెనలు కొట్టుకుపోయి గిరిజన గ్రామాలకు రాకపోకలు స్థంభించుకుపోయాయి. భారీ వర్షాలు కారణంగా గిరిన రైతులు వేసిన వరిపంట పొలాల్లో వర్షపు నీరు ప్రవహిస్తూ కొన్ని చోట్ల కొట్టుకు పోతున్నాయి. ఇదే భారీవర్షం కొనసాగితే ఏజెన్సీలో వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని గిరిజనరైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడి శ్రమతో వరి నాట్లు వేసుకున్నామని అయితే ఈ భారీ వర్షాలతో పంట నష్టం వాటిల్లితే మా శ్రమ అంతా వృధా అవుతూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడతామని గిరిజన రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. వేసిన వరి పంట పై నుంచి వరద నీరు ప్రవహించడంతో తమ తమ వరి పంట పొలాలు ఆనవాలు లేకుండా ఉన్నాయని రైతులు చెబుతున్నారు. పాడేరు ఘాట్, అరకు ఘాట్, చింతపల్లి ఘాట్, కొయ్యూరు ఘాట్, అనంతగిరి ఘాట్, రంపచోడవరం, మారెడిమిల్లి, చింతూరు ఘాట్ రోడ్‌లలో వాహనాలు రాకపోకలను జిల్లాకలెక్టర్ దినేష్‌కుమార్ నిషేదిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ప్రస్తుతం భారీ వర్షాలతో ఘాట్ రోడ్‌లలోచెట్టు కొమ్మలు, బండరాళ్లు, కొండచరియలు విరిగి పడే ప్రమాదం ఉండటంతో అధికారులు అప్రమత్తంగా ఉంటూ వాహనాలను రాకపోకలు ఘాట్ మార్గాల్లో నిలిపివేసారు. కొన్ని ఘాట్ రోడ్‌లలో కొండలపై నుంచి వరద నీరు కొట్టుకు వస్తూ రోడ్లను ముంచెత్తిపున్నాయి. ఏజెన్సీలో గెడ్డలు. వాగులు పొంగి ప్రవహిస్తూ ప్రమాదకరంగా ఉన్నాయి. జికెవీధి మండలంలో వంతెన అందరూ చూస్తుండగానే నీటి ప్రవాహానికి కొట్టుకు పోయింది. దీంతో దాదాపు ముప్పై గిరిజన గ్రామాలకు రాకపోకలు తెలిపోయాయి.అలాగే వరిపంట పొలాలన్నీ నీటమునిగాయి. రోడ్లన్నీ జలమయంగా మారాయి. భారీ వర్షం కారణంగా ఆదివారం అంతా జనజీవనం స్థంభించుకుపో యింది. ఇదే వర్షం కొనసాగితే గిరిజన ప్రాంతంలో అపారమైన పంట నష్టంతో పాటు రోడ్లు తీవ్రంగా నష్టవాటిల్లనుంది. భారీ తుఫాన్ కారణంగా జిల్లాలో 21 ఇళ్లు ద్వంసం అయినట్టు అధికారులకు వచ్చిన సమాచారం బట్టీ తెలుస్తోంది.


**అల్లూరి జిల్లాలో కురిన వర్షపాతం నమోదు వివరాలు:-**

ముంచంగిపుట్టు మండలంలో 72.6 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు కాగా,పెదబయిలు మండలం లో 46.2 మిల్లీమీటర్లు,డుంబ్రిగుడ మండలంలో 35.4 మిల్లీమీటర్లు,అరకవేలీ మండలంలో22.4 మిల్లీమీటర్లు, అనంతగిరి మండలంలో 13.8 మిల్లీమీటర్లు,హుకుంపేట మండలంలో 33.2 మిల్లీమీట ర్లు,పాడేరు మండలంలో 33.4 మిల్లీమీటర్లు,జి.మాడుగుల మండలంలో20.2 మిల్లీమీటర్లు,చింతపల్లి మండలంలో 47,4 మిల్లీమీటర్లు,జికెవీధి మండలంలో 35,7 మిల్లీ మీటర్లు,కొయ్యూరు మండలంలో 20.2 మిల్లీ మీటర్లు, మారెడిమిల్లి మండలంలో 38.6 మిల్లీమీటర్లు,దేవీపట్నం మండలంలో 27.6 మిల్లీమీటర్లు,వై.రామవరం మండలంలో 74.2 మిల్లీమీటర్లు,అడ్డతీగల మండలంలో 69.4 మిల్లీమీట ర్లు,రాజవొమ్మంగి మండలంలో 53.0మిల్లీమీటర్లు,గంగవరం మండలంలో 68.2 మిల్లీమీటర్లు, రంప చోడవరం మండలంలో 32.4 మిల్లీమీటర్లు,ఎటపాక మండలంలో 15.2,కూనవరం మండలంలో 13. 4,చింతూరు మండలంలో 7.6 మిల్లీమీటర్లు,విఆర్‌పురం మండలంలో 7.6మిల్లీ మీటర్లు నమోదు కాగా అల్లూరి జిల్లా వ్యాప్తంగా 35.90మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదుఅయినట్టు అధికారులు పేర్కొన్నారు.

## ఏపీసీసీ నూతన కమిటీలకు ఆమోదం తెలిపిన ఏఐసీసీ

విశాఖపట్నం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

ఏపీసీసీ నూతన కమిటీలకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. 25 జిల్లాలలో డీసీపీలు, 13 మంది వైస్ ప్రెసిడెంట్లు, 37 మంది జనరల్ సెక్రటరీలు, 10 మంది సిటీ ప్రెసిడెంట్లను ఏఐసీసీ ప్రకటించింది, ఈ క్రమంలో విశాఖపట్నం అధ్యక్షులుగా వెంకట వర్మరాజు, విజయనగరం అధ్యక్షులుగా మరిపి విద్యాసా గర్, అనకాపల్లి అధ్యక్షులుగా మీసాల సబ్బన్న, మన్యం అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులుగా సాతాక బుల్లిబాబు తదితరులను ప్రకటించారు.



## ఈస్ట్ షిర్డిబాబా ఆలయంలో వినాయక ఉత్సవాలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా ఈస్ట్ షిర్డిసాయిబాబా ఆలయంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. చవితి ఉత్సవాలు 5 రోజుల పాటు నిర్వహిస్తూన్నాట్లు ఆలయ సిబ్బంది తెలిపారు. వినాయక స్వామి ఆశీసులతో లోకంఅంతా సంతోషముతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

చిన్నవాల్తేరు ఆర్.కె అపార్టుమెంట్‌లో వినాయక ఉత్సవాలు ఐష్కు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలకు అపార్డుమెంట్ నివాసులు ఆనందోత్సవాలతో నిర్వహిస్తున్నారు.
విశాఖపట్నం, ప్రభాతవార్త



## హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు ప్రయాణించే వారికి గుడ్‌న్యూస్

### కొత్తగా మరో 7విమాన సర్వీసులను ప్రారంభించిన ఇండిగో ఎయిర్‌లైన్స్ - రెండు నగరాల నుంచి మొత్తం 11కొత్త విమాన సర్వీసులు ప్రారంభం - దీంతో హైదరాబాద్ దేశీయ విమాన కనెక్టివిటీ మెరుగుపడిందని సంస్థ వెల్లడి

విశాఖపట్నం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త




హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిరపోర్టు నుంచి ప్రారంభించనున్న కొత్త సర్వీసులు అయోధ్యతో పాటు రాజ్‌కోట్, అగర్తలా, జమ్ము, ఆగ్రా, కాన్పూర్, ప్రయాగ్‌రాజ్ నగరాలకు నడపనున్నారు. ఇందులో సెప్టెంబర్ 29న ఆ యోధ్యకు కొత్త సర్వీస్‌ను ప్రారంభించనున్నట్లు సంస్థ తెలిపింది. ఈ సర్వీస్ సోమవారంతో పాటు మంగళ శుక్ర, ఆదివారాల్లో మొత్తంగావారినికి నాలుగు సార్లు నడపనున్నట్లు పేర్కొంది.హైదరాబాద్ నుంచి యూపీలోని 3ప్రధాన నగరాలకు ఇండిగో కొత్త సర్వీసులు నడపనుంది. వారంలో బుధ గురు శనివారాలు ఆగ్రా ప్రయోగ్ రాజ్‌లకు డైరెక్ట్ సర్వీసులు నడపనున్నట్లు ఇండిగో ప్రకటించింది. ఈమూడు సర్వీసులను సెప్టెంబర్ 28నుంచి ప్రారంభించున్నారు. మరోవైపు కాన్పూర్ సర్వీస్‌ను సెప్టెంబర్ 27న ప్రారంభించ నున్నారు. ఈసర్వీసు సోమ, బుధ, శుక్ర శనివారాలు నడపనున్నట్లు అధికారులు ప్రకటించారు. హైదరా బాద్ నుంచి రాజ్‌కోట్‌కు సెప్టెంబర్ 16నుంచి అగర్తలాకు సెప్టెంబర్ 23నుంచి కొత్త సర్వీసులు ప్రారం భించనున్నారు. సోమ, బుధ శుక్ర, ఆదివారాల్లో నడుపనున్నారు. జమ్మూకు నూతన సర్వీసును మంగళ, గురు, శనివారాలు నడుపనున్నట్లు ఇండిగో ఎయిర్ లైన్స్ సంస్థ వెల్లడించింది. ఇదిలా వుంటే విశాఖ నుంచి కొత్తగా 4విమానా సర్వీసులను నడుపుతున్నట్లు సంస్థ తెలిపింది. సెప్టెంబర్‌లో ఒక సర్వీసు అక్టోబర్ మరో 3సర్వీసులు ప్రారంభించనున్నట్లు పేర్కొంది. సెప్టెంబర్ 21వ తేదీన ఉదయం 9గంటల కు విశాఖ నుంచి హైదరాబాద్‌కు కొత్త సర్వీసు ప్రారంభించనున్నట్లు తెలిపింది. ఇక అక్టోబర్ 27న విశాఖ నుంచి విజయవాడకు కొత్త సర్వీస్ ప్రారంభించనున్నారు. మరోవైపు విశాఖ నుంచి అహ్మదాబాద్‌కు వెళ్లే కొత్త సర్వీసును కూడా అక్టోబర్‌లోనే ప్రారంభించనున్నారు. ఈకొత్త సర్వీసులు విశాఖనుంచి ప్రతిరోజూ ఉదయం 9.15గంటలకు బయలుదేరనున్నట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

## సంగివలస బ్రిడ్జి కింద వర్షపు నీటి సమస్యకు పరిష్కారం



భీమిలి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

వర్షా కాలంలో జాతీయ రహదారిపై ఉన్న సంగివలస బ్రిడ్జి కింద నిలిచిపోతున్న వర్షపు నీటి వల్ల ప్రజలు ఎదు ర్కొంటున్నా సమస్యను పరిష్కరిస్తామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు వర్షం వచ్చిన ప్రతిసారి బ్రిడ్జి కింద రెండు వైపులా అడుగున్నర, రెండు అడుగుల ఎత్తున నీరు నిలిచిపోతుందని ఆయన తెలిపా రు. దీనివల్ల వాహన చోదకులతోపాటు పాదాచారులు ఎదుర్కొంటున్న సమస్యను స్వయంగా పరిశీలించారు. కొందరు స్థానికులతో మాట్లాడారు. సాధ్యమైనంత త్వరగా హేవే ఆధారిటీ, ఇరిగేషన్ జీవీఎంసీ తదితర విభాగాల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కారం చూపించాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు సూచించారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్‌కు సిఎం రమేష్ కుటుంబ సభ్యుల విరాళం

7వ పేజీ తరువాయి..

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కోటి రూపాయల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రమేష్ కుటుంబానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. దాతృత్వం ప్రదర్శించడంలో తనకు తానే సాటిగా నిరూపించుకునే సీఎం రమేష్ వ్యక్తిత్వంలానే తండ్రికి తగ్గ తనయుడు అంటూ సీఎం రిత్విక్ పై ప్రశంసలు కురిపంచారు. ఈసందర్భంగా ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ ఇటీవల ఏపీలో కురిసిన భారీ వర్షాల వలన విజయవాడలో జరిగిన వరద బీభత్సం నన్ను ఎంతగానో కలిచివేసిందన్నారు వరదలతో ప్రజలకు అంతులేని కష్టం అపార నష్టం వాటిల్లిన నేపథ్యంలో వరద బాధితులను ఆదుకునేందుకు వారికి అండగా నిలుస్తున్న ప్రభుత్వానికి చేయూతగా ఉండేందుకు ఈరోజు మా సోదరుడు సీఎం రాజేష్, కుమారుడు రిత్విక్ చేతుల మీదుగా రాష్ట్ర ముఖ్యమంత్రికి విరాళాన్ని అందజేయడం జరిగింది. అదేవిధంగా విజయవాడకు విరాళాలు అందజేస్తున్న పారిశ్రామికవేత్తలకు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రజలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## కూలిన హైస్కూల్ ప్రహరీ పరిశీలన

ఆనందపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కూలిన ఆనందపురం హైస్కూల్ ప్రహరీ గోడను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం పరిశీలించారు. వర్షాలకు పాత నిర్మాణాల విసయంలో అప్రమ త్తంగా ఉండాలని అధికారులనున సూచించారు. ముందు జాగ్రత్తతో ఆస్తి నష్టాన్ని నివారంచవచ్చున్నారు. మరింత నష్టం వాట్లిలకుండా చర్యలు తీసుకోవాలని ప్రహరీ కూలడం వల్ల దెబ్బతిన్న రెండు బైక్‌లు, ఒక రిక్షాకు నష్టపరిహారం వచ్చేలా చూడాలని ఎమ్మార్వో శ్యాంప్రసాద్ ఆదేశించారు.

## బ్రాండిగ్స్ 131వ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహణ

అచ్యుతాపురం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్యసంరక్షలన కార్యక్రమం ద్వారా ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరానికి 600మంది హాజరు కాగా 360మందికి కంటిచూపు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఉచిత కంటి వైద్య శిబిరంలో 245కి ఉచిత అద్దాలను అందించి, 107మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 38మందికి కేటారాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు. వచ్చినవారికి మజ్జిగ, పలహారాలు భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈసందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్టనర్ దొరస్వామి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం అని అన్నారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సుడిగాలి పర్యటన

విశాఖపట్నం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా వుండాలని తగు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో వుండి ప్రజలకు అవసరమైన వారికి సహాయ సహకా రాలు అందించాలని దక్షిణ నియోజకవర్గం కూటమి శ్రేణులకు తెలిపారు. ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు వున్న తమ దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే తెలిపారు. జలారిపేట నోవోటల్ మార్గం లో వర్షపు నీరు నిలిచిపోతున్న విషయాన్ని అధికారులకు తెలిపి వెంటనే తగు చర్యలు తీసుకోవలని ఆదేశించారు. నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## కొత్త ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

విశాఖపట్నం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆకాంక్షించారు. వినాయకచవితి సందర్భంగా సంపత్ వినాయగర్ స్వామిని దర్శించుకున్నారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేసిన విజయవాడ వరదల కల్లోలం నుంచి ప్రజలు సాధారణ స్థితికి రావాలని స్వామివారిని ప్రార్థించా రు. అక్కడి పరిస్థితులను చక్కదిద్దడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వారంరోజులుగా అన్నీ తానై మమేమకవుతున్నారని పేర్కొన్నారు. సంపత్ వినాయగర్ ఆలయం విశాఖవాసులకు సెంటి మెంట్ అని ఏ పండుగ అయినా ఇక్కడి తొలిపూజలు చేయడం అనవాయితీ అన్నారు. పోటీ చేసిన ఆరు ఎన్నికల్లో నామినేషన్ పోలింగ్, కౌంటింగ్ రోజుల్లో స్వామివారిని క్రమం తప్పకుండా దర్శించుకు న్నానని వరుస విజయాలకు స్వామి వారి ఆశీస్సులు అనుగ్రహం కారణమని నమ్ముతానని తెలిపారు. 9రోజులు వినాయక చవితి వేడుకలు ఘనంగా జరగాలన్నారు. అంతకుముందు సంపత్ వినాయగర్ స్వామికి గంటా శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే జికె ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీలమ్మ వేపచెట్టు దగ్గర ఏర్పాటు చేసిన వినాయకుడు విగ్రహాన్ని దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శిరీష,జాస్తి శ్రీకాంత్,కార్పొరేటర్ భీశెట్టి వసంతలక్ష్మి పాల్గొన్నారు.

## శ్రీ సంపత్ వినాయగర్ ఆలయంలో ఘనంగా ఉత్సవాలు

7వ పేజీ తరువాయి..

సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకూ నాదస్వర కచేరి అనంతరం 5 గంటల నుండి 6.30 గంటల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు, 6.30 గంటల నుండి 8గంటల ఆధ్యాత్మిక ప్రసంగములు జరిగాయి. 5.30 గంటలకు సంపత్ వినాయగర్ స్వామివారు బాలగణపతి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామివారిని భక్తులు దర్శించుకొన్నారు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఫౌండర్ అండ్ ఫ్యామిలీ మెంబర్ టి.ఆర్.చోళన్, ఆలయ మేనేజర్ గోవింద్, ప్రసాద్, తదితరులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## గోపాలపట్నంలో పొంచి ఉన్న ప్రమాదం

గోపాలపట్నం, సెప్టెంబరు 8, ప్రభాతవార్తః

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు స్థానిక లక్ష్మీనగర్ ఆనుకుని వున్న రామకృష్టానగర్ ప్రాంతంలో కొండ చరియలు ఆదివారం మధ్యాహ్నం సమయంలో ఒక్కసారిగా విరిగిపడ్డాయి. భారీగా మట్టి పెళ్ళలు జారిపోవడంతో స్థానికులు బెంబేలెత్తిపోయారు. దిగువ ప్రాంతంలో నివసిస్తున్న వారు పరుగులు పెట్టారు. శనివారం రాత్రి నుంచి నిరంతరంగా కురుస్తున్న వర్షాల ప్రభావం కొండవాలు ప్రాంతాల మీద పూర్తిగా పడింది. కనీసం నిమిషాల వ్యవధి కూడా ఇవ్వకుండా కురుస్తున్న వర్షాలకు స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఇక్కడి ప్రధాన రహదారిని ఆనుకుని వున్న ఒక ఎలక్ట్రానిక్ షాపు వెనుక భాగంలోని రామకృష్టానగర్‌లో సుమారు 50 అడుగుల మేరకు మట్టి పెళ్ళలు విరిగిపడ్డాయి. ఇదే ప్రదేశాన్ని ఆనుకుని వున్న రహదారిలో సగభాగం కూడా కూలిపోయింది. కాగా కేవలం అయిదు అడుగుల దూరంలో వున్న దాదాపు అయిదు పక్కా భవనాలు ప్రమాదం అంచునకు చేరుకున్నాయి. వర్షాపాతం ఇలాగే కొనసాగితే భారీ ప్రమాదం చోటుచేసుకునేందుకు అవకాశముంది. కింద భాగాన వున్న కొండవాలు మట్టి పెళ్ళలు జారిపోతే కాంక్రీట్ భవనాలు కూలిపోయే ప్రమాదముంది. ఇదే జరిగితే భారీ నష్టం సంభవించే పరిస్థితులు తలెత్తాయి.

**- సమీక్షిస్తున్న స్థానిక ఎమ్మెలే గణబాబు**

విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యుడు పి.గణబాబు హుటాహుటిన సంబంధిత ప్రదేశానికి చేరుకున్నారు. ప్రమాదం అంచున వున్న భవనాలలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. జివిఎంసి, విద్యుత్ తదితర వివిధ విభాగాల అధికారులను రప్పించి వారికి ఆదేశాలు జారీ చేసారు. ముఖ్యంగా దిగువ భాగాన వున్న వారిని కూడా అప్రమత్తం చేసారు. వర్షం తగ్గి ప్రస్తుత పరిస్థితి అదుపులోకి వస్తే వెంటనే యుద్ధ ప్రాతిపదికన రిటర్నింగ్ వాల్ నిర్మించేందుకు గల అవకాశాలను పరిశీలించి ఆ మేరకు చర్యలు చేపడతామని గణబాబు తెలిపారు.

## విడుదల కానున్న ఎంజి విండ్సర్ ఇంటిలిజెంట్ క్రాస్ ఓవర్ యుటిలిటి వాహనం

ఆరిలోవ, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

ఎంజి విండ్సర్ – భారతదేశపు మొదటి ఇంటిలిజెంట్ సి యు వి ఈ నెల 11న విడుదలవుతుందని జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా ప్రకటించింది. ఇంటిలిజెంట్ సి యు వి కి రెండు ప్రపం చాలలోని ఉత్తమత సిడాన్ సౌకర్యం, ఎస్ యు వి విస్తారత రెండూ ఉంటాయి. ఎంజి సియువి ఏరోగ్లైడ్ డిజైన్ గొప్ప కళాపనితనంతో ఆధునిక ఏరోడైరమిక్స్‌ను నిరంతరంగా సమీకృతం చేస్తోంది.

# సిఎంఆర్ఎఫ్‌కు .. సిఎం రమేష్ కుటుంబ సభ్యుల భారీ విరాళం



అనకాపల్లి, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రూ.కోటి చెక్కును సీఎం రమేష్ సోదరుడు సీఎం రాజేష్, ఆయన కుమారుడు సీఎం రిత్విక్ అందజేశారు. ఈ సందర్భంగా సిఎం రమేష్ మాట్లాడుతూ వరద బాధితులకు మనం తోడుగా అండగా ఉన్నామంటూ చేయూత అందించాల్సిన సమయమని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్న దృష్ట్యా అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కుటుంబ సభ్యులు చలించిపోయారు. ఈక్రమంలో వరద బాధితులకు సాయం చేసేందుకు పెద్ద మనసుతో ముందుకు వచ్చి రెండు రోజుల క్రితం కోటి రూపాయలు విరాళం ప్రకటించిన నేపథ్యంలో విజయ వాడలో ఎంపీ సీఎం రమేష్ సోదరుడు సీఎం రాజేష్ , తనయుడు సీఎం రీత్విక్‌తో కలిసి - మిగతా 6లో

# కుండపోత



- విశాఖ నగరంలో దంచికొడుతున్న భారీ వర్షాలు
- జనజీవనం అస్తవ్యస్తం
- భారీ వర్షపాతం నమోదు
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- యంత్రాంగం అప్రమత్తం





6లో



## సంపత్ వినాయగర్ ఆలయంలో
# ఘనంగా వినాయక ఉత్సవాలు

- బాల గణపతిగా స్వామివారు దర్శనం

విశాఖపట్నం, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త

వినాయకచవితి నవరాత్రి మహోత్సవములు సందర్భంగా శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయంలో దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం వినాయక చవితి సందర్భంగా స్వామివారు సంపత్ వినాయకస్వామిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. చవితి నాడు స్వామివారిని దర్శించుకొనేందుకు భక్తులు బారులు తీరారు. ఎవరికీ ఎటువంటి అసౌకర్యం కలగ కుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు.ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణా ధికారిణి కె.శిరీష దగ్గరుండి పర్యవేక్షించారు. వర్షంలో కూడా స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఆదివారం వేకువజాము 4 గంటల నుంచి 6 గంటల వరకూ స్వామివారికి గణపతి హోమం అనంతరం 11 గంటల వరకూ ఉభయదాతలచే ప్రత్యేక అభిషేకములతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. 5.30 గంటల నుంచి 11 వరకు సాధారణ భక్తులకు సర్వదర్శనము అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి నారాయణ సేవ, - మిగతా 6లో



విశాఖపట్నం డిసిసి అధ్యక్షుడిగా అద్దాల వెంకటవర్మ రాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పిసిసి చీఫ్ షర్మిలను మర్యాదపూర్వకంగా కలిశారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త

## ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ..
# సుడిగాలి పర్యటన

- భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేస్తున్న నేత



6లో

## అపెరల్ బ్రాండెక్స్ ఆధ్వర్యంలో..
# 131వ ఉచిత కంటి వైద్యశిబిరం



6లో

# ఏపిఈపిడిసిఎల్ అప్రమత్తం

- చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ప్రకటన



విశాఖపట్నం, సెప్టెంబర్ 8, ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి వాయిగుండంగా మారనుందిని ఐఎండి వెల్లడించింది. దీని ప్రభావంతో కోస్తా జిల్లాల్లో నేటి వరకు భారీ వర్షాలు కురుస్తాయిని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఎటువంటి పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ సంస్థ పరిధిలోని 11జిల్లాల అధికారులను అప్రమత్తం చేసారు. వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా సేవలందించేందుకు అవసరమగు అన్ని పరికరాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని సూపరెంటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లను సీఎండీ ఆదేశించారు. విద్యుత్ అంతరాయాలకు సంబంధించిన సమాచారాన్ని వినియోగదారులకు టోల్‌ఫ్రీ నంబర్ 1912కు తెలియజేసి పరిష్కారం పొందవచ్చని సూచించారు.

# నేడు ఉమ్మడి జిల్లాల్లో పాఠశాలలకు సెలవు

- ఉత్తర్వులు జారీ చేసిన ఆయా జిల్లాల కలెక్టర్లు

వార్తలు లోపలి పేజీల్లో

# పొంచి ఉన్న ప్రమాదం

- గోపాలపట్నంలో విరిగిపడుతున్న కొండచరియలు
- వర్షం కొనసాగితే కూలిపోనున్న భవనాలు
- దూరప్రాంతాలకు నివాసితుల తరలింపు
- పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్న ఎమ్మెల్యే గణబాబు



6లో



6లో

## కొత్త ప్రభుత్వం.. అన్నిరంగాల్లో
# అభివృద్ధి చెందాలి

- సంపత్ వినాయకున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే గంటా

# లోయలోకి ఆర్టీసీ బస్సు

- రాజవొమ్మంగి మండలం బోర్నగూడెం వద్ద ప్రమాదం
- 16 మందికి గాయాలు .. జెడ్డంగి పిహెచ్‌సిలో వైద్యం
- ప్రమాద ప్రాంతంలో టిడిపి నేతలు స్పందించి సహాయ సహకారాలు




6లో







వార్త దినపత్రిక ప్రచురించిన వినాయక వ్రతకల్ప పుస్తకాలను ఆవిష్కరిస్తున్న సంపత్ వినాయక ఆలయ ప్రధానార్చకులు మోహన్ స్వామి, ఈవో కె.శిరీష, తదితరులు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు వార్త సిబ్బంది పుస్తకాలను అందజేశారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త



## పట్టాభిషేక గణపతిగా ప్రిన్స్ యూత్ కమిటీ విఘ్నేశ్వరుడు

**ప్రిన్స్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో కొలువు దీరిన 21 అడుగుల లంబోదరుడు**



మాధవధార, సెప్టెంబర్, 08,ప్రభాతవార్త

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా స్థానిక మాధవధార,సీతన్న గార్డెన్స్ వద్ద గల కనకమహాలక్ష్మి ఆలయం వద్ద ప్రిన్స్ యూత్ కమిటీ వారి ఆధ్వర్యంలో పట్టాభిషేక గణపతిగా 21 అడుగుల విఘ్నేశ్వరుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసారు.వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా తెల్లవారి జాము నుండే విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి వినాయకుని ప్రతిష్ఠ చేసారు.ఈ సందర్భంగా ప్రిన్స్ యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగానే ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు గ్రామస్తుల సహకారంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని గణపతి ఆరాధన ద్వారా మంచి బుద్ది కలిగి, మనిషి ప్రయాణం మోక్షం దిశగా సాగుతుంది. గణపతి అనుగ్రహం కూడా తోడైతే మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం అని దుఃఖం,అజ్ఞానం,దారిద్ర్యం వంటి బాధలు ప్రగతికి అడ్డంకులు వాటినే విఘ్నాలు అంటారు. అలాంటి విఘ్నాలను పోగొట్టి విజయాలు ప్రసాదించే దైవం విఘ్నేశ్వరుడు అని ఈ ఏడాది పట్టాభిషేక గణపతిగా కొలువు తీర్చడం జరిగిందని వినాయక చవితి పురస్కరించుకొని శనివారం నాడు వినాయక చవితి,ఆదివారం వినాయకుని భజన,సోమవారం నాడు విఘ్నేశ్వరునకి పాలాభిషేకం,బుధవారం నాడు గరిక పూజ,గురువారం నాడు లలిత సహస్ర పారాయణం,శుక్రవారం నాడు కుంకుమ పూజ,శనివారం నాడు వినాయకుని భజన,ఆదివారం నాడు కోలాటం,సోమవారం నాడు దీపారాధన,బుధవారం నాడు లక్ష్మి గణపతి హోమం,గురువారం నాడు మహా అన్నదానం,గురువారం రాత్రి మహావీదం,శనివారం నాడు గణపతి నిమజ్జనం వంటి విశేష కార్యక్రమాలు చేయడం జరుగుతుందని 15రోజులు పాటు విశేష పూజలు జరుగుతాయన్ని కమిటీ సభ్యులు తెలిపారు.పట్టాభిషేక గణపతిగా వినాయకుని రూపం పలువురిని ఆకట్టుకునేలా ఉందని ఈ సందర్భంగా పలువురు భక్తులు తెలిపారు.వినాయక చవితి కావడంతో పెద్ద ఎత్తున్న భక్తులు స్వామిని దర్శించుకొని ప్రసాదాలు స్వీకరించారు.

## చంద్రంపాలెంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన

# 33 అడుగుల పర్యవరణహిత వినాయకుడు

**ఘనంగా ప్రారంభమైన 11రోజుల ఉత్సవాలు**

**ఏర్పాటు చేసిన చోటే నిమజ్జన కార్యక్రమం**

**ప్రత్యేక పూజలు నిర్వహించిన సూపర్ అసాధ్యులు టీమ్**

విశాఖపట్నం,సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



విశాఖ నగరంలోని మధురవాడ,చంద్రంపాలెంలో 33 అడుగుల భారీ పర్యావరణహిత వినాయకుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.. విఘ్నరూప మహాగణపతి నిలువెత్తు విగ్రహం ప్రత్యేకంతో రూపు దిద్దుకుంది.. ఒకవైపు శివపార్వతులు...మరోవైపు కుమారస్వామి విగ్రహాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి..మండపంలో నుంచి విగ్రహాన్ని చూస్తే భక్తులకు వినాయక విగ్రహం పరిపూర్ణంగా కనిపిస్తుంది. కలకత్తా గంగానది నుంచి వినాయక విగ్రహం ఏర్పాటుకు మట్టిని వినియోగించారు.. విగ్రహానికి వాడే రంగులు కూడా ఎటువంటి రసాయనాలు లేని వాటర్ కలర్స్ ని వాడారు.33 అడుగుల భారీ విగ్రహం కోసం 50 అడుగుల ఎత్తు, 30 అడుగుల వెడల్పుతో ప్రత్యేక మండపం నిర్మించారు.హైదరాబాద్ కు చెందిన సుమారు పది మంది కళాకారులు సుమారు 60 రోజులుగా పని చేసి ఈ భారీ వినాయకుడిని తయారు చేశారు..శనివారం అంగరంగ వైభవంగా ఉత్సవాలను ప్రారంభించారు..అందులో భాగంగా సూపర్ అసాధ్యులు టీమ్ సభ్యులు 33 అడుగుల భారీ పర్యావరణహిత వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు..ఈ కార్యక్రమంలో పిళ్లా రాము, పోతిన నాయుడు బాబు, పోతిన లక్ష్మణ్, జగుపిల్లా సూరి రాజు, పోతిన వాసు, పోతిన బుజ్జి, పిళ్లా రమణ, పిళ్లా సత్యనారాయణ, గరే రామారావు, పిళ్లా సూరి పాత్రుడు, పిళ్లా శ్రీ కృష్ణ, జగుపిల్లా నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో భారీ వర్షాలు కారణంగా కొండవాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయండి.

**- జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్**



విశాఖపట్నం,సెప్టెంబర్, 08, ప్రభాతవార్త

విశాఖ నగరంలో భారీ వర్షాలు కురుస్తున్నందున కొండవాలు ,లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు తక్షణమే చేపట్టాలని జీవీఎంసీ ఇంజనీరింగ్, ఉన్నతాధికారులకు విజయవాడ నుండి జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి ఆదివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షలో కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే విశాఖలో 11 సెంటీమీటర్ల వర్షం కురిసిందని, ఇంజనీర్లు ,అధికారులు తక్షణమే వార్డుల నందు, కొండవాలు, లోతట్టు, ముంపు గురైన ప్రాంతాల ను గుర్తించి పర్యటించాలని. కొండవాలు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ వారిని సమీపంలోనున్న సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. రోడ్లపై, వీధుల్లో చెట్లు విరిగిపడే అవకాశాలు ఉన్నందున వాటిని వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని , విద్యుత్ దీపాల మరమ్మతులను వెంటనే చేపట్టాలని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. విజయవాడ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా గంట గంటకు సమీక్ష నిర్వహిస్తానని అధికారులు ఉద్యోగులు ఇంజనీర్లు అందుబాటులో ఉంటూ నగరంలో వర్షాల కారణంగా సహాయక చర్యలో పాల్గొంటూ అందుబాటులో ఉండాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.కొండవాలు లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ప్రమాదం జరిగేంత వరకు వేచి ఉండకుండా జీవీఎంసీ అధికారులు ఏర్పాటుచేసిన సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని ప్రజలకు కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## 10వ తేదీన జీవీఎంసీ సర్వసభ్య సమావేశం రద్దు.

**- జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్.**

విశాఖపట్నం,సెప్టెంబర్, 08, ప్రభాతవార్త

మహా విశాఖ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో సెప్టెంబర్ 10వ తేదీన అనగా మంగళవారం జరుపవలసిన జీవీఎంసీ సర్వసభ్య సమావేశాన్ని రద్దు చేయడమైనదని, తదుపరి నిర్వహణ తేదీని మరలా తెలియజేయబడునని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్,విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారిఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు ,పారిశుద్ధ్య కార్మికులు గత మంగళవారం నుండి నిర్విరామంగా సహాయక చర్యలలో పాల్గొని ప్రజలకు సేవలు అందిస్తున్నారని , మరొక 4,5 రోజులు ఈ సహాయక చర్యలు కొనసాగే అవకాశం ఉన్నందున జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో 10 వ తేదీన జరగనున్న జీవీఎంసీ సర్వసభ్య సమావేశాన్ని రద్దు చేయడమైనదని, తదుపరి నిర్వహణ తేదీని మరలా తెలియచేయబడునని తెలియపరిచారు.

## గణేష్ నిమజ్జనాలకు జీవీఎంసీ ఏర్పాట్లు.

విశాఖపట్నం,సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



వినాయక చవితి పర్వదినం సందర్భంగా నగరంలో గల సముద్ర తీర ప్రాంతాల్లో పలుచోట్ల వినాయక విగ్రహాలను భక్తులు ప్రజలు నిమజ్జనం చేసేందుకు గానూ జీవీఎంసీ కమిషనర్ ఆదేశాల మేరకు నిమజ్జనాలకు తగిన ఏర్పాట్లను చేయడమైనదని జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ , అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.మహా విశాఖ నగర పరిధిలో 1,2,3,4,6,7 జోన్లలో గల నది,సముద్రతీర ప్రాంతాలలో వినాయక నిమజ్జనాల కొరకు సెప్టెంబర్ 7వ తేదీ నుండి 17వ తేదీ వరకు నలుగురు పర్యవేక్షక ఇంజనీర్ల నిరంతర పర్యవేక్షణ తో 13 చోట్ల అనగా భీమిలి బీచ్, మంగమారిపేట బీచ్ , గోస్తని నది పాత వంతెన,చిల్ల పేట చెరువు , జోడుగుళ్లపాలెం బీచ్ ,సాగర్ నగర్ బీచ్ ,IT జంక్షన్ బీచ్ , యారాడ , సరప,పెదజాలారిపేట,నావల్ క్యాంటీన్ బీచ్ పాయింట్ , అప్పికొండ , శారదా ఘాట్ ప్రదేశాల్లో వినాయక నిమజ్జనాలకు సంబంధించి అవసరమగు బెంట్లు , పగోడాలు , వడలర్స్ , మైక్ అనౌన్స్మెంట్ సిస్టమ్స్ , బారికేడింగులు , విద్యుత్ దీపాలంకరణ , జనరేటర్లు, కుర్చీలు , బల్లలు , తాగునీటి సదుపాయం , భక్తులు,ప్రజలు నీటిలో దిగి ప్రమాదాలకు గురికాకుండా నిమజ్జన సౌలభ్యం కొరకు 7 క్రేన్లను, తదితర ఏర్పాట్లను చేయడమైనదని జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ తెలిపారు. నిమజ్జన ప్రాంతాల్లో భక్తులు, ప్రజలు తీసుకొచ్చిన పూజా ద్రవ్యాలను, పత్రి, తదితర అలంకరణ సామాగ్రిని నేరుగా నదుల్లో, సముద్రంలో కలపకుండా జీవీఎంసీ పారిశుద్ధ్య సిబ్బంది వారి నుండి సేకరించి, వాటిని వేరు చేసి ఎప్పటికప్పుడు వాహనాల ద్వారా సమీపంలో ఉన్న గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ లకు పంపించే ఏర్పాట్లను చేయడమైనదని, అలాగే విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు అందించుట కొరకు పారిశుద్ధ్య కార్మికులు జీవీఎంసీ నుండి తరలి వెళ్ళినందున ,నిమజ్జనాల కొరకు విశాఖ నగరంలో ఏర్పాటు చేసిన ప్రదేశాల్లో ప్రస్తుతం ఉన్న పారిశుద్ధ్య కార్మికులతో పాటు అదనంగా 650 మంది పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయడమైనదని అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా నది ,సముద్ర ప్రాంతాల్లో నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేయడం జరిగిందని వారు తెలిపారు. అలాగే నిమజ్జనాలకు వచ్చే భక్తులు, ప్రజలు నదీ ,సముద్ర ప్రాంతాల్లో ప్రమాదాలు గురి కాకుండా జాగ్రత్త వహించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గణేష్ మండపాలు.. నిమజ్జనం ప్రాంతాలను సందర్శించిన పోలీస్ కమిషనర్ శంఖబ్రత

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గణేష్ మండపాలు,నిమజ్జనం జరుగు ప్రాంతాలను పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సందర్శించారు..అందులో భాగముగా కోస్టల్ బ్యాటరీ ఎదురుగా, ఫిషింగ్ హార్బర్, ఆర్. కే బీచ్, జలారిపేట, సాగర నగర్, ఋషి కొండ బీచ్, భీమిలి బీచ్, గోస్తని నది,ఇతర ప్రాంతాలకు వెళ్లి నిమజ్జనం జరుగుతున్న తీరును పర్యవేక్షించారు.భారీ స్థాయిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద భద్రతా ప్రమాణాలను పాటిస్తున్న తీరును, సందర్శకులకు ఇబ్బంది కలుగకుండా నిర్వాహకులు నిబంధనలు పాటిస్తున్న తీరును ఆయా మండపాల పరిసర ప్రాంతాలను సందర్శించి సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీ చేశారు.

## స్కిల్ కాలేజీలో ఘనంగా గణపతి ఉత్సవాలు

అరకులోయ, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



అరకులోయ స్కిల్ కాలేజీ లో శుక్రవారం ఘనంగా గణపతి ఉత్సవాలు జరిగాయి. గణనాథుడికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఎండి రామరత్నం, ప్రిన్సిపల్ కిరణ్ వర్మ మాట్లాడుతూ విద్యార్థులతో వినాయక చవితి వేడుకలు జరుపుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడి ప్రతిమలతో పూజలు చేయాలన్నారు. కాగా వినాయక చవితి సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పలువురికి మట్టి వినాయకుడి ప్రతిమలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో స్కిల్ కాలేజీ అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా వినాయక చవితి వేడుకలు

దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 08, ప్రభాతవార్త

మండలంలోని 18 పంచాయతీల్లో దుంబ్రిగుడ, కించమండ, అరకు, గుంటసీమ, గేదల బంధ,తూ టంగి, సోవ్వా, కోరాయి తదితర గ్రామాల్లో శనివారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో వినాయక మండపాల వద్ద ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ప్రత్యేక ప్రసాదాలను భక్తులు స్వీకరించుకున్నారు. కొన్ని గ్రామాల్లో అన్న సంతర్పణ నిర్వహించారు. ఏది ఏమైనా వినాయక చవితి వేడుకల్లో ఎంతో సందడిగా నెలకొంటుంది.

## పొంగిన సంపంగి గెడ్డ



దుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 08, ప్రభాతవార్త

మండలంలోని భారీ వర్షం కారణంగా సంపంగి గెడ్డ,చాపరాయి గెడ్డ, చంపప ట్టి గెడ్డ లు పొంగి ప్రవహించడంతో ఆ ప్రాంత గిరిజనులు గెడ్డలు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. శనివారం రాత్రి నుంచి ఇచ్చిన భారీ వర్షానికి గడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి. నిత్యవసర సరుకులు కొనేందుకు కూడా అవకాశం లేకుండా ఏడతెరిపివానా లతో ఇబ్బందులు తప్పులేదు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## విశాఖలో భారీ వర్షాలు కారణంగా నగర మేయర్ విస్తృత పర్యటన.

**నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**

**- విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి .**



విశాఖపట్నం,సెప్టెంబర్, 08, ప్రభాతవార్త

విశాఖ నగరంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని, మరో రెండు రోజులు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉందని, జీవీఎంసీ అధికారులు నగరంలో నిరంతరం పర్యటిస్తూ జాగ్రత్త చర్యలను చేపడుతున్నారని, నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విశాఖ నగర మేయర్ పేర్కొన్నారు. ఆదివారం ఆమె జోన్-3,5 లలో ఎర్రిగెడ్డ ను, పెదజాలారిపేట బీచ్ ను, జీవీఎంసీ లో సిఓసి సెంటర్ ను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ పర్యటనలో మేయర్ మాట్లాడుతూ జోన్ -5 జ్ఞానాపురం వద్ద ఎర్రిగెడ్డ లో వ్యర్థాలను పరిశీలించి వెంటనే జెసిబి లతో తొలగించి గెడ్డ పొంగిపొర్లకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అనంతరం జోన్-3 లాసన్స్ బే కాలనీ సమీపంలో పెదజాలారిపేట బీచ్ ను పరిశీలించి బీచ్ లో గణేష్ నిమజ్జనాల వ్యర్థాలను వెంటనే తొలగించాలని, వర్షాలు కారణంగా గణేష్ నిమజ్జనాలు ఏర్పాట్లను మరింత పటిష్టం చేయాలని అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి ని మేయర్ ఆదేశించారు.అనంతరం జీవీఎంసీ సివోసి సెంటర్ ను జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ తో కలిసి సందర్శించి నగరంలో పలు ప్రదేశాలను స్క్రీన్ ల నందు పరిశీలించారు. వర్షాలు కారణంగా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఏడు ఫిర్యాదులు అందగా అందులో మూడు చోట్ల కైలాసపురం, మల్కాపురం ,హనుమంతువాక గిరిప్రదక్షిణ రోడ్డులో కొండ చరియలు విరిగిపడినట్లుగా, పలుచోట్ల కాలువలు బ్లాక్ అయ్యాయని ఫిర్యాదులు అందాయని మేయర్ కు సి ఓ సి సిబ్బంది తెలిపారు. కొండవాలు , లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమీపంలో గుర్తించిన పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేపట్టాలని, కాలువలు పొంగిపొర్లకుండా నిరంతర పర్యవేక్షణ జరపాలని చీఫ్ ఇంజనీర్ కు మేయర్ ఆదేశించారు. నగరంలో అన్ని జోన్లలో 81 పల్లపు ప్రాంతాలను ( లో లైన్ ఏరియాలను ) గుర్తించడమైనదని, రైల్వే క్రాసింగ్ కింద కల్వర్ట వద్ద వ్యర్థాలను నిలిచిపోవడాన్ని గుర్తించి ఆయిల్ ఇంజన్ల సహాయంతో వాటిని తొలగించి తరలించడం జరుగుతుందని, అందరు జోన్ల కమిషనర్లు, ఇంజనీర్లు, ఇతర సిబ్బంది నిరంతర పర్యవేక్షణలో ఉన్నారని, ఆర్ %డ% డి యార్డు ,ఎర్రిగడ్డ ప్రాంతాల్లో అదనంగా జెసిబి మిషన్ల తో వ్యర్థాలను తొలగిస్తున్నామని ప్రధాన ఇంజనీర్ మేయర్ కు వివరించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, నగరంలో శిథిలావస్థలోనున్న భవనాలను ఇప్పటికే గుర్తించి వారికి నోటీసులు కూడా అందజేయడం జరిగిందని, అటువంటి భవనాల్లో ఉన్నవారు వెంటనే సమీపంలోనున్న పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని లేదా సమీపమున సచివాలయం కేంద్రాలలో తెలియపరచాలని మేయర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో జీవీఎంసీ నుండి అధికంగా పారిశుద్ధ కార్మికులు, అధికారులు ఉద్యోగులు గత ఐదు రోజుల నుండి సేవలందిస్తున్నారని, అయినప్పటికీ ప్రస్తుతం ఉన్న సిబ్బందితో వర్షాలకు ప్రజలు ఇబ్బంది కలగకుండా జీవీఎంసీ అన్ని ముందస్తు ఏర్పాట్లను చేసిందని, వర్షాలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జీవీఎంసీ యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టిందని, అధికారులను విధుల్లో నిమగ్నం చేయడం జరిగిందని విజయవాడలో ఉన్న కమిషనర్ తనతో చర్చించారని మేయర్ తెలిపారు. వర్షాలకు ఎవరు కూడా అవసరమైతే తప్ప బయటకు రావద్దని, రోడ్లపై మ్యాన్ హోల్స్ దగ్గరికి వెళ్లొద్దని, మ్యాన్ హోల్స్ మూతలు తీయవద్దని, విద్యుత్ స్తంభాలను తాకవద్దని, వాహనాలను వేగంగా నడపరాదని , చెట్ల కింద ఉండరాదన్నారు. నగరంలో వర్షాలకు ఇబ్బందులకు గురైన కొండ చర్యలు విరిగిపడిన కొండ చర్యలు విరిగిపడిన కాలువలు పొంగిపొర్రున తదితర సమాచారాన్ని వెంటనే జీవీఎంసీ సిఓసి సెంటర్ 1800 4250 0009 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి తెలియపరచాలని మేయర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్లు జె .విజయలక్ష్మి ,ఆర్జీవి కృష్ణ , పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్, సహాయ వైద్యాధికారి బి.ప్రసాద్ రావు, ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు:

పాడేరు, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



మన్యం ఆరాధ్య దేవత పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆలయం వద్ద అన్నదాన సేవలను పాడేరు ఎమ్మెల్యే,కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు మాట్లాడుతూ ప్రస్తుతానికి వారంలో రెండు నుంచి మూడు రోజులపాటు అన్నదానం జరుగుతుందని, దాతల సహకారంతో నిత్యాన్నదానం చేస్తామనీ కోటీ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు బోనంగి రమణ, రాము, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు



## వినాయకుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలి:

**వినాయకునికి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రత్యేక పూజలు:**

పాడేరు, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకునికి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ టీడీపీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరి మీద ఉండాలని సర్వ దేవతలలో ప్రథమ పూజ్యుడైనా గణపతినని సకల జనులకు శుభాలు జరగాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం మాజీ మంత్రి వినాయకుని ప్రతిమను శిరస్సుపై పెట్టుకొని క్యాంప్ కార్యాలయ నుంచి కొంతదూరం వరకూ వెళ్లి గెడ్డలో వినాయకుణ్ణి నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమం దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, టీడీపీ నాయకులు కర్జ అచ్చి బాబు,మహేష్,త్రినాధ్, నరజీ ప్రసాద్, లైకోన్ మురళి,సాగర్, తిరుపతి,రాజేంద్ర, జగదీశ్,తదితరులు పాల్గొన్నారు

## అల్లూరి జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు:

**పాడేరు ఘాట్ లో వాహనాలు రాకపోకలు నిషేధం:**

**ప్రమాదకరంగా పొంగి ప్రవహిస్తున్న వాగులు..గెడ్డలు**

పాడేరు, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా అల్లూరి జిల్లా ఏజెన్సీలో భారీ వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్నాయి.దీంతో అల్లూరి జిల్లా ఏజెన్సీ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు రహదారులు చెరువులను తలపిస్తున్నాయి.ఏజెన్సీలో ఎక్కడా ప్రాణ నష్టం జరగకుండా ఉండేలా జిల్లా యంత్రాంగం అప్రమత్తం అయింది.వాగులు,వంకలు,ప్రధాన గెడ్డలు ప్రమాదకరంగా ప్రవహిస్తూ ఉండటంతో పోలీసు,రెవెన్యూ యంత్రాంగం ప్రజలను ఏళ్ల నుంచి బయటకు రావద్దని పొంగి ప్రవహిస్తున్న వాగులు,గెడ్డలు దాటవద్దను ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.మన్యంలో ఉన్న ప్రధాన ఘాట్ రోడ్డులో చెట్లు,కొండచరియలు విరిగి పడే ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా పాడేరు ఘాట్ రోడ్డులో వాహనాలు రాకపోకలను జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు నిలుపుదల చేసారు.పాడేరు వంతాడపల్లి చెక్ పోస్టు వద్ద వాహనాలను పాడేరు తహాశీల్దార్ త్రినాధనాయుడు,రెవెన్యూ సిబ్బంది,పోలీసులు ఘాట్ లో వాహనాలు రాకపోకలు జరగకుండా చెక్ పోస్టు వద్ద వర్షం లోనే తడుస్తూ వాహనాలను నిలుపుదల చేస్తున్నారు.ప్రజలు భారీ వర్షాలు కారణంగా ఈరోజు,రేపు క్యాంప్ లను వాయిదా వేసుకోవాలని అధికారులకు ప్రజలు సహకరించాలని పాడేరు తహాశీల్దార్ త్రినాధనాయుడు కోరారు.ఇదిలా ఉండగా భారీ వర్షాలకు వరిపంట పొలాల్లోకి వర్షం నీటి తో నిండి పోయి నీరు ప్రవహించడంతో వారి పంటకు జిల్లాలో అపార నష్టం వాటి నుంది.అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీలోని విస్తారంగా కురుస్తున్న వర్షాలు కారణంగా ప్రజలు ఇళ్ల నుండి బయటకు వెళ్లొద్దని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ విజ్ఞప్తి చేస్తూ ప్రకటన విడుదల చేసారు.భారీ వర్షాలకు ప్రజల అప్రమత్తం గా ఉండాలనీ, వాగులు , గెడ్డలు దాటి బయటకు రావద్దని పీ ఓ అభిషేక్ కోరారు.

## నేడు విద్యాసంస్థలకు సెలవు: జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్:

పాడేరు, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



ప్రభాతవార్త: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో విస్తృతంగా కురుస్తున్న వర్షాలు వలన అన్ని యాజమాన్యాల విద్యాసంస్థలకు ఈ నెల 9వ తేదీన సెలవు ప్రకటిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ సంయుక్తంగా ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో ఉన్న కళాశాలలు, ఉన్నత పాఠశాలలు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను మూసివేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. వాగులు గెడ్డలు దాటి బయటకు ప్రాంతాలకు ప్రయాణించవద్దని స్పష్టం చేశారు.

## నల్లగొండలో అగ్నిప్రమాదం పూరిల్లు దగ్ధం

**తక్షణ సాయమందించిన టిడిపి నేత దొరబాబు**

కొయ్యూరు, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



మండలంలోని నల్లగొండ పంచాయతీ, నల్లగొండ గ్రామంలో ఈ శుక్రవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన జంపా లోవరాజు యొక్క పూరీలు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఉన్న వస్తువులు ఇతర సామాగ్రి పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. విషయం తెలుసుకున్న మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు, రూ. 3వేలు తక్షణసాయంగా అందించారు. పార్టీ పెద్దలు ప్రజాప్రతినిధులతో మాట్లాడి ఆ కుటుంబానికి మరింత సాయం అందేలా కృషి చేస్తానని దొరబాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి వజ్రపు వెంకటరమణ, పంచాయతీ పెద్దలు మాజీ సర్పంచ్ జంప లోవరాజు,సిపిఐ మాజీ వైస్ సర్పంచ్ మాదాల సత్తిబాబు,యూనిట్ ఇంచార్జ్ లోత సింహాచలం,పల్లి అప్పారావు,వార్డు నెంబర్ జంపానూకరాజు జంప లక్ష్మణ్,కొండబాబు,వరహాలమ్మ పాల్గొన్నారు.

## విజయవాడలో కొనసాగుతున్న జీవీఎంసీ సహాయక చర్యలు

**- జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్.**



విశాఖపట్నం,సెప్టెంబర్, 08, ప్రభాతవార్త

విజయవాడ వెళ్లిన మహా విశాఖ నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు ,పారిశుద్ధ్య కార్మికులు వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నారని, మరొక నాలుగు రోజులు ఈ సేవలు కొనసాగే అవకాశం ఉందని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదివారం విజయవాడ నుండి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో 64 వార్డులో వరద బాధితుల కొరకు ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై .సత్య కుమార్ సందర్శించి బాధితులకు అందుతున్న వైద్య సేవలు, మందుల సరఫరా వివరాలను అడిగి తెలుసుకున్నారని, ఇబ్బందులకు గురవుతున్న బాధితులను గుర్తించి వారిని వైద్య శిబిరాలకు తరలించి చికిత్సను అందించి మందులను సరఫరా చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ తెలిపారు. అనంతరం రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో 64 వ వార్డులో కండ్రిక, ఎన్ ఎస్ సి బోస్ నగర్, ప్రజాశక్తి నగర్ , మధురానగర్ తదితర ప్రాంతాల్లో అంతర్గత రోడ్ల నందు పర్యటించి నివాసితుల ఇళ్లల్లో కరెంటు ,మంచినీరు, తదితర మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకుని వాటిని గుర్తించి నివాసితులకు అందించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. అనంతరం నీటి ప్రవాహం తగ్గిన పలు ప్రదేశాలలో కాలువలు, ప్రధాన కాలువలలో నీరు పారకుండా కలుగుతున్న అడ్డంకులను కమిషనర్ పరిశీలించారు. కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి అడ్డంకులు కలిగిన ప్రాంతాలను గుర్తించి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజారోగ్య అధికారులు, సిబ్బంది సమన్వయంతో , జీవీఎంసీ సిబ్బంది కలిసి కాలువల్లో అడ్డంకులు తొలగించి నీరు పారేలా విధులు నిర్వహించాలని ,అవసరమైన చోట జెసిబిలను ఉపయోగించే చర్యలను చేపట్టాలని జీవీఎంసీ సహాయ వైద్యాధికారులు డాక్టర్ ఎన్.కిషోర్ ,డాక్టర్ కిరణ్ కుమార్ లకు కమిషనర్ ఆదేశించారు.

## గ్రామ గ్రామాన... వీధి వీధిలో...!

**ఆధ్యాత్మికంగా వినాయక చవితి ప్రత్యేక పూజలు**

కొయ్యూరు, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



వినాయక చవితి సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో, వీధి వీధినా వినాయక విగ్రహ ప్రతిష్టచేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొయ్యూరు గ్రామానికి చెందిన టిడిపి నేత అనిశెట్టి చిరంజీవి 8 విగ్రహాలను పలువురికి వితరణంగా ఇవ్వడమే కాక, శుక్రవారం వినాయక పూజలో పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రమైన రాజేంద్ర పాలెం కొయ్యూరు, కాకరపాడు ఎం. మాకవరం, శరభన్నపాలెం, డౌనూరు, కంటారం, మంప, మర్రివాడ, రేవళ్ళ తదితర అన్ని గ్రామాలలో వినాయక ప్రతిష్ట, వినాయక పూజ కార్యక్రమాలు తో గ్రామాలన్ని ఆధ్యాత్మికతను సంతరించుకున్నాయి. అలాగే పలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో కూడా వినాయక ప్రతిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## మాడగడ లో ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు, బురద

అరకులోయ, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలంలో గత కొద్దిరోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండ పోత వర్షాలు కారణంగా మండలంలోని మాడగడ గ్రామంలో పలు ఇళ్లల్లోకి వర్షపు నీరు, బురద, మట్టి చేరుకుంది. దీంతో గ్రామానికి చెందిన గిరిజనులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జి సివేరి దొన్ను దొర ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు మాడగడ గ్రామానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి, నిత్యా అవసర సరుకులు పంపిణీ చేశారు. వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని, ఏ అవసరం వచ్చిన తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శెట్టి బాబురావు తెలిపారు. సహాయక చర్యలు చేపట్టిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు చందు పాడి, బి బి లక్ష్మి , రాజు పాల్గొన్నారు..

## విశాఖలో మరోసారి దండుపాళ్యం బ్యాచ్ హల్చల్

**రెండు వర్గాలు కత్తులతో రెచ్చిపోయిన వైనం - భయాందోళనలు స్థానిక ప్రజలు**

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



ప్రశాంతమైన ఆ నగరంలో ఇప్పుడు దండుపాళ్యం బ్యాచ్ ఆగడాలు మితిమీరుతున్నాయి. నిత్యం దందాలు, ఘర్షణలు, దాడులతో జనాల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ప్రశాంతతకు మారుపేరైన విశాఖలో ఏ క్షణాన ఏం జరుగుతుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారు.కొన్ని గ్యాంగ్ ల హల్ చల్ తో నగరంలో ప్రశాంతత కరువైంది. ప్రధానంగా కేజీహెచ్,జగదాంబ,వన్ టౌన్ చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన కొందరు బ్యాచ్ గా ఏర్పడి దండుపాళ్యం బ్యాచ్ లుగా హల్ చల్ చేస్తున్నారు. విశాఖ నగరంలోని తాజాగా ఒక వర్గంపై మరో వర్గం కత్తితో దాడికి పాల్పడింది. నడిరోడ్డుపై కత్తులతో దండుపాళ్యం బ్యాచ్‌హల్ చల్ చేయడంతో జనం ఆందోళన చెందారు.మహారాణిపేట పోలీసుల కథనం ప్రకారం చిన భాను, పెద్ద భాను (దండుపాళ్యం బ్యాచ్) అనే ఇద్దరు వ్యక్తులు పాత కక్షలనేపథ్యంలో రౌడీ షీటర్ సుంకరి సతీష్ అనే వ్యక్తిపై తొలుత కత్తిదూశారు. విషయం తెలుసుకున్న సతీష్ వర్గీయులు కూడానిందితులపై తిరగబడ్డారు. దీంతో ఆ ఇద్దరు భానులిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం కేజీహెచ్ కుతరలించారు. రౌడీ షీటర్ సతీష్ కూడా మరో వ్యక్తిపై కత్తులతో ఎటాక్ చేశాడని ఆ ప్రాంత వాసులు చెబుతున్నారు. రౌడీ గ్యాంగ్‌లు మళ్లీ బరి తెగించడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. చిన భాను, పెద్ద భాను కత్తులు తీయబట్టే ఇదిలా జరిగిందని ప్రాథమికంగా తేల్చారు.

## పూర్తి స్థాయిలో మంచి విద్య,, వైద్యం అందించటమే లక్ష్యం గా తనిఖీలు

అరకులోయ, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త




గిరిజన ప్రజలకు మంచి విద్య, వైద్యం అందాలన్న లక్ష్యంతో గిరిజన ప్రాంతంలో నిరంతరం హాస్పిటల్, పాఠశాలల్లో విద్యార్థులకు, ప్రజలకు అందిస్తున్న సేవలను తెలుసుకొనుటకు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మాస్టర్ రేగం మత్స్యలింగం తెలిపారు. ఆదివారం మండలంలోని లోతేరు, గన్నెల పంచాయితీ పరిధిలో గల హాస్పిటల్, పాఠశాలల్లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా పాఠశాలల్లో మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నరో లేదో అన్న కోణంలో స్టాక్ రికార్డులను పరిశీలిస్తూ, హాస్టల్ వార్డెన్ లకు పలు సూచనలు ఇచ్చారు. లోతేరు ఆశ్రమ పాఠశాలలో 140 మంది మాత్రమే పాఠశాలలో చదువుతూ ఉండడంతో విద్యార్థుల సంఖ్య పెరిగేలా అధికారులు కృషి చెయ్యాలని, స్థానిక గ్రామ పంచాయితీ సర్పంచ్, ఎంపీటీసీలు భాగస్వామ్యులు కావాలని వారికి కోరారు. అలాగే పాఠశాల పరిశుభ్రంగా లేకపోవటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం గన్నెల బాలికల ఆశ్రమ పాఠశాలలో సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోతేరు పంచాయితీ సర్పంచ్ శ్రీరాములు, ఎంపీటీసీ నొభో తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ సేవా సామ్రాట్ అవార్డు దేశ రాజధానిలో అందుకున్న "తోట నగేష్"

నక్కపల్లి, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా భారతీయ సేవా సామ్రాట్ అవార్డును భారతదేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన అవార్డును సీనియర్ రాజకీయ నాయకులు, రైతు పరిశోధన నేత, ప్రస్తుత జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు, పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన తోట నగేష్ కు దక్కింది రెండు రోజుల క్రితం న్యూ ఢిల్లీ ప్రధాన కేంద్రం గా ఉన్న ఆదిలీల ఫౌండేషన్ వివిధ మంత్రిత్వ శాఖలు,ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు,బ్యాంకులు,వంటి ఉన్నత స్థానాలలో ఉండే వ్యక్తుల చే నడపబడుచున్న సామాజిక,సాంస్కృతిక సంస్థ అవార్డులను అందజేసింది. అందులో భాగంగా తోట నగేష్ కు అవార్డును ప్రధానం చేశారు. ఇటువంటి సంస్థ భారతదేశ వ్యాప్తంగా విద్యారంగం,సామాజిక సేవా రంగాలలో వున్న విశిష్ట వ్యక్తులకు ఈ పుష్కారాలను ప్రతి ఏడాది అందజేస్తుంది అందులో భాగంగా తోట నగేష్ పాయకరావుపేట నియోజకవర్గం తాండవ నది రెండు మినీ హైకోర్టుల ద్వారా మన ప్రాంతానికి సంబంధించిన రైతులకు ఎటువంటి ఉపయోగం కలుగుతుంది పరిశోధన చేసి త్రాగునీరు, విద్యాభివృద్ధి, పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి ఆయన చేసిన సూచనలు అమలైన తీరని బట్టి గుర్తించి నగేష్ కి అవార్డును ఎంపిక చేసి అందజేశారు,ఢిల్లీ లో టీచర్స్ డే సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మెమోరియల్ అవార్డు పేరుతో దేశవ్యాప్తంగా ఎంపిక చేసి అవార్డు లో భాగంగా ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి తోట నగేష్ కు దక్కింది . ఈ మేరకు తోట నగేష్ ను దేశ రాజధాని లో సత్కరించి అవార్డును బహుకరించారు. ఈ నేపథ్యంలో తోట నగేష్ కు అవార్డు దక్కడం పట్ల పాయకరావుపేట నియోజకవర్గం లో ఉన్న మేధావులు రాజకీయ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మన ప్రాంతంలో రాజకీయాలు లోపనిచేస్తున్న వారి కి తన అనుభవం,చతురత ద్వారా,పబ్లిక్ మేనేజ్మెంట్,పొలిటికల్ మేనేజ్మెంట్ అంశాలలో సూచనలూ,సలహాలు అందిస్తూ రాజకీయగురువు గా వ్యవహరిస్తూ వున్న చోట నగేష్ ఇది దక్కడం ఎంతో ఆనందదాయకంగా ఉందని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ సంతోషం వ్యక్తం చేశారు. తోట నగేష్ అవార్డు తీసుకొని పాయకరావుపేట వచ్చిన సందర్భంగా సామాజిక సేవ కార్యకర్త జీవివి సత్యనారాయణ, ప్రముఖ బాణాసంచా వర్తకులు కంభంపాటి రమణ, సీనియర్ పాత్రికేయులు తుని ప్రెస్ క్లబ్ మాజీ చైర్మన్ దేవవరపు కృష్ణార్జునరావు లు ఘనంగా సత్కరించారు. నగేష్ కి ఇంతటి విశిష్టమైన అవార్డు రావడం ఎంత సంతోషంగా ఉందని మాజీ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ,జంక్షన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, టిడిపి నాయకులు కొప్పిశెట్టి బుజ్జి ,గోసల శ్రీకాంత్, నల్లల దొరబాబు, కురం దాసు నూకరాజు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరి శ్రీనివాసరావు ,జంక్షన్ పార్టీ నాయకులు పాము గణేశ్వరరావు తో పాటు పలువురు తెలిపారు. విషయం తెలుసుకున్న రాజకీయ నాయకులు, ఉన్నత స్థాయికి చెందిన ఉద్యోగులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## భారీ వర్షానికి కొట్టుకుపోయిన వంతెన...!

**కేడీపేట,పెదవలస మధ్య నిలిచిపోయిన రాకపోకలు**

కొయ్యూరు, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త

ఆదివారం తెల్లవారుజాము నుంచి తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని పెదమాకవరం, నడిం పాలెం గ్రామాల మధ్యగల వంతెన కొట్టుకుపోయింది. బ్రిటిష్ కాలం నాటి ఈ కాలువపైగల వంతెనను ఇటీవలే తొలగించి, హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా నూతన వంతెన నిర్మాణం చేపట్టారు, మరో కొద్ది రోజుల్లో ఈ వంతెన నిర్మాణం పూర్తవుతుందనుకుంటుండగా, ఆదివారం ఈ కొత్త వంతెన ఒకవైపు భాగం వర్షం నీటి తాకిడికి కొట్టుకుపోవడంతో కేడీపేట, పెదవలస మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే మండలంలోని పాడి, రత్నంపేట గ్రామాల మధ్య వంతెన గత వర్షాలలో కొట్టుకుపోవడంతో ఈ మూడు గ్రామాల ప్రజలు రాకపోకల నిమిత్తం రాళ్లతో తాత్కాలిక బాట నిర్మించుకున్నారు. అయితే ప్రస్తుతం ఈ వర్షాల కారణంగా రాళ్లతో నిర్మించుకున్న బాట కూడా కొట్టుకుపోయింది. ఇదిలా ఉండగా ఆదివారం తెల్లవారుజాము నుంచి మండలంలో కురుస్తున్న వర్షాల కారణంగా దాదాపు అన్ని గ్రామాలలో జనజీవనం స్తంభించిపోయింది.

## వరద బాధితుల సేవా కార్యక్రమాల్లో అనితమ్మ బృందం..

నక్కపల్లి, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



ఎస్ రాయవరం మండలం గుడివాడ పంచాయతీకి సంబంధించిన టిడిపి నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు నల్లపరాజు వెంకటరాజు ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ సారథ్యంలో రెండు వేల దుప్పట్లు, చీరలను పంపిణీ చేశారు. విజయవాడలోని 56 వార్డులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వినాయక నీ మూర్తికే మా మొదటి ప్రణామం

భక్తి శ్రద్ధలతో వినాయకచవితి వేడుకలు

ఆకట్టుకున్న పలు వినాయక విగ్రహాలు

భక్తులతో కిట కిటలాడిన గణపతి ఆలయాలు

గాజువాక, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



పారిశ్రామికప్రాంతంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. హిందువులు ఆరాధ్య దైవం,సకల దైవాలకు,దేవతలకు దేవ దేవుడైన వినాయకుడి చవితి వేడుకలను భక్తుల భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. గాజువాకలోని పలువార్డులలో శనివారం వినాయక చవితి సందర్భంగా భక్తులు గణపతి ఆలయాలకు చేరుకొని గణనాథుడికి ప్రత్యేక అలంకరణ చేసి పంచామృతభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దలు పిన్నలు ఊరు...వాడ లలో మండపాలు ఏర్పాటు చేసి వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. పలు ధార్మిక వసనాలు,పలు సంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పూజ సామాగ్రిని నమర్పించి విఘ్నాలు తొలగించి అష్టైశ్వర్యాలు,ఆయురారోగ్యాలు ప్రసాదించాలంటూ భక్తులు లంభోదరున్ని వేడుకున్నారు. ఈ సందర్భంగా పలు రకాల కాయగూరలు, పండ్లతో వస్తువులతో పలుమండపాలలో కొలువైన గణపతి విగ్రహాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రధానంగా కొత్త గాజువాక ఆర్ టి సి డిపో వద్ద ఏర్పాటు చేసిన వివిధ ఆకృతుల విగ్రహం, అగనంపూడి వద్ద వ్యాయామ సామాగ్రి తో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం భక్తులకు కనువిందు చేసాయి. సకలదేవతలకు దేవదేవుడైన శివ పార్వతి తనయుడు విఘ్నేశ్వరున్ని వేడుకుంటే విఘ్నాలు తొలగి శుభం కలుగుతుందని భక్తులు పేర్కొన్నారు. శనివారం భక్తులు కొన్ని విగ్రహాలకు నదులలో సముద్రంలో నిమజ్జనం చేసారు. ఈ వినాయక చవితి వేడుకలను ఒకటి,మూడు,ఐదు,ఏడు,తొమ్మిది,పదకొండు రోజులుగా జరుపుకుంటామని ప్రతీ రోజు స్వామి వారికి పంచామృతాభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించి ఆరాధిస్తామని తెలిపారు. చివర రోజు గణపతి స్వామి వారిని భక్తుల సందర్శనార్థం పుర వీధుల్లో ఊరేగింపు చేసి అనంతరం నదిలో, సముద్రంలో నిమజ్జనం చేస్తామని, ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## ద్వారకాపురి ఫేజ్ 7 లో ఘనంగా వినాయక చవితి వేడుకలు

గాజువాక, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



జీవీఎంసీ 86వ వార్డు ద్వారకాపురి ఫేజ్ 7 లో వినాయకచవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ పూజా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు ఆదివారం ప్రత్యేక ఆహ్వానితులుగా బీజేపీ స్టేట్ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామ మూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి ,ఇతర ముఖ్యమైన పండగలను క్రమం తప్పకుండా చేయడం గొప్ప విషయంగా పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భారతీయ సనాతన ధర్మాన్ని కాపాడుకోవచ్చన్నారు.విగ్రహదాత చంద్రన రామకృష్ణ ఇతర కమిటీ సభ్యులను కొనియాడారు . ఈ కార్యక్రమంలో చంద్రాన రామకృష్ణ, బీ శ్రీనివాసరావు ఎస్ వి యస్ నారాయణరావు,విజ్జపురెడ్డి పట్టాభిరామయ్య,,శివరాంరెడ్డి ,కృష్ణంరాజు ,వెంకటరావు, రామారావు,విశ్వేశ్వరరావు ,చంద్రరావు రాంబాబు, గంగవరం గోపీ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందపురం లో ఎంఎల్ఏ గంటా శ్రీనివాసరావు పర్యటన

కురిసిన హైస్కూల్ ప్రహరీ పరిశీలన

ఆనందపురం, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం ఆనందపురంలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. ఆనందపురం హై స్కూల్ వద్ద వర్షాలకు కూలి పోయిన ప్రహరిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. అకస్మాత్తుగా ప్రహరీ కూలి పోవడం వలన శిథిలాలు పడి ఈగల ఎల్లమ్మ ఇల్లు పాక్షికంగా దెబ్బతినగా, గాంధీ సుధీర్ నాయుడు, సాజన్యల మోటార్ బైక్ లు, గొలగాని రామునాయుడు రిక్షాబళ్లు గోడ పడడంతో పాడయ్యాయని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు. విద్యుత్ వైర్లు కూడా తెగిపడ్డాయని ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడంతో పెద్ద విపత్తు తప్పిందని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ కొత్తగా ప్రహరీ నిర్మాణానికి ఎవరైనా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాడైన మోటార్ బైక్ ల విషయంలో బీమా అధికారులతో మాట్లాడాలని ఆదేశించారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలోను, పురాతన శిథిలమైన భవనాలలో ఉన్న వారిని అప్రమత్తం చేసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ శ్యామ్ ప్రసాద్, ఎంపీడీవో లవరాజు, సీఐ తిరుపతిరావు, మాజీ వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు కొల్లాడ రమాదేవి, మాజీ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు సర్పంచ్ చందక లక్ష్మీతదితరులు పాల్గొన్నారు.

## పిట్టలపాడును ఎన్.ఆర్.ఎస్.టి.సి గా గుర్తించాలి..!

జిల్లా విద్యాశాఖాధికారికి గిరిజనుల వినతి

కొయ్యూరు, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



మండలంలోని బూదరాళ్ల పంచాయతీ, పిట్టలపాడు గ్రామాన్ని ఎన్ ఆర్ ఎస్ టి సి గా గుర్తించి, ఎడ్యుకేషన్ వాలంటీర్ ను కేటాయించాలని గ్రామ గిరిజనులు, సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డ్ మెంబర్ సాగిన సంజీవ్ జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ రావు కు విన్నవించారు. పిట్టలపాడు గ్రామంలో 75 కుటుంబాలు, సుమారు 30 మంది పిల్లలు ఉన్నారని,ఈ గ్రామాన్ని ఎన్ఆర్ ఎస్ టి సి గా గుర్తించడం ద్వారా 30 మంది గిరిజన విద్యార్థులకు విద్యాభ్యాసం అందుబాటులోనికి వస్తుందని వారు అభ్యర్థించారు. అలాగే పంచాయితీ పరిధిలోని పలు గ్రామాలలో నెలకొన్న సమస్యలపై సంబంధిత జిల్లా అధికారులకు వినతి పత్రాలు అందించినట్లు సర్పంచ్,వార్డ్ మెంబర్లు తెలిపారు.

## నగల దొంగ అరెస్ట్ - అరున్నర తులాల బంగారు నగలు స్వాధీనం

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త

ఆటోలో ప్రయాణిస్తూ నగలను తస్కరించిన దొంగను విశాఖ నేర విభాగ పోలీసులు ఆదివారం అరెస్ట్ చేశారు..దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు... పీఎం పాలెం 80 అడుగుల రోడ్డు దగ్గరలో నివాసముంటున్న ఎమ్.సీతారామ లక్ష్మీ ఈ నెల 6 వ తారీఖున ఆనీల్ మెట్ల కు బస్సులో వెళ్ళి తిరిగి ఇంటికి ఆటోలో వెళ్తుంది...ఈ క్రమంలో ఆమె ఒంటరిగా ఉండటంతో నగలును బ్యాగ్ లో పెట్టి ప్రయాణం చేశారు...ఈమెతో పాటు ఆటోలో మరో ఇద్దరు మహిళలు ప్రయాణం చేశారు..ఇంటికి చేరుకున్నాక సీతారామ లక్ష్మి బ్యాగ్ చూస్తే నగలు కనిపించలేదు...ఇళ్లంతా చూసిన తిరిగి ఆటోను పరిశీలించిన ఫలితం లేకపోవడంతో తనతో ప్రయాణించిన ఇద్దరు మహిళలపై పిఎం పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు...రంగంలోకి దిగిన క్రైం విభాగం పోలీసులు ఒక్క రోజులో మాయగాలును పెందుర్తి నిందితురాలు గాడి సత్యవతిని పోలీసులు ఆదివారం అరెస్ట్ చేసి ఆమె వద్ద నుండి అరున్నర తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని నిందితురాలిని రిమాండ్ కు తరలించినట్లు ఉత్తర విభాగ క్రైం ఇన్స్పెక్టర్ జి.రాంబాబు ఆధ్వర్యంలో పని చేసిన పోలీస్ సిబ్బందిని సిపి అభినందించారు.

## శభాష్ అనితమ్మ ...జనసేన నేత పవన్ కళ్యాణ్..

నక్కపల్లి, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



విజయవాడ వరద బాధితుల విషయంలో పెద్ద ఎత్తున పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకొని వారికి సాయం కార్యక్రమాలు అందించే విషయంలో కష్టిస్తున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శభాష్ అనితమ్మ అంటూ అభినందించారు. విజయవాడలోని పలు ప్రాంతాలు ముంపు గురైన విషయం తెలుసుకున్న అప్పటినుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర హోంమంత్రి అనితమ్మ ఆ ప్రాంతాల పర్యటించడంతోపాటు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ వారికి సేవా కార్యక్రమాలు అందించే విషయంలో నిమగ్నం అవుతూ కార్యక్రమాలు చేపడుతున్న అనితమ్మ విషయం తెలిసిందే! ఆ విషయం తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనితమ్మ ధైర్యానికి మెచ్చుకున్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర హోం మంత్రి "అనితమ్మ"

నక్కపల్లి, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



వినాయక చవితి సందర్భంగా రాష్ట్ర రాజధాని లో జరిగిన పూజా కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో పాటు వివిధ మంత్రులు పాల్గొన్న పూజల్లో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ పాల్గొన్నారు.

## రాష్ట్రం మొత్తంలో వానలు కురుస్తున్నాయి....ఇది మనకు పరీక్షా సమయం

రాష్ట్ర ప్రజలు,టీడీపీ కుటుంబ సభ్యులకు అప్రమత్తంగా ఉండాలి

పీటీడీపీ అధ్యక్షుడు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్

గాజువాక, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



రాష్ట్రంలో అసాధారణ స్థాయిలో భారీ వర్షాలతో నదులు, వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. బుడమేరు, కృష్ణా వరదలకు అతలాకుతలమైన విజయవాడ నగరం, ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని అనేక ప్రాంతాలు ఇంకా పూర్తిగా కోలుకోకముందే... మరోసారి వాయుగుండం రూపంలో ప్రమాదం ముంచుకొస్తోంది. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఉత్తరాంధ్ర జిల్లాలు వణుకుతున్నాయి. రాష్ట్రం మొత్తంలో వానలు కురుస్తున్నాయి. ఇది మనకు పరీక్షా సమయం. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన తరుణమని రాష్ట్ర ప్రజలను,టీడీపీ కుటుంబ సభ్యులకు ఏపీటీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వారం రోజులుగా విజయవాడ కలెక్టరేట్ లోనే సచివాలయంగా మార్చుకుని రాత్రింబవళ్లు శ్రమిస్తూ... వర్షాలు, వరదల్లో చిక్కుకున్నవారికి సహాయ, పునరావాస కార్యక్రమాల్ని పర్యవేక్షిస్తున్నారు. ఆయన యువనేత లోకేష్ బాబు సారథ్యంలో మంత్రులు, అధికారులు నిరంతరం శ్రమిస్తున్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటూ సైనికుల్లా పనిచేస్తున్నారు. మానవత్వాన్ని, సేవాగుణాన్ని చాటుతున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఒక వినతి. ఈ విపత్కర సమయంలో మీరంతా అప్రమత్తంగా ఉండాలి. మీరు, మీ కుటుంబ సభ్యులు సురక్షితంగా ఉండాలి. భారీ వర్షాలు కురుస్తున్న చోట, వాగులు, వంకలు పొంగి పొర్లే ప్రాంతాల్లోని వారు సురక్షిత ప్రదేశాలకు వెళ్లండి. మనకేమీ కాదులే, వరదలు వస్తే అప్పుడు చూసుకుందాం అన్న అతి నమ్మకం వద్దు. విద్యుత్ ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నా ముందే జాగ్రత్త పడండి. అధికారులు చెబుతున్న హెచ్చరికల్ని పాటించండి. వారికి పూర్తిగా సహకరించండి. మీరు సురక్షితంగా ఉంటూనే, అవసరంలో ఉన్నవారికి అపన్న హస్తం అందించాలని కోరారు. మీకు ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చినా పార్టీ అండగా ఉంటుంది. ప్రతి కార్యకర్త భద్రత, క్షేమం పార్టీకి ఎంతో ముఖ్యం అనిశ్రమకలనే భావ్ పల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు.

## గోస్తని పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అధికారులు ముందస్తు హెచ్చరికలు

ఆనందపురం, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



గోస్తని నది పరివాహక ప్రాంతంలో ఉన్న వారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. తాటిపూడి రిజర్వాయర్ నుంచి నీటిని విడిచి పెట్టే అవకాశం ఉండడ వరద నీరు గోస్తని నది గుండా ప్రవహించి పద్మనాభం మీదుగా భీమిలి సముద్రంలో కలుస్తుంది. గోస్తని నది పరివాహక ప్రాంతంలో ఆనందపురం మండలం బోని గ్రామం, పద్మనాభం మండలం అడ్డ, విలాస్ఖాన్ పాలెం, కృష్ణాపురం, పాండ్రంగి, రౌతుల పాలెం, మునివాని పాలెం, భీమిలి మండలం తాటితూరు, నగరపాలెం తదితర గ్రామాల ఉన్నాయి. తాటిపూడి రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం297 అడుగులకు గాను ప్రస్తుతం 294.4 అడుగులకు చేరుకుందని అక్కడ అధికారులు ప్రకటించారు. వరద నీటి ఉధృతి పెరిగితే ఆదివారం రాత్రి ఏ సమయంలోనైనా రిజర్వాయర్ నుంచి నీటిని దిగువకు విడుదల చేయవలసి ఉంటుందని వరద ప్రవాహ ప్రాంతాలు, నదీ తీరాన లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులు సమాచారం అందించారు. దీంతో ఆనందపురం, పద్మనాభం, భీమిలి మండలాల తహసీల్దార్లు అప్రమత్తమై ప్రజలకు సూచనలు అందజేస్తున్నారు. ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలంటూ ఆయా వీఆర్ఓ లకు పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించారు.

## గంభీరం రిజర్వాయర్ నుంచి ఉప్పొంగుతున్న వరద నీరు

ఆనందపురం, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



మండలంలోని గంభీరం రిజర్వాయర్ పూర్తి స్థాయి లో నిండుకుంది. దీంతో వరద నీరు దిగువకు పొంగి ప్రవహిస్తోంది. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటిమట్టం 126 అడుగులు కాగా సరసరి స్థాయికి చేరుకుంది. దీంతో ఎగువ నుంచి వచ్చేవరద నీరు గేట్లు గుండా కిందకి ప్రవహిస్తోంది. కాగా ఇటీవల ఇక్కడ పలువురు విద్యార్థులు ఈత కోసం దిగి అందులో మునిగి పోయి మరణించారు. దీంతో రిజర్వాయర్ వద్దకు సందర్శకులు వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నామని వీఆర్ఓ లకు బాధ్యతలు అప్పగించామని తహసీల్దారు శ్యామ్ ప్రసాద్ చెప్పారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసించండి'

సెప్టెంబర్ 10న రాస్తారోకోలను జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి - ఉమామహేశ్వరరావు

అరకులోయ, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పరిస్థితి మరింత ఆందోళనకరంగా తయారయిందని, రోజు రోజుకీ పరిస్థితి దిగజారిందని సిఐటియు అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు అన్నారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ను కాపాడుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 10 వ తేదీ మంగళవారం నాడు సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాస్తారోకోలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడు బ్లాస్ట్ ఫర్నేస్ లలో గతంలో ఒక బ్లాస్ట్ ఫర్నేస్ మూతపడగా ఇప్పుడు మరో బ్లాస్ట్ ఫర్నేస్ ను కూడా మూసేశారని, విశాఖ స్టీల్ ఉత్పత్తి సామర్థ్యం సాలీనా 73 లక్షల టన్నులు ఉండగా గత సంవత్సరం 45 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి చేశారని, ఈ ఏడాది ఇంకా తగ్గిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ దేశంలోనే నాణ్యమైన డిమాండ్ ఉన్న స్టీల్ అని, కావాలనే ఉత్పత్తి తగ్గించి కేంద్ర బీజేపీ విశాఖ స్టీల్ ను నష్టాల్లోకి నెట్టి ప్రైవేట్ కు అప్పగించాలని కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను కేంద్ర స్టీల్ మంత్రి కుమార స్వామి, సహాయ మంత్రి శ్రీనివాస్ వర్మలు స్టీల్ ప్లాంట్ ను సందర్శించారని విశాఖ స్టీల్ ప్లాంట్ దేశంలోనే అత్యుత్తమమైనదని అన్నారని గుర్తు చేశారు. 45 రోజుల్లో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను పునరుద్ధరించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తామని, మోదీ ని ఒప్పించి విశాఖ స్టీల్ ప్లాంట్ ను పూర్తి సామర్థ్యంతో నడిపిస్తామని ప్రకటించారని అన్నారు. నేటికి రెండు మాసాలు దాటినా కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ను సమర్థవంతంగా నడపడానికి ఎటువంటి చర్యలు చేపట్టలేదని, ప్లాంట్ ను నాశనం చేయడానికి అన్ని ప్రయత్నాలు ముమ్మరం చేసిందన్నారు. దేశంలో అన్ని స్టీల్ ప్లాంట్లకు సొంత గనులున్నా ఒక్క విశాఖ స్టీల్ ప్లాంట్ కు మాత్రమే సొంత గనులివ్వలేదన్నారు. ఆంధ్రరాష్ట్రంలోని పరిశ్రమలకు మణిహారమైన విశాఖ స్టీలు ను రక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి మూడు మాసాలైనా పరిస్థితిలో మార్పు లేదని ఆరోపించారు. ఈ మేరకు ఈ నెల 10 న జరిగే రాస్తారోకోలను జయప్రదం చేయాలని కోరారు.

## జలవిలయ తాండవం - ఉప్పొంగిన వాగులు వంకలు

?నీట మునిగిన పంట పొలాలు - రహదారులలో ఏరులై పారిన వరదలు

?వంతెనలు కొట్టుకుపోవడంతో పలు పంచాయతీలకు నిలిచిన రాకపోకలు

గూడెం కొత్తవీధి, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లి విలయతాండవం సృష్టిస్తున్నాయి. పంట పొలాలు సైతం నీట మునిగి అన్నదాతకు కన్నీటిని మిగిల్చుతున్నాయి. పలు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకొని సహాయక చర్యల కోసం ఎదురు చూస్తున్న పరిస్థితులు నెలకొంది. గతంలో ఎన్నడు లేని విధంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు శ్యామ గడ్డ వంతెన కూలిపోయి పలు పంచాయితీలకు రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో ఆ పంచాయితీ ప్రజలు కనీస నిత్యవసర సరుకులు కోసంకూడా బయటకు వచ్చి తెచ్చుకొనే పరిస్థితి లేకుండా పోయింది. జీకేవీధి ప్రధాన కేంద్రంలో అంతర్ రాష్ట్ర రహదారి వంతెనను తాకుతూ వరద ప్రవహిస్తుండటంతో వంతెన ఎప్పుడు కూలుతుందోనని భయాందోళనలతో ప్రయాణాలు సాగిస్తున్నారు. అమ్మవారి దారకొండ ప్రాంతంలో నదులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆ ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. అధికారులు ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో రహదారులు వంతెనలు నిర్మించకపోవడంతో తాము జలదిగ్బంధంలో ఇరుక్కుపోవలసిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. అత్యవసర పరిస్థితులలో గర్భిణీ స్త్రీలకు అనారోగ్య బాధితులకు ఆసుపత్రులకు తరలించడమెలా అంటూ దీనంగా ఎదురుచూస్తున్నారు.జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని జలవిలయతాండవం నుంచి తమను రక్షించాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు. వరుణ దేవా ఈసారి విడిచిపెట్టు అంటూ ప్రజలు ప్రార్థిస్తున్నారు.

## నేడు అంగన్వాడీ కేంద్రాలకు సెలవు..సి.డి.పి.ఓ ఎల్. దేవమణి

రాజవొమ్మంగి సెప్టెంబర్, 08, ప్రభాతవార్త

ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల సోమవారం అంగన్వాడీ కేంద్రాలకు సెలవు ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లా పి.డి ఉత్తర్వులు జారీచేసారని సి.డి.పి.ఓ ఎల్ దేవమణి తెలిపారు.

## భారీ వర్షాలు కురుస్తున్నాయి - అప్రమత్తంగా ఉండండి: ఎమ్మెల్యే - రేగం మత్స్యలింగం.

అరకులోయ, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలు విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం కోరారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు, గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయని చెప్పారు. ప్రజలు ఏదైనా అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దన్నారు. వర్షాల కారణంగా ఏదైనా సమస్య వస్తే సహాయక చర్యల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా ప్రత్యేక ఫోన్ నంబర్లు నం 09163042348 89, 09163024230 10,0916300143164, 09173829999 73 సంప్రదించాలని కోరారు.

## ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండండి...!

జోనల్ కమిషనర్, గంటా సూర్యారావు వినతి

భీమునిపట్నం సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



సముద్రంలో ఏర్పడ్డ వాయుగుండం కారణంగా ఈ మూడురోజులు భారీ నుండి అతిభారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని భీమిలి జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, 3వ డివిజన్ కార్పొరేటర్ గంటా అప్పలకొండ ప్రతినిధి గంటా సూర్యారావు సూచించారు. భీమిలి జోన్ 3 వ వార్డులో ఉన్న పలు ప్రాంతాలను గంటా సూర్యారావుతో కలిసి కమిషనర్ కనక మహాలక్ష్మి సందర్శించారు. తోటవీధి, బొడ్డేరు గెడ్డ, నేరెళ్లవలస కొలని మరియు ఎస్ఎన్ ప్రాంతంలో ఉన్న దివ్యాంగుల కోలనీని సందర్శించి ప్రజలకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ఉప్పుటేరుకు దగ్గరలో ఉన్న తోటవీధి గ్రామాన్ని సందర్శించి ప్రజలతో మాట్లాడారు. భారీ వర్షాలు పడటం వలన పై నుండి వరదలు, గెడ్డలు ఉప్పుటేరు మీదుగా వచ్చే అవకాశం ఉందని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మీకు మా జోనల్ సిబ్బంది అన్ని వేళలా అందుబాటులో ఉంటారని అన్నారు. అదేవిధంగా ఎస్ఎన్ ప్రాంతంలో ఉండే దివ్యాంగుల కోలనీకి అందుబాటులో ఉండే రోడ్డును కొంతమంది ప్రైవేటు వ్యక్తులు తొలగించారని, దీనివలన తీవ్ర రాకపోకలకు ఇబ్బందిగా ఉందని గంటా సూర్యారావు జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. వెంటనే స్పందించిన కమిషనర్ దీనిపై తగిన నిర్ణయం తీసుకొని ఆ రోడ్డుకు రాకపోకలు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా నేరెళ్లవలస కొలని, బొడ్డేరు గెడ్డ ప్రజలతో కూడా చర్చించారు. పిల్లలను బయటకు పంపించవద్దని అన్నారు. కరెంట్ స్తంభాల వద్దకు పిల్లలను వెళ్ళనివ్వకుండా చూడాలని అన్నారు. భారీ వర్షాలు పడటం వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మీకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా మా దృష్టికి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## జోలాపుట్టు ,డుడుమ జలాశయాల గేట్లు ఎత్తివేత

24 వేల క్యూసెక్కుల నీరు బలిమెల జలాశయానికి విడుదల

జోలా పుట్టు, డుడుమ జలాశయాల పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి......

ముంచంగి పుట్టు ఎస్సై కే. రవీంద్ర......

ముంచంగిపుట్టు, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తుండడంతో డుడుమ, జోలాపుట్టు జలాశయాలకు భారీగా వరదనీరు వచ్చి చేరడంతో జోలా పుట్టు డుడుమ జలాశయాల నుండి 24 వేల క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న బలిమెల జలాశయానికి భారీగా విడుదల చేస్తున్నారు భారీగా నీటిని విడుదల చేయడంతో పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముంచంగి పుట్టు ఎస్సై కె రవీంద్ర ప్రజలకు సూచించారు. ఆదివారం జోలా పుట్టు జలాశయానికి వెళ్లి జలాశయ సిబ్బందితో మాట్లాడి జలాశయ నీటి ఉధృతి గురించి అడిగి తెలుసుకున్నారు.అక్కడి పరిస్థితిని వరద ఉధృతిని సమీక్షించారు. నీటి విడుదల వల్ల రంగబయలు, వనుగుమ్మ, జోలా పుట్టు, దొడిపుట్టు పంచాయతీలో గ్రామాలకు కలిగే నష్టంపై ఆరా తీశారు. ఎప్పటికప్పుడు నీటి స్థాయిని తెలియజేయాలని, గేట్లను తెరిచే ముందు అధికారులకు ప్రజలకు తెలియజేసి అప్రమత్తం చేయాలని జలాశయ సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు వెళ్లవద్దని నదుల వద్దకు ప్రయాణం చేయరాదని గిరిజనులు ఎవరు నాటు పడవలపై చేపలు వేటకు వెళ్లవద్దని ఆయన సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సహాయం పొందాలని సూచించారు.

## శ్రీహరిపురంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

గాజువాక, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురం గుల్లల పాలెం మహాత్మాగాంధీ మార్కెట్ సమీపాన వెనుక భాగంలో గుర్తు తెలియని మృత దేహాన్ని స్థానికులు గుర్తించారు. మల్కాపురం పోలీస్టేషన్ పరిధి శ్రీహరిపురం సెక్ కాలనీ సమీపంలో ఆదివారం జరిగిన ఈ సంఘటన పై స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన వద్దకు చేరుకున్న మల్కాపురం పోలీసులు మృతి చెందిన వ్యక్తి జీవీఎంసీ కార్మికుడని అయితే పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## భారీ వర్షం తో నెలకొరిగిన చెట్టు

డుంబ్రిగుడ రూరల్ సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



మండలంలోని పంచాయతీ మద్రిగూడ గ్రామంలో ఆదివారం కురిసిన భారీ వర్షానికి వంతల బాలేశ్వరరావు ఇంటి పైకప్పు మీద జీలుగు చెట్టు పడడంతో ఇంటిపై పైకప్పు రేకులు పూర్తిగా నేల మట్టమయింది. దీంతో రేకులు మొత్తం విరిగిపోయి తిండి గింజలు, నిత్యవసర సరుకులు పూర్తిగా తడిసిపోయి ముద్దాయింది. దీంతో భారీ నష్టం జరిగిందని బాధిత గిరిజనుడు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గుంటసెన్ల పంచాయితీ కొరంఠగూడ గ్రామంలో సోమేల సుంద్రు ఇంటి వద్ద భారీ వర్షం కారణంగా గోడలు పడిపోయింది. దీంతో బాధిత గిరిజనుడు తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి ప్రాణహాని లేకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన విలీన ఎటపాక:

ఎటపాక, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



ముంపు మండలాల నాయకులు కేంద్ర పౌర విమానాల శాఖ మంత్రి అయిన కింజరపు రామ్మోహన్ నాయుడు ని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ నీ ఇంటి వద్ద మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి చిత్ర పటం శాలువాతో సత్కరించి ప్రసాదాలు అందించారు.అలాగే నాలుగు మండలాల్లో పోలవరం కట్టడం వల్ల వచ్చే సమస్యల గురించి వివరించి ఇక్కడ ప్రజలకు పోలవరం వల్ల కలుగుతున్న ఇబ్బందులను అలాగే పునరావాసం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ వంటి సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ఇలా ముంపు మండలాల్లో నెలకొని ఉన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించి కేంద్ర మంత్రి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు .అలాగే త్వరలో ముంపు మండలాలను పర్యటిస్తాను అని చెప్పినారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు కిలారి వెంకటేశ్వరరావు, ప్రముఖ వ్యాపారవేత్త బాచినేని రామకృష్ణ ఎటపాక మండలం ఐ టి డి పి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ తదితరులు అన్నారు.

## భారీ వర్షాలు వల్ల గిరిజన ఆశ్రమ ప్రధానోపాధ్యాయులు జాగ్రత్తలు పాటించాలి

రాజవొమ్మంగి సెప్టెంబర్, 08, ప్రభాతవార్త

రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో మండలంలో గల అన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు తగు జాగ్రత్తలు పాటించాలని ఎంఈఓ లోకుల యాదగిరీశ్వరరావు తెలియజేసినట్లు మండల విద్యాధికారి కె.వి.వి.సత్య నారాయణ తెలిపారు. ఇతర పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కూడా పాఠశాలల భవనాలు బాగోపోతే తగు జాగ్రత్త లను తీసుకోవాలని యం.ఇ. ఓ వెల్లడించారు.

## డివిజనస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడికి గ్రామస్తుల సత్కారం

రాజవొమ్మంగి సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



అమీనాబాద్ కాలనీ యం.పి.యు.పి పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న జర్తా లోవరాజు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా డివిజనల్ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందినందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ, గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా పాఠశాల చైర్మన్ కలింకోట శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు డివిజన స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం మా గ్రామానికి గర్వకారణమని అన్నారు. లివిస్ చైర్మన్ ఇమిత షీపా మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు మా పాఠశాలలో పనిచేయడం చాలా గర్వంగా ఉందని మా పాఠశాల నుండి డివిజన్ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం మరింత సంతోషాన్ని కలగ చేసిందని ఆమె కొనియాడారు.ప్రధానోపాధ్యాయులు కానెం దీనీస మాట్లాడుతూ అద్దరీగల గొర్రెలిమడుగు, దోనెల పాలెం,వెలుకులపాలెం పాఠశాలలో పనిచేసి ప్రస్తుతం అమీనాబాద్ పాఠశాల నుండి డివిజన్ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపిక కావడం చాలా గర్వంగా ఉందని. ఆయన్ని చూసి మిగతా ఉపాధ్యాయులు చాలా నేర్చుకోవాలన్నారు. క్రమశిక్షణ, అంకితభావం, నిరాడంబరత, నిబద్ధత, నవ వైద్యుల్యం, నిత్యం వికసించే చిరునవ్వు, ఇలా అనేక లక్షణాలు ఒకే మనిషిలో నిండుగా ఉన్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గాజువాక, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జోన్-6 జెడ్సీ బంటు సన్యాసి నాయుడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన సిబ్బందితో కలిసి పలు వార్డులలో పర్యటించారు. మైక్ ద్వారా ప్రజలను అప్రమత్తం చేశారు. %త్రీ% ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ కేంద్రం సమాచారం ప్రకారం తుఫాను కారణంగా నేటినుంచి మూడు రోజులు పాటు అతి నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని, గాజువాక జోన్ 6 లో ఉన్న కొండవాలు ప్రాంత ప్రజలు,లోతట్టు ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రమాదకరమైన రీతిలో నివసిస్తున్నటువంటి వారు మీకు దగ్గరలోనే ఉన్న పునరావాస కేంద్రానికి (సురక్షితమైన ప్రాంతానికి) గానీ తరలి వెళ్లవలసిందిగా సూచించారు. ప్రజల రక్షణ కోసం గాజువాక జోన్ 6 జోనల్ ఆఫీసులో 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎటువంటి సంఘటనలు జరిగితే జోనల్ ఆఫీసులో కంట్రోల్ రూమ్ నెంబర్ 0891 2753535 కు ఫోన్ చేసి తెలియజేయవలసిందిగా జోన్ 6 జోనల్ కమిషనర్ సన్యాసి నాయుడు విజ్ఞప్తి చేశారు. జెడ్సీ వెంట జోనల్ స్థాయి అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ శంఖబ్రత ఔదార్యం

మతిస్థిమితం లేని మానసిక వికలాంగుడిని ఆశ్రమంలో చేర్పించిన వైనం

విశాఖ క్రైమ్, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



మతిస్థిమితం లేని మానసిక వికలాంగుడిని స్వచ్ఛంద ఆశ్రమంలో చేర్పించి నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత బాగ్చి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.. శనివారం రాత్రి వినాయక చవితి సందర్భంగా సిపి కమిషనరేట్ పరిధిలో గల మండపాలు, నిమజ్జన ప్రాంతాల పర్యవేక్షణ పర్యటనలో ఉండగా ఎంవిపి పోలీసు స్టేషన్ పరిధిలోని లా సన్స్ బే కాలనీ, బీచ్ రోడ్ వద్ద రాత్రి వేళ ఒంటి మీద బట్టలు లేకుండా వర్షంలో తడుస్తూ, మతిస్థిమితం లేని ఒక 35 ఏళ్ల వయస్సు వ్యక్తిని గమనించారు..దీంతో సిపి ఎం.వి.పి పోలీసు స్టేషన్ , ఎస్.హెచ్.ఓ నకు ఫోన్ చేసి, సదరు వ్యక్తి వద్దకు వెళ్లి త్రాగు నీరు,ఆహారం అందించి, దుస్తులు ఇచ్చి, ఆశ్రయం పొందేలా స్వచ్ఛంద ఆశ్రమంలో చేర్పించి సదరు ఫోటోను, చేర్పించిన వివరాలను తన వాట్సప్ కు పంపి ధృవీకరించమని ఆదేశించారు. ఎం.వి.పి పోలీసులు , ఆ వ్యక్తికి ఆశ్రయంలో చేర్పించారు. సిపి ఔదార్యానికి సిబ్బందితో పాటుగా, నగర ప్రజలు తమ హర్షం తెలియజేశారు.

## రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేసుకోవాలి.

సర్పంచ్ బలిజ మంగ మునిసి నాయుడు.

కసింకోట సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



మండలంలోని వరదాపాలెం గ్రామం పంచాయితీ కార్యాలయంలోఆదివారం రైతుల కు క్రాప్ నీట అలాగే రైతు భరోసా డబ్బులు పడే విధంగా ఈ. కె. వై. సీలకార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ శ్రీ బలిజి మునిసి నాయుడు %%% ఉప సర్పంచ్ గొంటిని ఈశ్వర రావు, సూరినెడ్డి రాము, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ సలాది సతీష్ పాల్గొన్నారు , గ్రామ రైతులు ఈఅవకాశంవినియోగించుకున్నారు ఇంకా గ్రామం లో ఉన్న రైతులు రైతు భరోసా పథకం కింద మన వరదాపాలెం పంచాయితీ ఆఫీసు లో ఈ కె వై సి లేచేయించుకొని తెలిపారు. అందరూ ఈ అవకాశం వినియోగించుకోవాలని రైతులను కోరారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

పొంగుతున్న గెడ్డలు... అప్రమత్తం చేస్తున్న అధికారులు

గొలుగొండ సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



తుఫాను ప్రభావంతో మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం మొత్తం ఆగకుండా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మండల రెవెన్యూ అధికారులు డిటి రాజ్ భరత్ సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నారు. ఇక మండలంలో ఉన్న బొడ్డేరు, దారాల వాగు వంటి వాటితో పాటు మరికొన్ని గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో అధికారులు ఆయా ప్రాంతాల్లో సిబ్బందిని ప్రభుత్వం చేసి ఇటువంటి నష్టం కాని ప్రమాదాలు గాని జరక్కుండా ముందస్తు చర్యలకు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో, గెడ్డలకు దగ్గరగా నివసిస్తున్న ప్రజలను అధికారులు ఇప్పటికే సూచనలు చేశారు. అప్రమత్తంగా ఉండాలని ఏ సమయంలోనైనా వర్షాలకు గెడ్డలు మరింత పొంగే అవకాశాం ఉందని సమాచారం ఇస్తున్నారు. పాత ఇళ్లలో నివసిస్తున్న వారిని ఒక పూట గుడిసె కూలి పరిస్థితిలో ఉంటే ఆ కుటుంబాన్ని అక్కడే ఉన్న నిర్మాణ భవనంలో వసతి సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు డిటి తెలిపారు.

## గణేశుడు ని నిమజ్జనం చేసిన గిరిజన విద్యార్థులు

రాజవొమ్మంగి సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



వినాయక చవితి సందర్భంగా బోర్నగూడెం గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో వినాయక చవితి సందర్భంగా వినాయకుని మట్టి విగ్రహాన్ని శనివారం ఒకరోజు పెట్టి పూజలను చేశారు. అనంతరం సమీప వాగులో నిమజ్జనం చేశారు. విద్యార్థులతో పి.డి, సిబ్బంది వెంట వెళ్లి నిమజ్జన కార్యక్రమమును పూర్తి చేసి తిరిగి ఆశ్రమ పాఠశాలను చేర్చుకొన్నారు.

## జిల్లాలో కమెండ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా కమెండ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు రెవెన్యూ డివిజనల్ అధికారి, అనకాపల్లి, నర్సీపట్నం కార్యాలయాలలో కూడా కమెండ్ కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు కమెండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ల ద్వారా సహాయం పొందవచ్చు అని తెలిపారు కలెక్టర్ కార్యాలయం కమెండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08924-226599 మరియు 08924-222888. ఫోన్ ఆన్ కాల్ చేయాలని తెలిపారు. రెవెన్యూ డివిజనల్ అధికారి, అనకాపల్లి కార్యాలయం కమెండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 9491998293, రెవెన్యూ డివిజనల్ అధికారి, నర్సీపట్నం కార్యాలయం కమెండ్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 7075356563 లకు ఫోన్ చేసి సహాయము పొందవచ్చని తెలిపారు.

## నేడు పాఠశాలలకు సెలవు

అనకాపల్లి, సెప్టెంబర్, 08, ప్రభాతవార్త

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా జిల్లాలో గల అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు (తేదీ 9-9-24) సోమవారం సెలవుదినంగా ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలకు సెలవు దినంగా పాటించాలని, ఎవరైనా ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఉత్తర్వులు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే సోమవారం కలెక్టర్ కార్యాలయం లో జరుగు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆమె తెలిపారు.

## భారీ వర్షాలుకు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

కసింకోట సిఐ అల్లుస్వామి నాయుడు.

కసింకోట సెప్టెంబర్, 08, ప్రభాతవార్త



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు ఆదివారం పిలుపునిచ్చారు. తనను ప్రభాతవార్త తో ఆయన మాట్లాడుతూ విద్యుత్ స్తంభాల వద్ద, గణేష్ మండపాల వద్ద అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. వర్షాల కారణంగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున వ్యవసాయదారులు చెట్ల వద్దకు వెళ్లవద్దని సూచించారు. అలాగే నదులు వాగులు వద్ద తగు జాగ్రత్తగా ఉండాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# 30 మంది నేత్రదానానికి అంగీకారం



**కురుపాం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** నేత్రదానం చేయుటకు 30 మంఇ అంగీకారం తెలిపినట్లు నేత్ర వైద్యాధికారి జిరు నగేష్‌రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న నేత్రదాన పక్షత్సోవాలలో భాగంగా శుక్రవారం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలందరూ ముందుకొచ్చి తమ నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించే బాగ్యం కలుగుతుందని నేత్ర వైద్య అధికారి ప్రజలను సిబ్బందిని చైతన్య పరచి అవగాహన కల్పించారు. అతని పిలుపు మేరకు ఆసుత్రి సిబ్బంది ప్రజలు 30 మంది తమ మరణాంతరం నేత్రాలు దానం చేయుటకు ముందుకొచ్చి తమ అంగీకారం తెలిపారు. ఆ పత్రాలను నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి ద్వారా జిలా అంధత్వ నివారణ సంస్థకి అందజేశారు. ఈ అంగీకార పత్రాలను నేత్ర నిధిలకు పంపించి వారి ద్వారా తదుపరి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రజలలో చైతన్యం వచ్చి ఇంకా ఎవరైనా తమ నేత్రాలను మరణానంతరం దానం చేయాలనుకుంటే ప్రభుత్వ ఆసుపత్రిలో గాని జిల్లా అంధత్వ నివారణ సంస్థను గాని సంప్రదిస్తే వారు తగు సూచనలు, సలహాలు ఇచ్చి అంగీకార పత్రాలను స్వీకరిస్తారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్య సహాయకురాలు మౌలిక, సిబ్బంది పాల్గొన్నారు.

# అచ్యుతాపురం సెజ్ బాధితులకు ఆర్ధిక సాయం



**పార్వతీపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** విశాఖ జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో గల ఫార్మ కంపెనీలో ఇటీవల జరిగిన ప్రమాదంలో మరణించిన బాధితులు అందరికీ వైసిపి పార్టీ రాష్ట్ర అధినేత మాజీ సిఎం వైఎస్సార్ జగన్మోహన్‌రెడ్డి అండగా నిలిచేందుకు ఒక్కరికి ఐదులక్షల రూపాయలు చొప్పున ఆర్థిఖ సాయాన్ని ప్రకటించి అంజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా నేడు పార్వతీపురం మండలం దోకుశీల పంచాయతీ, చెలంవలస గ్రామానికి చెంఇన స్వర్గీయ జవ్వాఇ పార్థసారది కుటుంబాన్ని పరామర్శించి ఉమ్మడి జిల్లా వైసిపి పార్టీ పెద్దలు జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎస్.పరీక్షత్‌రాజు, స్థానిక మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సమక్షంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ అధ్యక్షుడు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా, డెంగ్యూ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

**కొత్తవలస, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** తుఫాన్ కారణంగా నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు డయేరియా, డెంగ్యూ జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచించారు. అందరూ కాచి చల్లార్చిన నీరు, వేడి,వేడి ఆహారపదార్థాలు తినాలని తెలిపారు. నీటి నిల్వలు లేకుండా చూడాలని తెలిపారు. మాంసం, చేపలు, గొంగూర, బిర్యాని వంటి నిల్వ ఆహార పదార్థాలు తినరాదని తెలిపారు. కొత్తవలస మండలంలోని రెండు పిహెచ్‌సిలో పాముఆకటుకి, కుక్కకాటుకి, వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సర్పంచ్‌లు, పంచాయతీ సెక్రటరీలు, సిబ్బంది సమన్వయంతో వాటర్ ట్యాంకులు క్లోరినేషన్ చేయించాలని ఆదేశించారు.

# 15న ఆర్ధిక సంఘ నిధులు విడుదల : ఎంపిడిఓ



**రామభద్రపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** మండలంలోని 22 పంచాయతీలకు గాను 2023-24 ఆర్థిక సంవత్సరానికి రెండో విడత కింద రూ.1.58 కోట్ల ఆర్థిక సంఘ నిధులు విడుదలైనట్లు ఎంపిడివో రమామణి తెలిపారు. ఎంపిడివో కార్యాలయంలో ఈవోపిఆర్‌డి వెంకట రమణతో సమావేశం నిర్వహించారు. టైడ్ కింద రూ.60.36 లక్షలు, అన్‌టైడ్ కింద రూ.40.22 లక్షలు విడుదలై పంచాయతీల ఖాతాలలో జమ అయ్యాయన్నారు. ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించాలని కార్యదర్శులకు సూచించారు.

# వాడవాడలా వెలసిన గణనాథులు



**లక్కవరపుకోట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** మండలంలోని శనివారం వినాయకచవితిని ప్రజలు భక్తి శ్రద్దలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు అన్ని గ్రామాలలో వివిధ రూపాలలో వినాయకులు కొలువుదీరి పూజలు అందుకున్నారు. దేశం మొత్తంలో ఎక్కువ శాతం ఇష్టపడి వినాయక చవితిలో పిల్లలు పెద్దలు ఉత్సాహంగా పాల్గొని ఉండ్రాళ్ళు పత్రాలు, పండ్లు సమర్పించి గణేశుని ఆశీస్సులు పొందారు. సాయంత్రం ఇళ్లలో పూజలు అందుకున్కన విగ్రహాలను దగ్గరలని చెరువులు కాలువలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాలలో ఇంకొన్ని రోజులు పూజలు అందుకుని మేళతాళాలు మధ్య బొజ్జగణపయ్య బయలుదేరి నిమజ్జనానికి వెళ్తడు. జ్ఞానాన్ని ప్రసాదించి విఘ్నములు తొలగించి శుభాన్ని కలిగించే గొప్ప దేవుడిగా వినాయకుడు ప్రసిద్ధి.

# తాటిపూడి నీటి మట్టం 295.80

## అప్రమత్తంగా ప్రజలు ఉండాలని హెచ్చరిక



**శృంగవరపుకోట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** గత వారం రోజులుఎగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని తాటిపూడి జలాశయంలోకి బారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో జలాశయం నీటి మట్టం దాదాపు గరిష్ట స్థాయికి చేరువులో ఉంది. జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టం 297 అడుగులు కాగా ప్రస్తుతం నీటిమట్టం 295.80 అడుగులకు చేరుకుంఇ. దీంతో తాటిపూడి జలాశయం ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు అధికారులు అప్రమత్తం అయ్యారు. ఆదివారం ఇరిగేషన్ డిఈ పాండు, ఏఈ తమ్మునాయుడు, గంట్యాడ తహాశీల్దార్ నీలకంఠారావు, ఎస్.ఐ సాయికృష్ణలు తాటిపూడి జలాశయంను పరిశీలించారు. అయితే శనివారం నుంచి మళ్ళీ భారీ వర్షాలు కురుస్తుండటంతో జలాశయంలోకి బారీగా వరదనీరు చేరుకునే అవకాశం ఉందని దీంతో ఏ సమయంలోనైనా గేట్లు తెరిచేందుకు అధికారులు చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. ఈ మేరకు జలావయం కింద ఉన్న ఆయకట్టు గ్రామా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయా గ్రామాల రెవెన్యూ సిబ్బంది ద్వారా సమాచారం తెలియపరుస్తూ ఏ సమయంలోనైనా గేట్లు తెరుస్తామని ముందుగా హెచ్చరికలు జారీ చేసినట్లు తెలుస్తోంది.

# గణనాదుని ఆశిస్సులు అందరిపై ఉండా



**బాడంగి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** ఎరుకుల పాకల గ్రామంలో పాలవలస పార్వతి, పాలవలస ఎంపిటిసి, రాష్ట్ర టీడీపీ ఎస్.టి సెల్ జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలంతా ఎంతో ఐకమత్యంతో శ్రీశ్రీశ్రీ వర సిద్ధి వినాయక చతుర్థిని ఘనంగా జరుపుకుని ఆ గణణాధుని ఆశీస్సులు పొందడం జరిగింది. దశాబ కాలంగా మా గ్రామంలో ఇదదే ఐకమత్యంతో వీధికొకటి విగ్రహం కాకుండా ఊరు మొత్తం కలిసి బొజ్జ గణపయ్య విగ్రహాన్ని తెచ్చుకుని మూడు రోజులు పూజలు జరుపుకుని మూడవ రోజు అన్న సమారాధన జరుపుకుని సాయంత్రం ఆ గణనాధుని అనుపు కార్యక్రమం నిర్వమించడం జరుగుతుంది. ఇదే విధంగా మా గ్రామ పెద్ద పాలవలస గౌరు మొత్తం నాలుగు దేవాలయాలను నిర్మించి మా గ్రామ ప్రజలను ఐకమత్యంతో అందరిని కలిసికట్టుగా భక్తి మార్గం వైసపు నడిపించడంతో మాకెంతో ఆనందంగా ఉందని ఎరుకుల పాకలు గ్రామ ప్రజలు, పెద్దలు, కమిటీ సభ్యులు తెలిపారు.

# గోడ కూలిన బాధితులను పరామర్శించిన లోకం మాధవి



**భోగాపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** మండలంలోని కొల్లిపే, చాకివలస గ్రామాలలో గుడిసెల ప్రహారీ గోడలు కూలిపోవడంతో ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఆదివారం వారిని పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా అందాల్సిన సహాయం అందేటట్లు చేస్తానని భరోసా ఇచ్చారు. పూరి గుడిసెలు కారిపోకుండా తార్పున్‌లు వారికి అందించారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న చంపావతి నది



**మెంటాడ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** మండలంలో జగన్నాథపురం పంచాయతీ ఆనుకుని ఉన్న చంపావతి నది పొర్లిగడ్డ ఆఇవారం ఉధృతంగా ప్రవహిస్తుంఇ. రాకపోకలకు గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు. చినుకు పడితే ఎటు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుంది. గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు ఆసుపత్రికైనా స్కూల్‌కైనా కాలేజ్‌కైనా ఎక్కడికైనా వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. అయితే పంచాయతీ ్రజలు ఈ నది ప్రమాదకర స్థాయిలో అప్పుడప్పుడు ప్రవహిస్తుందని ఇక్కడ ఒక గ్రామం ఉందని పట్టించుకోరా అని చినుకు పడితే ఎటు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆర్.అండ్.బి నుంచి జగన్నాథపురం వరకు కనీసం గ్రావెల్ రోడ్డు అయినా వేస్తారని ఆశిస్తున్నామన్నారు. గతంలో గ్రామానికి వచ్చిన పాలక పక్ష నేతలు చూసిచూడట్లే వ్యవహరిస్తున్నారని పలుమార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లమంటున్నారు. గ్రామ ప్రజలు మరి ఈ పంచాయతీకి ఆనుకుని ఉన్న గ్రామాలలో పాకివలస మూలపాడు పుల్లేటి వలస, గజంగుడ్డ వలస, తదితర గ్రామ ప్రజలు ఈ నది దాటి వెళ్ళాల్సి ఉందని ఇప్పటికైనా సంబందిథ అధికారులు జగన్నాథపురం ఆర్.అండ్.బి రోడ్డు నుంచి గ్రామం వరు కనీసం గ్రావెల్ రోడ్డయినా ఏర్పాటు చేసి గుంతలో గొయ్యిలు కప్పుతారని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నవరాత్రి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి




**మెరకముడిదాం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామంలో ఎటువంటి అల్లర్లు జరగకుండా గణేష్ విగ్రహ ఏర్పాటుకు అనుమతి తప్పనిసరిగా ఉండాలని మెరకముడిదాం పోలీసులు తెలిపారు. ఇష్టాను సారంగా విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం, మండలంలో సుమారు 120 విగ్రహాలను ఏర్పాటు చేసే ఇప్పటివరకు సుమారు 20 విగ్రహాలకు మాత్రమే అనుమతి పత్రాలు పొందారన్నారు. మిగతా వారు కూడా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సిందిగా పోలీసులు కమిటీ వారిని కోరుతున్నారు.

# భారీ వర్షాలు కారణంగా తహశీల్దార్ పర్యటన



**గుర్ల, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** భారీ వర్షాలు కారణంగా మండలంలో తహశీల్దార్ ఆదిలక్ష్మి ఆదివారం గడిగెడ్డ రిజర్వాయర్, జమ్ముపేట, ఎస్.ఎస్.ఆర్. పేట ప్రాంతాలలో పర్యటించి పరిశీలిం చారు. శనివారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా బారీ వర్షాలు కురవడంతో మండలంలో వాగులు, వంకలు పొంగి పోర్లుతు న్నాయి. జిల్లాలో గుర్లమండలంలో అత్యధికంగా 114.8 మిల్లి మీటర్లు వర్షపాతం నమోదైందని వ్యవసాయ అదికారి తిరుపతిరావు తెలిపారు. ఈ నేపథ్యంలో గడిగెడ్డ రిజర్వాయర్ పరిస్థితిని పరిశీలించారు. జమ్ముపేట వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నీరు ప్రవాహం ఎక్కువగా ఉండటంతో నాగళ్లవలస ఆర్టీసీ బస్సు నీటిలో మునిగిపోయింని అక్కడ ఆర్టీసీ సిబ్బందితో మాట్లాడి పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదు. అలాగే చంపావతి నది ఒడ్డున ఉన్న ఎస్.ఎస్.ఆర్.పేట గ్రామస్తులను పునరావాస కేంద్రాకలు వెళ్ళాలని ముందుస్తు చర్యలు చేపట్టారు. ముందుస్తు చర్యలుగా ఎంపిడిఓ కార్యాలయంలో తహశీల్దార్‌తో పాటు పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వేడుకగా వినాయక చవితి



**గజపతినగరం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** మండలంలోని గణపతి నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా దాదాపు అన్ని గ్రామాల్లో వినాయక ఉత్సవాల సందడి నెలకొంది. అలాగే గృమాల్లో కూడా భక్తి శ్రద్దలతో తొలి పూజలు చేపట్టారు. గజపతినగరం పట్టణంలో తయారు చేసిన వినాయక విగ్రహాలను తమ తమ గ్రామాలకు నిర్వాహకులు బారీ ఊరేగింపుగా తీసుకెళ్ళారు. ప్రధానంగా గజపతినగరం వినాయక ఆలయలో నిర్వాహకులు వినాయక విగ్రహాన్ని కొలువు తీర్చారు. స్థానిక బూరెలవీధి, మదరవీధి, దిగువ వీధి, పురిటిపెంట, రైల్వే న్యూ కాలనీ, పురిటిపెంట కాలనీలలో గణనాధుడు కొలువుదీరాడు. గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న తొమ్మిది ట్రాక్టర్లు సీజ్



**చీపురుపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** చీపురుపల్లి పట్టణంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న తొమ్మిది ట్రాక్టర్లను ఇసుకలోడుతో పాటు సీజ్ చేసినట్లు ఎస్.ఐ ఎల్.దామోదరావు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా సుంకిలి వద్దగల నాగావళి నది నుంచి తొమ్మిది ట్రాక్టర్లతో అక్రమ ఇసుకను రాత్రి వేళల్లో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను చీపురుపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గల రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్న భాగాన తన సిబ్బందితో కలిసి నిర్వహిస్తున్న రిక్కీలో భాగంగా పట్టుకున్నట్లు ఎస్.ఐ ఎల్.దామోదరావు తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లతో పాటు తొట్టెలను సీజ్ చేసినట్లు ఆయన వివరించారు. సంకిలి వద్ద నుంచి విశాఖపట్నం ట్రాక్టర్ల ద్వారా అక్రమ ఇసుకను తరలిస్తున్న తొమ్మిది వాహనాలను సీజ్ చేసి మూడు వాహనాలు ఒక్కొక్క కేసు కింద చూపించి తొమ్మిది వానాలకు గాను మూడు ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినట్లు ఆన వివరించారు.

# వర్షానికి విరిగిపడిన చెట్లు



**లక్కవరపుకోట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** మండలంలోని గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నేల బాగా తడిచి నీటి ప్రవహానికి కోతకు గురవ్వడంతో అక్కడక్కడా చెట్టు నేలకు విరిగి పోయి రోడ్డుకు అడ్డంగా పడుతున్నాయి. అలాగే చెరువులు గెడ్డలో నీరు అధికంగా చేరడంతో వాగులు వంకలు పొంగిపోర్లు తున్నాయి. శనివారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల గొల్జం గ్రామంలోకి వెళ్ళి ఆర్.అండ్‌బి రోడ్డుపై చెట్టు విరిగిపోవడంతో తహశీల్దార్ ప్రసాద్‌రావు ఆదేశాల మేరకు విఆర్ఒ ఆర్.ఐలు దగ్గర ఉండి చెట్టును తొలగించారు. అలాగే ఎల్‌కోట పోలీస్టేషన్ చుట్టూ నీరు చేరడంతో ఎస్.ఐ గోపాలరావు జెసిబి ద్వారా నీరు పోలయిఏ మార్గం చేయించారు. బారీ వర్షం కారణంగా స్కూల్‌క్సి సోమవారం శెలవు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# భారీ వర్షాలు.. నీటి మునిగిన పంట పొలాలు



**గజపతినగరం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** శనివారం రాత్రి నుంచి ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట నీట మునిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా మండలంలో వర్షపాతం నమోదైంది. మధుపాడ, పిడిశీల గ్రామాల్లో దాదాపు వరి పొలాల్లో చెరువులను తలపించే విధంగా నీరు చేరింది. అలాగే గజపతినగరం పురిటిపెంట గ్రామాల్లో రోడ్లు బురదమయంగా మారాయి. మెంటాడ రోడ్డు గుంతల్లో నీరు చేరి ప్రమాదకరంగా తయారైంది. చెరువులకు ఎక్కడ గండ్లు పడకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సోమవారం కూడా బారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలపడంతో అధికారులు మరింత అప్రమత్తమయ్యారు.

# మారుమూల గిరిసీమలకు బస్సు సౌకర్యం



**కురుపాం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** మారుమూల గిరిసీమలకు బస్సు సౌకర్యం కల్పించడమే తన ధ్యేయమని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. ఆదివారం మండలంలోని ఉరిడి పంచాయతీ పల్లం బారిడి గ్రామాలకు బస్సు సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుమూల అన్ని ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రంజిత్‌కుమార్, గౌరీ శంకర్, సుబ్బలక్ష్మి, యువరాజు, మన్మధ తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

25 Glorious years

# కాజ్‌వేలు, కల్వర్టులు, వంతెనల వద్ద అప్రమత్తంగా ఉండాలి



**విజయనగరం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త ప్రతినిధి :** భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో కాజ్‌వేలు, వంతెనలు, కల్వర్టులు, రోడ్లపై నుంచి నీటి ప్రవహం జరిగే అవకాశం ఉందని అటువంటి పరిస్థితిల్లో ప్రజలు వాటిపై రాకపోకలు చేయకుండా నియంత్రించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర.అంబెడ్కడర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వాటిని దాటి ప్రయత్నం చేసే అవకాశం ఉంటుందని ఆయా ప్రదేశాల్లో రెవెన్యూ సిబ్బందితో కాపలా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఆదివారం గుర్ల మండం ఆనందపురంలో కాజ్‌వే వద్ద చంపావతి నది ప్రవహాన్ని పరిశీలించారు. ప్రవాహం అధికంగా ఉన్నందున ప్రమాదాలేవీ జరగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు. గుర్ల తహశీల్దార్, చీపురుపల్లి ఆర్డీవోలతో మాట్లాడారు. ఆంధ్ర రిజర్వాయర్ నుంచి ప్రస్తుతం నీటి విడుదల లేనందున చంపావతి పరివాహ ప్రాంతాలకు ముపుపలేదని కాజ్‌వే వద్ద ఇరువైపులా ప్రజలు అంచుల వరకు వెళ్ళకుండా హెచ్చరికగా ఎర్రటి రిబ్బన్ కట్టి ఉంచాలనానరు. యువకులు ప్రవాహం సమీపం వరకు వెళ్ళి సెల్పీలు కోసం ప్రయత్నించకుండా నిరోదించాలని కోరారు. మద్దువలస ప్రాజెక్టు వద్ద పరిస్థితిపై ఆర్డీఒ బి.శాంతితో చర్చించారు. ప్రాజెక్టు నుంచి అధిక పరిమాణంలో నీటిని విడుదల చేస్తే వరద ముంపు నుంచి తప్పించవచ్చని నీటి విడుదలను పెంచాలని సూచించారు. ప్రాజెక్టు నీటిమట్టం ఎట్టి పరిస్థితుల్లోనూ పెరగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ఉదయం తాటిపూడి రిజర్వాయర్‌ను సందర్శించి నీటి నిల్వలను పరిశీలించారు. జలవనరులశాఖ అధికారులతో ప్రాజెక్టు ఇన్ ఫ్లోపై చర్చించారు. నీటిని విడుదల చేసినప్పుడు దిగువ ప్రాంతాల్లో ప్రజానీకాన్ని ముందుగా అప్రమత్తం చేయాలని ఆదేశించారు. నగరంలో పెద్ద చెరువులు ప్రాంతాన్ని కలెక్టర పరిశీలించారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడి చెరువులో వరద నీటి ప్రవాహ పరిస్థితిపై ఆరా తీశారు. వదంతులను నమ్మవద్దని చెరువుకు ఎలాంటి గండి పడలేదని ఈ సదర్భంగా చెప్పారు. దర్మపురి ప్రాంతంలోనూ పర్యటించి చెరువులో నీటి నిల్వలను పరిశీలించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కారం వేదికను కూడా రద్దు చేస్తున్నట్లు చెప్పారు. గుర్ల పర్యటనలో తహాశీల్దార్ ఆదిలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# 30 ఎకరాల్లో వరి పంట నష్టం




**దత్తిరాజేరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** మండలంలోని గడసాం గ్రామంలో తుఫాన్ ప్రభావంతో సుమారు 30 ఎకరాల వరి దుబ్బలు నీటి మునగాయని వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. శనివారం రాత్రి నుంచి కురిసిన వర్షానికి రోడ్లు కొట్టుకు పోయిందిని గ్రామస్తులు తెలిపారు. రోడ్డు పనులలో భాగంగా కల్వర్టు పనులు చేపట్టడంతో పక్క నుంచి మట్టి రోడ్డు వేయడంతో రోడ్డుకి చిన్న మదాలు పెట్టడం వల్ల నీరు పంపలేక రోడ్డు మీద నుంచి నీరు పారడంతో రోడ్డు కొట్టుకుపోవడం వల్ల వరి పంట దెబ్బ తిన్నాదన్నారు. దెబ్బతిన్న రోడ్డును వరి పంటను అధికారులు ఎంపిడివో సుబ్రహ్మణ్యం ఎస్.ఐ దమయంతి, ఇరిగేషన్ అధికారులు వ్యవసాయ సిబ్బంది ఆదివారం పరిశీలించారు. జరిగిన పంట నష్టాలను పై అధికారులు దృష్టికి తీసుకెళ్లి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు మొరపెట్టుకున్న కాంట్రాక్టు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పనుల కారణంగా వరి పంట నష్టం జరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దెబ్బతిన్నవరి పంటకు రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని జనసేన ఆపర్టీ నాయకులు రామచంద్రరావు అధికారులను కోరారు.

# నేలకొరిగిన నిరుపేద గూడు



**మెరకముడిదాం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** మండలంలో గర్భాం గ్రామంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామానికి చెందిన తాళబత్తుల శ్రీను ఇల్లు నేలమట్టమైంది. శ్రీను నిరుపేద కావడంతో గతంలో ఈ ఇంటిని స్నేహితుల సహాయంతో నిర్మించుకున్నాడు. బారీ వర్షాలకు ఒక్కసారి ఇల్లు నేలమట్టం అవ్వడంతో గూడు లేకు నిరాశ్రయుడయ్యాడు. గ్రామంలోని యువత హుటాహుటీన తరలివచ్చి ఇంట్లో ఉన్న సామాగ్రిని మరో ప్రదేశానికి తరలించారు. ప్రబుత్వం తనను ఆదుకుని ఇల్లు నిర్మించాల్సిందిగా వేడుకుంటున్నాడు.

# భారీ వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**చీపురుపల్లి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** గత వారం రోజులుగా మండలంలోని కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జడీపటీసీ వలిరెడ్డి శిరీష, జిల్లా వైఎస్సాపార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాస్‌నాయుడు అన్నారు. ఆదివారం చీపురుపల్లిలో వారు విలేకర్లతో మాట్లాడుతూ ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గణేష్ మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎక్కువగా వర్షాలు పడటం వల్ల విద్యుత్ ప్రమాదాలు సంభవిస్తాయని పిల్లల వీటికి దూరంగా ఉండాలని కోరారు. అధికారులు ప్రభుత్వ స్కూల్ శెలవుగా ప్రకటించినట్లు కలెక్టర్ ప్రకటన చేయడం హర్షణీయమన్నారు. ఎవరికైనా మెడికల్ ఎమర్జీన్సీ కానీ ఇంకా ఎటువంటి సహాయసహకారాలు కావాల్సిన మా వైస్సార్ పార్టీ నాయకులు అందరం అందుబాటులో ఉంటామని ్రజలందరూ ఈ వర్షాలకి జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష్, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు పాల్గొన్నారు.

# నేడు గ్రీవెన్స్ రద్దు : కలెక్టర్ అంబేద్కర్



**విజయనగరం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలో బారీ వర్షాలు కురుస్తుండటంతో సోమవారం కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉండటంతో కలెక్టరేట్‌లో నేడు నిర్వహించాల్సిన ప్రజా వినతుల పరిష్కారం వేదికను రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ప్రకటించారు. ఆర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. అలాగే బారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠవాలలు, కళాశాలలు అంగన్వాడీ కేంద్రాలు ఇతర విదా సంస్థలకు సోమవారం నాడు శెలవు ప్రకటిఉన్నట్లు కలెక్టర తెలిపారు.

# మద్యానికి బానిసా గడ్డిమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**రామభద్రపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త :** మండలంలోని తారపురం గ్రామానికి చెందదిన రేగు తవుడు (59) మద్యానికి బానిసై కుటుంతో కలహం పెట్టుకుని రాత్రి 9 గంటలకు గడ్డి మందు తాగినట్లు భార్య లక్ష్మి, కుమారుడు రేగు మహేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు తవుడుకు వైద్యం నిమిత్తం బాడంగి పిహెచ్‌సి ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం విజయనగరం ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యం పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. ఈ మేరకు ఎ.ఎస్.ఐ రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఊరువాడ గణపతి బొప్పా మోరియా




కంచిలి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : హిందూ సంస్కృతిలో జరుగు మొదటి పూజ విఘ్నేశ్వర పూజ. ఈ పూజకు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ గణనాయకులకు జేజేలు పలుకుతున్నారు. ప్రతి చోట గణపతి బొప్పా మోరియా అంటూ ఉత్సాహంతో పూజల్లో నిమగ్నమయ్యారు. శనివారం వినాయక చవితి సందర్భంగా ఊరు వాడ తేడా లేకుండా ప్రతి చోట ప్రతి ఒక్క హిందువు విఘ్నేశ్వరపూజలో పాల్గొన్నారు.కంచిలిలో నెలకొల్పిన వినాయక విగ్రహాలు ఆకట్టుకున్నాయి. ఎక్కువగా స్టేట్‌బ్యాంక్ ఎదురుగా, చేపల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహాలు బాగా భక్తులకు ఆకట్టుకున్నాయి. బల్యాపుట్టుగ కాలనీ, స్టేట్‌బ్యాంక్ ఎదురుగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను బల్యాపుట్టుగ కాలనీకి చెందిన బి.నారాయణరావు ఇచ్చారు.

## మండలంలో వినాయక మండపాలను సందర్శించిన ఎస్ఐ



కొత్తూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : స్థానిక ఎస్సై ఎం.ఎ.అహ్మద్ మండలంలోని పలు వినాయక మండపాలను ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా జిల్లా ఎస్పీ విధించిన నిబంధనల మేరకు మండపాల నిర్వహణ జరపాలన్నారు. మండపాల వద్ద శబ్ద కాలుష్య నివారణ అదుపులో ఉండాలన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో విద్యుత్ సప్లయ్ ఇతర సమస్యలను దృష్టిలో ఉంచుకుని కమిటీ సభ్యులు, భక్తులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీస్ నిబంధనలకు లోబడి మండపాల వద్ద కార్యకలాపాలు జరుపుకోవాలన్నారు. వినాయక మండపాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. అటువంటి ఘనటలు జరిగితే నిబంధనల ప్రకారం కమిటీ సభ్యులే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అలాగే వినాయక నిమజ్జన సమయంలో కమిటీ సభ్యులు మద్యం సేవించడం, డీజే వంటి శబ్ద కాలుష్యాలు అధికంగా లేకుండా జాగ్రత్తలు తీసుకుని కార్యక్రమాలు సజావుగా జరిగేలా చూసుకోవాలన్నారు. వినాయక మండపాల నిర్వహణ గురించి కమిటీ సభ్యులకు మరిన్ని సూచనలు ఆయన అందించారు. మండలంలోని వినాయకుని మండపాల సందర్శనలో కొత్తూరు ఎస్సై వెంట సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## సముద్ర తీర ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్



రణస్థలం, సెప్టెంబరు 8ప్రభాతవార్త తుఫాన్ కారణంగా రెండు రోజులుగా కురిస్తున్న వర్షాలపై మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు సూచించారు. మండలంలోని సముద్ర తీరప్రాంతాలైన అల్లివలస, జీరుపాలేం గ్రామాల్లో వరద ప్రవాహాలను ఆయన ఆదివారం పరిశీలించారు. మత్స్యకారులంతా వేటకు వెళ్లరాదని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లో నెల్కొన్న పరిస్థితులపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులకు, గ్రామాల ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే సూచించారు. ఆయనతో పాటు కూటమి నాయకులు పిసిని జగన్నాధంనాయుడు, లంక శ్యామలరావు, దుమ్ము ఆశోక్, ముక్కు ఆదినారాయణ, సుంకరి ధనుంజయరావు, తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా కొలువుదీరిన గణనాయకులు



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : మండలంలోని అన్ని గ్రామాల్లోని వాడవాడలా వినాయక చవితి పురస్కరించుకుని శనివారం మండపాలలో గణనాయకులు కొలువుదీరారు. విద్యార్థులు, యువత వరసిద్ధి వినాయక వేడుకల ఘనంగా నిర్వహించారు. మండలంలో కోటబొమ్మాళి, విద్యుత్ నగర్, ప్రకాశనగర్, లఖందిడ్డి, గంగరాం, యలమంచిలి, హరిశ్చంద్రపురం, దంత, కురుడు, పాకివలస, ఊడికలపాడు, నిమ్మాడ తదితర గ్రామాల్లో వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్‌టిఆర్ భవనంలో రాష్ట్ర వ్యవసాయశాఖ, మత్స్యకార, పశుసంవర్ధకశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు భార్య, నిమ్మాడ మాజీ సర్పంచ్ కింజరాపు వియజమాధవి తన కుమారుడు కృష్ణమోహన్‌నాయుడతో కలిసి వినాయకచవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## గ్యాంగ్‌స్టర్ చిత్రం టీజర్ విడుదల



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : ఆర్కియాస్ స్టూడియోస్ బ్యానర్‌పై గంజాయి, డ్రగ్స్ మాదక ద్రవ్యాల నేపథ్యంలో నిర్మించిన గ్యాంగ్‌స్టర్ చిత్రం టీజర్ సీఐ ఎం.చిన్నం నాయుడు లాంఛ్ చేశారు. మున్సిపల్ ఛైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి సోదరుడు ఎదూరు రవికుమార్‌రెడ్డి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. నిర్మాతగా రుషికేష్‌రెడ్డి వ్యవహరించారు. నవీన్ లక్ష్మణ్ సంగీతం అందించారు. తేజ, శాంతి కుమార్ ఫోటోగ్రఫీ అందించారు. ఎడిటర్‌గా అబ్దుల్‌రాజా, ఉప్పాడ దుర్గాప్రసాద్‌రెడ్డి సాహిత్యం అందించారు. హిరోగా రత్తకన్నకు చెందిన తేజ, హిరోయిన్‌గా నీల్‌మీరా వ్యవహరించారు. ఆస్ట్రేలియాలో ఉద్యోగం చేస్తోన్న రవికుమార్‌రెడ్డి సినిమాలపై మక్కువతో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశారు. సొంత ప్రాంతంలో విద్యార్థులు, యువత గంజాయి, డ్రగ్స్ అలవాటు పడుతుండడంతో వారిని చైతన్యపరిచేందుకు ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు చెప్పారు. ఈ నెల 13న రోటరీహాల్‌లో చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు చెప్పారు.

## సామూహికంగా జిల్లేడు ద్రావణం పంపిణీ



కొత్తూరు, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త కొత్తూరు మండలం మాకవరం గ్రామంలో సామూహికంగా రైతులతో తయారు చేయించిన కషాయాన్ని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ జిల్లేడు ద్రావణం ఒక ఎకరానికి 3 లేదా 5 లీటర్లు పంట కాలంలో మూడుసార్లు పిచికారి చేసినట్లయితే ఊరిలో ఎక్కువగా ఆశించే పొటాష్ తెగులతో పాటు ప్రస్తుత వాతావరణ ప్రభావం వలన వరిలో వచ్చే మాగుడు తెగులు కూడా జిల్లేడు ద్రావణం ఉపయోగపడుతుందని మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జగన్ తెలిపారు. ప్రతి రైతు కూడా సొంతంగా తయారు చేసుకుని తక్కువ ఖర్చుతో ఇలాంటి కషాయాల వాడడం వలన పర్యావరణంతో పాటు మానవ ఆరోగ్యం మెరుగుపడుతుందని అలాగే ఎక్కువ విషపూరిత రసాయనాలు ఉపయోగం తగ్గుతుందని జగన్ తెలిపారు. కార్యక్రమంలో ఐసిఆర్‌పి ధనలక్ష్మి, ఎస్.వెంకటరావు, పూనమ్, రమణమ్మలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్ధం విరాళాలు సేకరణ



రాజాం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : విజయవాడలో జరిగిన వరదల భీభత్సం సృష్టించడంతో సర్వం కోల్పోయిన ప్రజానీకానికి ఉడత భక్తితో మా వంతు సహాయం చేస్తామని ముందుకొస్తున్న చిన్నారు. అభం శుభం తెలియని చిన్నారులు విరాళాలు కోసం చందా డబ్బాలు పట్టుకుని ఇంటింటా తిరుగుతూ విరాళాలు సేకరిస్తున్నారు. విజయనగరం జిల్లా రాజాం పట్టణంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. స్థానిక నరసింహనాయుడు కాలనీకి చెందిన చిన్నారులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. చిన్నారుల ఔదర్యం చూసి స్థానికుల హృదయాలు చలించి తమకు కలిగిన మొత్తాన్ని చందాల రూపంలో విరాళాలు అందిస్తున్నారు. ఇలా సేకరించిన విరాళాలతో పాటు తమ వద్ద ఉన్న కిడ్డి బ్యాంకులో దాచుకున్న నగదును కూడా పాఠశాల యాజమాన్యంకి అందజేసి అనంతరం జిల్లా కలెక్టర్ సహాయంతో ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేస్తామని తెలిపారు.

## వినాయక మండపాలను పరిశీలించిన ఎమ్మెల్యే కూన



ఆముదాలవలస, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : మున్సిపాలిటీలో ఉన్న పలు వినాయక విగ్రహాలను ఎమ్మెల్యే కూన రవికుమార్ పరిశీలించారు. వార్డుల్లో ఉన్న అనేక వినాయక మండపాలను పరిశీలించి పూజలు చేశారు. ఎమ్మెల్యేకు పురోహితులు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మనేని గీత, తమ్మినేని విద్యాసాగర్, జశ్వంత్, కూన భారత్, విజయ్, భక్తులు పాల్గొన్నారు.

## చెరువులో పడి గేదె మృతి



రణస్థలం, సెప్టెంబరు 8ప్రభాతవార్త : మండల కేంద్రం జెఆర్‌పురం గ్రామంలో గంగి నాగమణికి చెందిన గేదె ప్రమాదవశాత్తు చెరువులో పడి ఆదివారం మృతి చెందింది. అల్పపీడనం కారణంగా చెరువు గట్టు జారుగా ఉండటంతో గేదె ప్రమాదవశాత్తు చెరువులోకి జారిపడి మృతి చెందింది. రూ.70వేలు విలువ గల గేదె మృతి చెందడంతో పాడి రైతు కుటుంబానికి ఆర్థికంగా తీవ్రనష్టం వాటిల్లింది. ప్రభుత్వం ఆదుకోవాలని పాడి రైతు గంగి నాగమణి కుటుంబం కోరింది. రణస్థలం పశుసంవర్ధకశాఖ ఏడీ బి.దుర్గారావు, పశుసంవర్ధకశాఖ వైద్యులు చంద్రశేఖర్, లావణ్య, గాయత్రి, వీఆర్వో దేవి, అసిస్టెంట్ జే సాయి సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన గేదెను పరిశీలించారు.

## మనబడి అసోసియేషన్ సభ్యులకు యువత సన్మానం



సంతబొమ్మాళి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : ఎక్కడ ఏ అవసరం ఉన్నా మేమున్నామంటూ ముందుకొచ్చి వారికి చేయూత అందించి ఆదుకోవడంలో ముందు వరుసలో ఉండే స్వచ్ఛంద సంస్థ మనబడి వెల్ఫేర్ అసోసియేషన్. ఈ సంస్థ గత కొన్నేళ్లుగా సంత బొమ్మాళి మండలంతో పాటు జిల్లాలోని చాలా మంది అభాగ్యులను ఆదుకుని వారికి అండగా నిలిచారు. ఈ సంస్థ సంతబొమ్మాళి మండలం, వల్లేవలస కేంద్ర స్థానంగా పని చేస్తోంది. ఈ సంస్థ చేసిన సేవలకు గాను సంస్థ ప్రతినిధులు రెడ్డి సూచిబాబు మాస్టర్, గేదెల శివారెడ్డి, ఇప్పిలి అప్పన్నలను యరకన్నపేట గ్రామపెద్దలు, యువత దుశ్శాలువ, పూలదండలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. సంస్థ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి సూరిబాబు మాట్లాడుతూ సన్మానాలు బాధ్యతలను పెంచుతాయి, మరింత మంది యువకులు సంస్థలో చేరాలి. సంపాదనలో కొంత సొమ్ము సేవ కార్యక్రమాలకు దానంచ ఏయడం అలవాటు చేసుకోవాలన్నారు. పిల్లలను చదివించుకోలేని, అనారోగ్యంతో బాధ పడుతున్న, ఇల్లు గడవని కుటుంబాలకు సంస్థ ఎల్లవేళలా సేవలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ఏదూరు చిన్న, శంకర్‌రెడ్డి, ఈశ్వరరావు, అబ్బారెడ్డి, చంద్రశేఖర్, వెంకట్‌రెడ్డి, మాధవ్, తరుణ్, భరత్‌లు పాల్గొన్నారు.

## పాయితారిలో రేషన్ డిపో ప్రారంబించిన ఎమ్మెల్యే



ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : కొళిగాం ప్రాదేశికం పాయితారి పంచాయతీలో నూతనంగా రేషన్ డిపోను ఏర్పాటు చేశారు. ఈ డిపోను ఎమ్మెల్యే బెందాళం అశోక్ ప్రారంభించారు. వలపల తులసి రేషన్ డీలర్‌గా ఈ డిపో ఏర్పాటైంది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు, మాజీ ఎఎంసి చైర్మన్ సాడి సహదేవరెడ్డి, దక్కత కామేశ్వరరావు, మేరుగు సూర్యనారాయణరెడ్డి, లోపింటి పద్మనాభం, పెదిని బాబ్జీ, గిన్ని బాలరాజు, దూపాన సూర్యనారాయణ, దక్కత రామారావు, ప్రకాష్ చంద్రనాయక్, బదకల లోహిదాస్, మేరుగు నారాయణ, పరశురాం, దుర్యోధన, వడ్డిన కురాస్వామి, గణపతి, వలపల నరహరి, నందికి జాని, తదితరులు పాల్గొన్నారు.

## వేప చెట్టు నుండి కారుతున్న పాలు

### - తండోప దండాలుగా తరలి వెళ్లిన జనాలు




సంతబొమ్మాళి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : ఓ అమ్మవారి గుడి ప్రాంగణం సన్నిధిలో ఉన్న వేపచెట్టుకు పాలు కారుతున్న సంఘటన సంతబొమ్మాళి మండలంలో చోటు చేసుకుంది. ఈ వింత చూసేందుకు గ్రామస్తులతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు తండోప తండాలుగా తరలి వెళ్లారు. వడ్డివాడ గ్రామ పంచాయతీ పరిధిలో దాసరిపేట గ్రామంలో మూగమ్మ అమ్మవారి గుడి ప్రాంగణంలో ఉన్న వేపచెట్టు నుంచి ఆదివారం పాలు లాంటి ద్రవం కారుతోంది. ఆ వింతను చూసేందుకు పెద్దసంఖ్యలో వెళ్లారు. వేచెట్టుకి పాలు రావడం నిజంగా ఈ ప్రాంత వాసులు పూజలు చేశారు. కొందరు కారుతున్న పాలును ఒక పాత్రలో నింపారు. మరి కొంతమంది చెట్టు నుంచి పాలు కారుతున్న ఆ విచిత్రాన్ని మొబైల్‌లో రికార్డు చేస్తున్నారు. విరామం లేకుండా పాలు కారడం చూసి ఇది నిజంగా దైవ మహిమే అంటూ వేపచెట్టు అంటేనే అమ్మవారిగా భావించే ప్రజలు అనేక మంది మహిళలు వేపచెట్టుకు పసుపు, కుంకుమ రాసి పూలు పెట్టి పూజలు చేస్తున్నారు. వినాయకచవితి సందర్భంలో వేపచెట్టుకు పాలు కారడం శుభ సూచికమని మహిళలు చెబుతున్నారు. ఈ విషయం వృక్ష శాస్త్ర నిపుణులు దృష్టికి తీసుకు వెళ్లగా ఇలాంటి సంఘటనలు చాలా చోట్ల జరుగుతున్నాయని ఇది సర్వసాధారణంగా జరుగుతున్నాయన్నారు. వేపచెట్టుకు పాలు లాంటి ద్రవం కారడానికి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ కారణమని ఆయన అంటున్నారు.

## వంశదార నది వరద ఉధృతిని పరిశీలించిన నాయకులు



పాతపట్నం, సెప్టెంబర్ 8 ప్రభావార్త : వంశధార నదిలో వరద ఉధృతి పెరుగుతుందని మరింత వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున నది పరివాహక ప్రాంతంలో గల ప్రజలకు మరియు పశువులను సురక్షిత ప్రాంతంలో ఉండేలా చర్యలు తీసుకోవాలి, అధికారులంతా గ్రామాల్లో గల ప్రజలకు సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రజలంతా సౌకర్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, కార్యకర్తలు నిత్యం పరిస్థితులను తెలుసుకుని ప్రజలకు అండగా ఉండాలని అవసరమైన వాళ్లు క్యాంపు కార్యాలయంలో ఉన్న 6303045925, 9063970079, 8008717570, 8985808888, 9866107476, 9502514547 నెంబర్లుకు కాల్ చేయాలని కోరారు. పరిశీలించిన వారిలో తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్, గొట్టా బ్యారేజ్ అధికారులు, హిరమండలం, పాతపట్నం మండల అధ్యక్షులు, ఎంపీపీ ప్రతినిధి తూలుగు తిరుపతిరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నీట మునిగిన పంట పొలాలు



సంతకవిటి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : మండలంలో శనివారం రాత్రి నుంచి ప్రారంభమైన వర్షం ఆదివారం కూడా ఎడతెరిపి లేకుండా పడుతుండడంతో నీరు పొంగి పొర్లి ఏరులై పారుతోంది. కాకరపల్లి, మందరాడ, చిత్తారపురం పంట పొలాలు మునిగి నీటి పాలయ్యాయి. అలాగే సంతకవిటి నుంచి పొందూరు వైపు వెళ్లే రోడ్డు సిరిపురం వద్ద గెడ్డ బాగా పొంగి బ్రిడ్జిపై నుంచి నీరు పడడం వల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సిరిపురం గ్రామస్తులు పొందూరు వైపు వాహనాలు వెళ్లకుండా రోడ్డుపై కర్రలు పెట్టడం జరిగింది. సిరిపురం గెడ్డ బ్రిడ్జిపై నుంచి మూడు అడుగులు ఎత్తులో నీరు ప్రవహిస్తోంది. దీని వల్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. సోమవారం కూడా ఈ వర్షం పడితే పంట పొలాలకు ఇబ్బంది అవుతుందని రైతులు బాధ పడుతున్నారు.

## తుఫాన్‌పై అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాన్ వల్ల మండలంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అందుకే ప్రజలను అప్రమత్తం చేసి అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేకాధికారి ఆర్.గడ్డెమ్మ అన్నారు. ఆమె ఆది వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెవెన్యూ, మండల పరిషత్ కార్యాలయ సిబ్బందితో కలిసి మాట్లా డుతూ మండలంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచిం చారు. ప్రజలందరు సురక్షితమైన ప్రదేశంలో ఉండాలని అవసరమైతే తప్ప బయటకు రాకూడదన్నారు. పశువులకు సురక్షితమైన ప్రదేశంలో ఉంచాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఆర్.మధు, ఈఓపిఆర్‌డి బి.రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలెవ్వరూ కాజ్‌వే మీద వెళ్లవద్దు : ఎస్ఐ



పాతపట్నం, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : పాతపట్నంలో ప్రస్తుతం కురుస్తున్న వర్షం కారణంగా మహేంద్రతనయ నదిలో నీటి ప్రవాహం వలన కాపు గోపాలపురం గ్రామం వద్ద కాజ్‌వేపై నీటి ప్రవాహం పైకి రావడం వల్ల రాకపోకలు ప్రస్తుతానికి తగ్గాయి. పాతపట్నం ఎస్సై తన సిబ్బందితో కలిసి సందర్శించి ప్రజలెవ్వరూ కాజ్‌వే మీద నుంచి వెళ్లవద్దని సూచించారు.

# శ్రీకాకుళం వార్త



## భారీ వర్షాలతో ప్రజలు ఇక్కట్లు



ఆముదాలవలస, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : మున్సిపాలిటీలో, మండలంలోని పలు వార్డుల్లో, గ్రామాల్లో గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఎటు చూసినా వర్షాలతో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. మున్సిపాలిటీలోని కాలువల్లో నీరు నిండడంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. రోడ్లన్నీ గుంతల్లో నీరు ఉండడంతో చాలా మంది ప్రయాణీకులు గుంతలు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. రెండు రోజుల నుంచి వర్షాలు ఎడతెరిపి లేకుండా పడడంతో ప్రజలు ఇబ్బందులు వర్ణణాతీతం. మండలంలోని రాధాకృష్ణపురం గ్రామంలో కె.కృష్ణమాచారి ఇంటిలో నీరు ప్రవహించడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురవుతున్నారు. ఇటీవల రోడ్లు వేసి కాలువలు నిర్మించకపోవడం వల్ల వర్షాలు పడితే ఇళ్లలోకి నీరు ప్రవహిస్తోందని ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోవడం లేదని రాధాకృష్ణపురం గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సమయంలో మేము ఇంట్లోకి నీరు రావడంతో ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితి నెలకొందని ఆ గ్రామానికి చెందిన కె.రమేష్ తదితరులు ఆందోలన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్కడున్న ప్రజలను ఆదుకోవాలని ఆయా గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు. గత రెండు రోజుల నుంచి వర్షాల వల్ల కనీసం నిద్రాహారాలు కూడా లేవని రాధాకృష్ణపురం గ్రామానికి చెందిన కనిమెల్ల కృష్ణమాచారి కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తన ఇంటిలో ఉన్న నీరును బయటకు తీసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

### ఎమ్మెల్యే ఆదేశాలతో

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన మండల నేతలు



కొత్తూరు, సెప్టెంబర్ 8 ప్రభావార్త : ఉపరితల ఆవర్తనంతో కురుస్తున్న వర్షాల కారణంగా వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు కొత్తూరు మండల తెలుగుదేశం నేతలు ఆదివారం లోతట్టు ప్రాంతాలతో పాటు రిజర్వాయర్ వరద ఉధృతిని పరిశీలించారు. నది పరివాహక, రిజర్వాయర్, లోతట్టు ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దేశం నేతలు స్థానిక ఎమ్మెల్యే ఎంజీఆర్ మాటగా ప్రజలకు సూచించారు. రిజర్వాయర్‌లో వరద ఉధృతి మరింత అవకాశం మెండుగా ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నది పరివాహక ప్రాంతంలో గల ప్రజలకు మరియు పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు తీసుకోవాలని, దేశం నేతలు అధికారులకు సూచించారు. అధికారులంతా గ్రామాల్లో గల ప్రజలకు సురక్షిత ప్రాంతాలకు తరలించి ప్రజలంతా సౌకర్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, కార్యకర్తలు నిత్యం పరిస్థితులను తెలుసుకుని ప్రజలకు అండగా ఉండాలని అవసరమైన వాళ్లు క్యాంపు కార్యాలయంలో ఉన్న 6303045925, 9063970079, 8008717570, 8985808888, 9866107476, 9502514547 నెంబర్లుకు కాల్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరిశ్చంద్రపురంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



కోటబొమ్మాళి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : మండలంలో గల హరిశ్చంద్రపురం పంచాయతీలో గల చిన్న హరిశ్చంద్రపురం గ్రామంలో శనివారం వినాయక చవితి సందర్భంగా గ్రామస్తులు ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహించారు. పండగ పూట అందరు ఇంటి వ్దనే ఉండడంతో యువత, గ్రామస్తులు వీధుల్లో చెత్తా చెదారం పారబోసి ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహించారు.

## మండలస్థాయి అధికారులతో అత్యవసర సమావేశం



కంచిలి, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో వాయుగుండం ప్రభావంతో జిల్లాలో ఈ నెల 7, 8, 9 తేదీల్లో భారీ వర్షసూచన ఉన్నందున ఆరెంజ్ అలర్ట్ జారీ చేసియున్నందున కలెక్టర్ ఆదేశాల మేరకు అత్యవసర సమావేం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. 8, 9, 10 ఈ మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని, వినాయక చవితి ఉత్సవాల్లో వేసిన షామియానాలు, పండల్స్ గట్టిగా ఉన్నవి లేనివి మీ ఈఏ ద్వారా చెక్ చేసుకుని వర్షాలు పడే సమయంలో ప్రజలు ఎవరూ అందులో వుండకుండా సురక్షిత ప్రాంతాల్లో వుండే విధంగా చూడవలెను. వినాయక నిమజ్జనం జరుపునప్పుడు కూడా చెరువులు, ఏరుల్లో దిగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. మెడికల్ అండ్ శానిటేషన్ చూసుకోమని, త్రాగునీరు క్లోరినేషన్ చేయించ వలెనని, గ్రామాల్లో ఎటువంటి డామేజ్‌లు జరిగినా వెంటనే ఆ వివరాలను కార్యాలయానికి తెలియజేయ వలెనని ప్రజలను అప్రమత్తంగా చేయాల్సిందిగా దండోరా ద్వారా తెలియజేయాల్సిందిగా తెలిపారు.

## నతీ తీర ప్రాంతాల్లో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి



బూర్జ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : నాగావళి నది తీర ప్రాంతాల్లో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆముదాలవలస శాసనసభ్యులు కూన రవి కుమార్ ఆదేశించారు. ఆదివారం మండల కేంద్రమైన బూర్జ గంగువీధిలో నాగావళి నదిలో నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ప్రస్తుతం ఎగువ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తుండడం వలన నాగావళి నది ఉగ్ర రూపం దాల్చి వరదలు సంభవించే పరిస్థితి నెలకొంటుందన్నారు. బూర్జలో కరకట్టలు లేకపోవడం వలన నాగావళి నది నీరు గ్రామంలోకి వచ్చే అవకాశం ఉందని, ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న భయంతో నాగావళి నదీ తీర ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. రెవెన్యూ అధికారులతో పాటు ఇతర సిబ్బంది కూడా ఎల్లవేళలా ఆ ప్రాంతాల్లో అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందివ్వాలన్నారు. అవసరమైతే లోతట్టు ప్రాంత ప్రజలను తరలించడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నెపు రామకృష్ణనాయుడు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ సీపీఆర్ నేర్చుకోవాలి




కోటబొమ్మాళి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త : ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువ శాతం గుండెపోటు వచ్చిన వ్యక్తికి వెంటనే సీపీఆర్ చేస్తే అతను గుండె మళ్లీ పని చేస్తుందని అందుకే ప్రతి ఒక్కరు సీపీఆర్ నేర్చుకోవాలని, ఫిజియోథెరపి డాక్టర్ లఖినేని సంధ్యారాణి అన్నారు. ఆమె శనివారం స్థానిక విద్యుత్ నగర్‌లో నివాసముంటున్న చిన్నప్పన్న ఆకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. వెంటనే ఆమె పరిశీలించి గుండె ఆగిందని గుర్తించి ఆయనకు సీపీఆర్ చేశారు. దీంతో వెంటనే ఆయన గుండె కొట్టుకోవడంతో లేచి కూర్చున్నాడు. ఆమె నరసన్నపేట, కోటబొమ్మాళిలో ఫిజియోథెరపీ వైద్యులుగా పని చేస్తున్నారు. ఆమె విద్యుత్ నగర్‌కు చెందిన ప్రముఖ న్యాయవాధి శ్రీనివాసరావు కుమార్తె, ప్రముఖ పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ సోదరి కావడంతో ఈ విషయం సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొట్టడంతో ఆమెకు పెద్దఎత్తున అభినందనలు తెలిపారు.



## ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో.. బోణీ కొట్టిన భారత్ హాకీ టీమ్

**ఢిల్లీ:** పారిస్‌ఒలింపిక్స్‌లో కాంస్యంతో చరిత్ర సృష్టించిన భారత్ పురుషుల హాకీ జట్టు మరో టైటిల్ వేటను విజయంతో మొదలెట్టింది. విశ్వ క్రీడల తర్వాత ఆడుతున్న తొలి టోర్నీలో పంజా విసిరింది. ఆదివారం ప్రారంభమైన ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ-2024లో టీమిండియా బోణీ కొట్టింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ అద్భుతంగా ఆడి 3-0తో చైనాను చిత్తుగా ఓడించింది. ఆట ఆరంభంలోనే చైనా ఆటగాళ్ల కౌంటర్ అటాక్‌తో భయపెట్టారు. కానీ భారత్ డిఫెన్స్ వాళ్లను సమర్థవంతంగా అడ్డుకుంది. అభిషేక్ సింగ్5వ నిముషంలోనే గోల్ కొట్టి భారత్ ఆదిక్యాన్ని 1-0కు పెంచాడు. ఆ తర్వాత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలచలేకపోయాడు. అయితేనేమి ఆ వెంటనే సుఖ్‌జీత్, ఉత్తమ్‌లు తలా ఒక గోల్‌కొట్టడంతో భారత్ 3-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఆఖర్లో చైనా ఆటగాళ్లు గోల్ కొట్టేందుకు ఎంతో ప్రయత్నించి పెనాల్టీ కార్నర్‌లతో పరువు కాపాడుకోవాలని చూశారు. కానీ భారత్ డిఫెన్స్ వాళ్ల ఎత్తులను చిత్తు చేసింది. తర్వాతి మ్యాచ్‌లో భారత్ జట్టు ఈ నెల 9వ తేదీన జపాన్‌తో తలపడనుంది.

# పారాలింపిక్స్‌లో ముగిసిన భారత్ పతకాల వేట

### 29 పతకాలతో 18వ స్థానంలో భారత్

### అత్యధికంగా 219 పతకాలతో అగ్రస్థానంలో చైనా

### రెండు, మూడు స్థానాల్లో బ్రిటన్, అమెరికా




**ఢిల్లీ:** పారాలింపిక్స్ గేమ్స్-2024లో భారత్ పతకాల వేట ముగిసింది. ఇందులో భాగంగా ఆదివారం చివరి రోజు పూజా ఓజా చివరి అథ్లెట్‌గా నిలిచింది. ఓజా మహిళల కయాక్ 200 మీటర్ల ఫైనల్‌కు అర్హత సాధించడంలో విఫలం కావడంతో పతకాల పోటీ నుండి నిష్క్రమించింది. దీంతో ఈ పారాలింపిక్స్‌లో భారత్ ఖాతాలో పతకాల సంఖ్య 29 వద్ద ముగిసింది. ఇక ఈ పారిలింపిక్స్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా భారత్ పతకాల మోత మోగించింది. స్విట్జర్లాండ్, బెల్జియం, దక్షిణ కొరియా, టర్కీ, అర్జెంటీనా అగ్రశ్రేణి దేశాలను ఓడించి పారిస్ పారా గేమ్స్‌ను ప్రపంచంలోని టాప్ 20 దేశాల జాబితాలో భారత్ చేరింది.

ఈ పారాలింపిక్స్‌లో భారత్‌కు మొత్తం 29 పతకాలు లభించగా, ఇందులో 7 స్వర్ణం, 9 రజతం, 13 కాంస్య పతకాలు ఉన్నాయి. పారాలింపిక్స్ పతకాల పట్టికలో భారత్ 18వ స్థానానికి చేరింది. ఈ పాలింపిక్స్‌లో 219 పతకాలతో (స్వర్ణం 94, రజతం 75, కాంస్యం 50) చైనా అగ్ర స్థానంలో ఉండగా, 124 పతకాలు (49 స్వర్ణం, 44 రజతం, 31 కాంస్యం)తో బ్రిటన్ రెండో స్థానం, 104 పతకాలతో (36 స్వర్ణం, 41 రజతం, 27 కాంస్యం) అమెరికా మూడో స్థానంలో నిలిచింది. ఈ ఈవెంట్‌లో విజయం సాధించడానికి పోటీ పడిన పాకిస్తాన్ పతకాల పట్టికలో 79వ స్థానంతో ముగించింది. ఇక పారాలింపిక్స్‌లో భాగంగా భారత్‌కు మరో స్వర్ణ పతకం, కాంస్య పతకం లభించింది. దీంతో భారత్ ఖాతాలో పతకాల సంఖ్య 29కి చేరింది. పురుషుల జావెలిన్ త్రో ఎఫ్-41 విభాగంలో నవదీప్ సింగ్ ఈ గోల్డ్ మెడల్‌ను దక్కించుకున్నాడు. అయిత అనూహ్య పరిణామాల నేపథ్యంలో నవదీప్‌కు ఈ స్వర్ణ పతకం చేరింది. భారత్ కాలమానం ప్రకారం ఆదివారం తెల్లవారుఝామున జరిగిన ఫైనల్లో 47.32 మీటర్ల త్రో విసిరిన నవదీప్, తొలుత రెండో స్థానంలో నిలిచి రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇదే విభాగంలో ఇరాన్‌కు చెందిన అథ్లెట్ సదేగ్ బీత్ సయా 47.64 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానంలో నిలిచాడు. అయితే అంతర్జాతీయ పారాలింపిక్స్ కమిటీ నిబంధనలు ఉల్లంఘించినందుకు సదేగ్‌పై అనర్హత వేటు పడింది. ఈ ఈవెంట్‌లో రెండు సార్లు అతడు ఎల్లో కార్డ్ అందుకున్నాడు. ఫలితంగా ఆఖరి రెండో కార్డ్‌తో పతకానికి అనర్హుడయ్యాడు. అనూహ్యంగా అతనిపై వేటు పడటంతో తదుపరి రెండో స్థానంలో నిలిచిన నవదీప్‌కు రజత పతకం కాస్తా స్వర్ణంగా మారింది. కాగా పారాలింపిక్ కమిటీ 8.1 నియమం ప్రకారం క్రీడల్లో అథ్లెట్ దురుసు ప్రవర్తన, రాజకీయ పార్టీలకు సంబంధించిన గుర్తులు ప్రదర్శించడం నిషేధం. ఒకవేళ ఈ నిబంధనలను అథ్లెట్లు ఉల్లంఘిస్తే రెండు పసుపు కార్డులు అందుకుంటారు. ఫలితంగా రెడ్ కార్డు (అనర్హత) ఎదుర్కోవాల్సిన ఉంటుంది. ఈ విధంగానే సదేగ్‌పై అనర్హత వేటు పడటంతో భారత్‌కు కలిసొచ్చింది. అలాగే మహిళల టీ13 విభాగంలో సిమ్రన్ శర్మ కంచు మోత మోగించింది. సిమ్రాన్ 200 మీటర్ల టీ 12 ఫైనల్ రేసులో 24.75 సెకన్లలో పూర్తి చేసి మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకం గెలిచింది. 100 మీటర్ల పరుగు పందెంలో పతకాన్ని చేజార్చుకున్న సిమ్రాన్ 200 మీటర్ల రేసులో సత్తా చాటింది.

**భారత్‌కు స్వర్ణం సాధించింది వీరే**

కాగా పారాలింపిక్స్‌లో స్వర్ణం సాధించిన భారత్ అథ్లెట్లలో భారత్ అథ్లెట్లలో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో అవనీ లేఖరా, పారా బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్‌లో నితేశ్ కుమార్, పురుషుల జావెలిన్ త్రోలో సుమిత్ అంటిల్, పారా ఆర్చరీ పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఓపెన్‌లో హర్వీందర్ సింగ్, పారా అథ్లెటిక్స్ పురుషుల క్లబ్ త్రోలో ధరంబీర్, పురుషుల హై జంప్ టీ 64 విభాగంలో పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్, పురుషుల జావెలిన్ త్రో ఎఫ్-41 విభాగంలో నవదీప్ సింగ్ ఉన్నారు.



## టి20 సిరీస్ ఆసీస్ క్లీన్ స్వీప్

### స్కాట్లాండ్‌పై 6 వికెట్ల తేడాతో ఘన విజయం

**ఢిల్లీ:** టీ20 సిరీస్‌ను ఆస్ట్రేలియా కైవసం చేసుకుంది. ఎడిన్‌బర్గ్ వేదికగా స్కాట్లాండ్‌తో జరిగిన మూడో టీ20లో 6 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆసిస్ క్లీన్‌స్వీప్ చేసింది. ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్కాటిష్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. స్కాట్లాండ్ బ్యాటరల్లలో బ్రాండెన్ మెక్‌కల్లమ్ 56 పరుగులతో అర్థ సెంచరీ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో కామెరూన్ గ్రీన్ 3 వికెట్లతో సత్తా చాటగా, హార్డీ, అబాట్ తలా రెండు వికెట్లు సాధించారు. అనంతరం 150 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 16.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయిఛేదించింది.బౌలింగ్‌లో అదరగొట్టిన గ్రీన్, బ్యాటింగ్‌లోనూ దుమ్మురేపాడు. 23 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్సల సాయంతో 62 పరుగులతో అర్థ చెంచరీ చేసి అజేయంగా నిలిచాడు. అతడితో పాటు, మార్ష్ 31పరుగులు చేశాడు. స్కాట్లాండ్ బౌలర్లలో బ్రాడ్లీ క్యూరీ2 వికెట్లుపడగొట్టగా, సోలే, జర్విన్ తలా వికెట్ సాధించారు. ఇక ఈ సిరీస్‌లో విజయం సాధించిన కంగారులు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మూడు టీ 20, మూడు వన్డేల సిరీస్‌తో ఇంగ్లడ్‌తో ఆస్ట్రేలియా తలపడనుంది.

## దులీప్ ట్రోఫీలో ఇండియా బి విజయం



**ఢిల్లీ:** దులీప్ ట్రోఫీ తొలి మ్యాచ్ నాలుగు రోజుల్లోనే ముగిసింది. బెంగుళూరు వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఇండియా-ఏపై ఇండియా-బి విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇండియా-బి బ్యాటర్ ముషీర్ ఖాన్ భారీ శతకంతో 181 పరుగు చేసి విజృంభించడంతో తొలి ఇన్నింగ్స్‌లో 321 పరుగులు చేసింది. 94 పరుగులకే 7 వికెట్లు కోల్పోయిన జట్టును 56 పరుగులు చేసిన నవదీప్ సైనీ సహకారంతో ముషీర్ ఆదుకున్నాడు. ఇండియా-ఏ బౌలర్లలో ఆకాశ్‌దీప్ 4 వికెట్లు, ఖలీల్ అహ్మద్ 2 వికెట్లు, ఆవేశ్ ఖాన్ 2 వికెట్లు, కుల్దీప్ యాదవ్ ఒక వికెట్టు పడగొట్టారు.

### భారీ శతకంతో విజృంభించిన ముషీర్ ఖాన్

ఇండియా-బి బౌలర్లు కలిసికట్టుగా రాణించడంతో ఇండియా-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 231 పరుగులకు ఆలౌట్ అయింది. ముఖేశ్ కుమార్ 3 వికెట్లు, నవ్‌దీప్ సైనీ 3 వికెట్లు, సాయికిషోర్ 2 వికెట్లు, యశ్‌దయాల్, సుందర్ చెరో వికెట్ పడగొట్టారు. ఇండియా-ఏ ఇన్నింగ్స్‌లో కేఎల్ రాహుల్ 37 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే ఇండియా-ఏ బౌలర్లలో ఆకాశ్‌దీప్ 5 వికెట్లతో రాణించడంతో ఇండియా-బి రెండో ఇన్నింగ్స్‌లో 184 పరుగులకు ఆలౌట్ అయింది. ఖలీల్ అహ్మద్ 3 వికెట్లు, ఆవేశ్ ఖాన్, తనుశ్ కోటియన్ తలో వికెట్ తీసుకున్నారు. ఇండియా-బి ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ 61 పరుగులు, సర్ఫరాజ్ ఖాన్ 46 పరుగలతో రాణించారు. వికెట్ కీపర్ ధృవ్ జురెల్ ఏడు క్యాచ్‌లు పట్టుకున్నాడు. ఇక 275 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దగిన ఇండియా-ఏ ఆది నుండి క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయి ఓటమి పాలైంది. ఆ జట్టు 198 పరుగులకు ఆలౌట్ అయి, 76 పరుగుల తేడాతో పరాజయాన్ని ఎదుర్కొంది. కెఎల్ రాహుల్ 57 పరుగులతో ఇండియా-ఏను ఆదుకునేందుకు విఫలయత్నం చేశాడు. ఆఖర్లో ఆకాశ్‌దీప్ వేగంగా 43 పరుగులు సాధించినప్పటికీ జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఇండియా-బి బౌలర్లలో యశ్ దయాల్ 3 వికెట్లు, ముకేశ్ కుమార్, నవ్‌దీప్ సైనపీ తలో 2 వికెట్టు, నితీశ్‌రెడ్డి, సుందర్ చెరో వికెట్ పడగొట్టారు.



## యుఎస్ ఓపెన్ విజేతగా సబలెంక

**ఢిల్లీ:** యుఎస్ ఓపెన్-2024 మహిళల ఛాంపియన్‌గా అరీనా సబలెంక నిలిచింది. ఫైనల్స్‌లో అమెరికాకు చెందిన జెస్సికా పెగులాపై 7-5, 7-5 తేడాతో సబలెంక గెలుపు సాధించింది. దీంతో తన కెరీర్‌లో తొలిసారి యూఎస్ ఓపెన్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ట్రోఫిని అందుకున్న వెంటనే కోర్టంతా తిరుగుతూ ఆమె ఉద్వేగానికి గురయింది. ప్రపంచ నంబర్ 2 ర్యాంకర్ అయిన సబలెంక గత యూఎస్ ఓపెన్ ఫైనల్స్‌కు చేరినప్పటకీ ఆమె టైటిల్‌ను సాధించ లేకపోయింది.

కోకో గాఫ్ చేతిలో ఓటమి చవిచూసింది. అయితే ఇప్పుడు ఈ యూఎస్ ఓపెన్‌ను గెలిచిన 26 ఏండ్ల బెలారస్ క్రీడాకారిణి సబలెంక తన గ్రాండ్ స్లామ్‌ల సంఖ్యను మూడుకు చేర్చింది. 2023, 2024లో సబలెంక ఆస్ట్రేలియన్ ఓపెన్ ఛాంపియన్‌షిప్ నెగ్గింది.

# వాణిజ్యం

## నేడే జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:** హెల్త్ అండ్ లైఫ్ ప్రీమియంలపై 18శాతం జిఎస్‌టిని తగ్గించడంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలోని జిఎస్‌టి కౌన్సిల్ అనేక ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడానికి సోమవారం సమావేశం కానుంది. ఇన్సూరెన్స్ ప్రీమియంలపై పన్ను భారాన్ని తగ్గించడానికి దేశవ్యాప్తంగా మద్దతు పెరుగుతున్నప్పటికీ, ప్రయోజనాలు వాస్తవానికి పాలసీదారులకు చేరుతాయా లేదా బీమా కంపెనీల వద్దనే ఉంటాయా అనే దానిపై ఆందోళనలు కొనసాగుతున్నాయి.




జిఎస్‌టిని తగ్గించినప్పటికీ బీమా సంస్థలు ఆర్థిక ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేయకుండా ఉంచవచ్చు. దేశంలోని ఇన్సూరెన్స్ కంపెనీలు కరోనా తర్వాత పాలసీ క్లెయిమ్స్ పెరిగిన వేళ తమ పాలసీ ప్రీమియంలను పెంచాయి. జిఎస్‌టి తగ్గించబడినా కూడా ఈ పద్ధతి కొనసాగు తుందని చాలా మంది మంత్రులు భయపడుతున్నారు. లాభదాయక నిరోధక చట్టాలు ఇకపై సక్రమంగా లేనందున, పన్ను తగ్గింపు పాలసీదారులకు తక్కువ ప్రీమియంలకు దారితీస్తుందనే హామీ చాలా తక్కువగా ఉంది. రూ.50 వేల నుంచి రూ.60 వేల మధ్య వార్షిక ప్రీమియంలతో బీమా పాలసీలకు పన్ను మినహాయింపు అందించడం అనేది చర్చలో ఉన్న ఒక ప్రతిపాదన. ఇది చాలా మధ్యతరగతి కుటుంబాలకు పెద్దగా సహాయం చేయకపోవచ్చు. నలుగురితో కూడిన సాధారణ కుటుంబం తరచుగా రూ.15 లక్షల కవర్‌తో ఆరోగ్య ఈబీమా పాలసీ కోసం దాదాపు రూ.50వేలు చెల్లిస్తుంది. తీవ్రమైన అనారోగ్యం సంభవించిన ప్పుడు ఇది సరిపోదు. సీనియర్ సిటిజన్‌లకు, వయస్సు ఆరోగ్య ప్రమాదాల కారణంగా ప్రీమియంలు మరింత ఎక్కువగా ఉంటాయి. పన్ను ప్రయోజనాల కోసం అటువంటి పరిమితులను సెట్ చేయడం జిఎస్‌టి వ్యవస్థను క్లిష్టతరం చేస్తుంది. ఇది వాస్తవానికి పన్నును సరళీకృతం చేయడానికి ఉద్దేశించబడింది. ప్రస్తుత తరుణంలో ఆరోగ్య బీమాపై జిఎస్‌టి తగ్గింపుతో వచ్చే ఆదాయ నష్టం గురించి రాష్ట్ర ప్రభుత్వాలు కూడా జాగ్రత్తపడుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరం కేవలం హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంల నుంచి రూ.8,200 కోట్లకుపైగా వసూలు చేయబడింది.

## టాటా సన్స్ చైర్మన్ యేడాది వేతనం రూ.135 కోట్లు

**ముంబై, సెప్టెంబర్ 8:** టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ వేతనం యేడాదికి రూ.135 కోట్లు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గానూ ఆయన ఈ మొత్తం అందుకున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ మొత్తం 20శాతం అధికం. దేశంలోని ఏ ఇతర కంపెనీ బాస్ కూడా ఇంత మొత్తంలో వేతనం అందుకోకపోవడం విశేషం. టాటా సన్స్ సిఎఫ్‌ఒ సౌరభ్ అగర్వాల్ ఆయన వేతనమే ఎక్కువ. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కంపెనీ వార్షిక నివేదికలో ఈ వివరాలు వెల్లడయ్యాయి. 2016లో టాటా బోర్డులో చేరిన చంద్రశేఖరన్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.113 కోట్లు ఆర్జించారు. ఈ యేడాది రూ.135.32 కోట్లు పొందారు. ఇందులో రూ.121.5 కోట్లు కమీషన్ కాగా, మిగిలిన మొత్తం ఆయన వేతనం. ఇక టిసిఎస్ సిఇఒ కృతి వాసన్ వార్షిక వేతనం రూ.25 కోట్లు కాగా, ఐహెచ్‌సిఎల్ హెడ్ పునీత్ చత్వాల్ వేతనం రూ.19కోట్లుగా ఉంది. టాటా స్టీల్ చీఫ్ టివి నరేంద్రన్ యేడాదికి రూ.17 కోట్లు అందుకుంటున్నారు. ఇక టాటా గ్రూపులో అత్యధిక వేతనం అందుకుంటున్న వారిలో టాటా పవర్ సిఇఒ ప్రవీర్ సిన్హా, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ సునీల్ డిసౌజా యేడాదికి రూ.10 కోట్లు చొప్పున అందుకుంటున్నారు. టాటా కెమికల్స్ సిఇఒ ఆర్ ముకుందన్ రూ.8కోట్లు ఆర్జిస్తున్నారు. టాటా గ్రూపు సిఇఒలకు వేతనంతో పాటు కంపెనీలో వాటాలూ ఉంటాయి. అయితే విప్రో సిఇఒగా వ్యవహరించిన థియరీ డెలాపోర్టే గత ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.167కోట్లు కంపెనీ నుంచి అందుకున్నారు. ఈ మొత్తంలో పరిహార ప్యాకేజీతో పాటు ఎంప్లాయీ స్టాక్ ఆప్షన్ చెల్లింపులు ఉన్నాయి. దీంతో వేతనం పరంగా చంద్రశేఖరన్ అత్యధిక వేతనం అందుకుంటున్న వ్యక్తిగా నిలిచారు.



కూడా యేడాదికి రూ.30 కోట్లు వేతనం అందుకున్నారు. టాటా గ్రూపులో రెండో అతిపెద్ద వేతనం ఆయనదే. టిసిఎస్, టాటా స్టీల్, తాజ్ హోటల్స్ చీఫ్‌ల కంటే

## అప్పుల కోసం స్పైస్‌జెట్ తిప్పలు!

**ముంబై, సెప్టెంబర్ 8:** గ్రౌండ్ అయిన విమానాలను తిరిగి సర్వీసులోకి తెచ్చేందుకు స్పైస్‌జెట్ సంస్థ ప్రమోటర్ల పెట్టుబడుల ద్వారా, క్వాలిఫైడ్ ఇన్స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్, వారెంట్స్ రూపంలో రూ.3,200 కోట్లు సేకరించాలని ప్రణాళికలు చేస్తోంది. అయితే అప్పులను తీర్చడానికి గానూ, ఇప్పటికే గ్రౌండ్ అయిన విమానాలను కూడా తిరిగి సర్వీసులోకి తెచ్చేందుకు ఈ ఫండ్స్‌ను సేకరించి, వాటికోసం వాడనున్నట్లు సంస్థ తెలిపింది. అయితే స్పైస్‌జెట్ ఇన్వెస్టర్ల ప్రజెంటేషన్‌లో రూ.736 కోట్లను ప్రమోటర్ల పెట్టుబడుల ద్వారా, వారెంట్స్‌ను ఇష్యూ చేయడం ద్వారా, వారెంట్స్‌ను ఇష్యూ చేయడం ద్వారా సేకరించాలని, మరో రూ.2500 కోట్లను క్యూఐపి ద్వారా సేకరించాలని ప్రణాళికలు చేస్తున్నట్లు సంస్థ తెలిపింది. అయితే గతేడాదే డిసెంబర్ నెలలో రూ.2,250 కోట్లు సేకరిస్తామని కంపెనీ తెలిపినా, కేవలం రూ.1,060 కోట్లను మాత్రమే ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా సేకరించగలిగింది. ప్రస్తుత రూ.3,200 కోట్ల ఫండ్స్ సేకరణ మాత్రం షేర్‌హోల్డర్ల అనుమతులపై ఆధారపడి ఉంది. కాగా తమ సంస్థలో విమానాలు తగ్గడం, వర్కింగ్ కేపిటల్ ఖర్చులు పెరగడం, ఎయిర్‌పోర్టుల వద్ద ఫిక్స్‌ండ రెంటల్స్ ఉండడం, బకాయిలు లాంటినలు సమస్యలను సంస్థ ఎదుర్కొంటోంది.




## ఐపిఒకు ట్రాఫిక్‌సోల్ ఐటిఎస్ టెక్నాలజీస్

**ముంబై, సెప్టెంబర్ 8:** ట్రాఫిక్ సోల్ ఐటిఎస్ టెక్నాలజీస్ రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం కంపెనీ ఐపిఒ సెప్టెంబర్ 10 నుంచి 13 వరకు అందుబాటులో ఉండనుంది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను ఒక్కో షేరుకు రూ.70గా నిర్ణయించింది. ట్రాఫిక్‌సోల్ ఐటిఎస్ టెక్నాలజీస్ ఐపిఒ రూ.44.87 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం ఐపిఒ పూర్తిగా తాజా ఇష్యూగా కంపెనీ వెల్లడించింది. కంపెనీ ప్రమోటర్లుగా జితేంద్ర నారాయణ్ దాస్, పూనమ్ దాస్ ఉన్నారు. ఐపిఒ ప్రారంభానికి ముందే ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ షేర్లపై భారీ స్పందన కనిపిస్తోంది. దీంతో ఐపిఒకు గ్రే మార్కెట్లలో బలమైన స్పందన నమోదైంది. ప్రస్తుతం గ్రేమార్కెట్లో ఒక్కో షేరుపై రూ.80 ప్రీమియం ధర పలుకుతోంది. ఇదే ధర లిస్టింగ్ రోజు వరకు కొనసాగితే ఒక్కో షేరు మార్కెట్లో రూ.150 ధరకు బలమైన జాబితాను నమోదు చేస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే కంపెనీ షేర్లపై బెట్టింగ్ వేసి షేర్లు పొందే దరఖాస్తుదారులు 115 శాతం రాబడిని అందుకుంటారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కంపెనీ షేర్ల లిస్టింగ్ సెప్టెంబర్ 17న ఉంటుందని తెలుస్తోంది.




## ఈ వారం మార్కెట్ తీరుతెన్నులు

**ముంబై, సెప్టెంబర్ 8:** గడచిన వారం దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండు వారాల పాటు బుల్ జోరును కొనసాగించిన తర్వాత అనూహ్యంగా నష్టాలను చవిచూశాయి. దీనికి ప్రధానంగా అమెరికా మార్కెట్లలో కల్లోలం ప్రధాన కారణంగా నిలిచింది. అయితే ఈక్రమంలో చాలా మంది పెట్టుబడిదారులు రానున్న వారం ఎలా ఉంటాయనే గందరగోళం ఉంది. ఈ క్రమంలో మార్కెట్లను ప్రభావితం చేయనున్న అంశాలను ఇప్పుడు పరిశీలిద్దాం. వాస్తవానికి మార్కెట్లు ఓవర్ బాట్ జోన్‌లో ఉన్నందున ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడంతో షార్ప్ కరెక్షన్ కనిపించింది. ఎఫ్‌ఎంసిజి, ఫార్మా వంటి డిఫెన్సివ్ స్టాక్‌లు కరెక్షన్ సమయంలో స్థితిస్థాపకతను చూపుతాయని భావిస్తున్నారు. నిపుణులు ఈ అనిశ్చిత దశలో వ్యాపారులు నష్టాన్ని కలిగించే ట్రేడ్‌లను సగటున తగ్గించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో పెట్టుబడిదారుల చూపు దేశీయంగా పెట్టుబడిదారులు సెప్టెంబర్ 12న భారత దేశ పారిశ్రామికోత్పత్తి సూచిక, వినియోగదారుల ధరల సూచిక విడుదలతో కీలక ఆర్థిక సూచికల డేటా కోసం ఎదురుచూస్తున్నాయి. ఈ క్రమంలో రానున్న వారంలో దేశీయ స్టాక్‌మార్కెట్లో ఇప్పటికీ ఐపిఒల రద్దీ కొనసాగుతూనే ఉంది. కొత్తగా 13 ఐపిఒలు మార్కెట్లోకి వస్తుండగా, 8 లిస్టింగ్‌లు కూడా జరగనున్నాయి. గడచిన వారం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రూ.2,430.48 కోట్లను ఇన్ ఫ్యూజ్ చేశారు. ఇదే క్రమంలో దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు కూడా కొనుగోళ్ల జోరును కొనసాగించి రూ.7,442.19 కోట్లను మార్కెట్లో పెట్టుబడులుగా పెట్టారు. అలాగే ఎఫ్‌పిఐలు రూ.10,978 కోట్ల విలువైన భారతీయ ఈక్విటీలలో పెట్టుబడిపెట్టాయి. భారతీయ పెట్టుబడిదారులు యుఎస్‌పై దృష్టిసారించి గ్లోబల్ మార్కెట్ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తారు. వాస్తవానికి ట్రేడర్లు, ఇన్వెస్టర్లు ప్రారంభంలో ఊహించిన దాని కంటే బలహీనమైన యుఎస్ ఉద్యోగ డేటాకు ప్రతిస్పందిస్తారు. సెప్టెంబర్ 11న అమెరికా ద్రవ్యోల్బణం నివేదిక, సెప్టెంబర్ 14న ప్రొడ్యూసర్ ప్రైస్ ఇండెక్స్‌తో సహా అదనపు కీలకమైన డేటా, ఫెడ్ సంభావ్య ద్రవ్య విధాన కదలికలపై మరింత అంతర్దృష్టిని అందిస్తుంది.



## వడ్డీరేట్లు సవరించిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు

**ముంబై, సెప్టెంబర్ 8:** ప్రైవేట్ రంగ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన వినియోగదారులకు షాక్‌ఇచ్చింది. తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్-బేస్డ్ లెండింగ్ రేటును 5 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. అయితే 3 నెలల కాల వ్యవధి మినహా ఎలాంటి రుణ రేట్లను బ్యాంకు సవరించలేదు. మూడు నెలల కాలానికి రుణ రేటు 9.25 శాతం నుంచి ఇప్పుడు 9.30 శాతానికి పెరిగింది. ఈ పెంపు సెప్టెంబర్ 7 నుంచి అమల్లోకి వచ్చినట్లు బ్యాంకు తన వెబ్‌సైట్‌లో చూపిస్తుంది. వడ్డీరేట్లు ప్రస్తుతం 9.10శాతం నుంచి 9.45శాతం మధ్య ఉన్నాయి. ఓవర్‌నైట్ వడ్డీరేటు 9.10శాతం, ఒక నెలకు 9.15 శాతం, మూడు నెలల వ్యవధి కాలానికి మాత్రం ఇంతకు ముందు 9.25శాతం ఉండగా, ఇప్పుడు 5బిపిఎస్ పాయింట్ల పెంపుతో 9.30శాతానికి పెరిగింది. ఆరు నెలలకు 9.40శాతం, ఒక సంవత్సరం కాలానికి 9.45శాతం వద్ద ఉంది. ఈ పెంపుదలతో బ్యాంకు నుంచి మూడు నెలల కాలానికి తీసుకునే హోమ్ లోన్, వ్యాపార, వ్యక్తిగత రుణంపై వడ్డీ పెరగనుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.